# నా జీవిత కథ

# My Life Story


- సహోదరుడు ఎస్. థామస్

ఈ పుస్తకము, సహోదరుడు ఎస్. థామస్ గారు మరియు ఆయన యొక్క జీవిత భాగస్వామి సహోదరి జయశీలి థామస్ గారు తమ జీవితంలోని, మరియు పరిచర్యలోని సాక్ష్యములను, వారి యొక్క డైరీలలో నుంచియు, సహోదరుడు ఎస్. థామస్ గారి ద్వారా టేపులలో రికార్డు చేయబడిన వాటిలోనుండియు నిర్ధారించబడి వ్రాయబడియున్నది. అంతేకాక ఈ పుస్తకము యొక్క ముందుమాట, ఈ పుస్తకము యొక్క చివరి పేజీలో వారి సేవా జీవితములో సంభవించిన కొన్ని ముఖ్యమయిన సంభవములు ప్రత్యేకముగా కలుపబడియున్నవి.

ఉన్నత సంఘములలోని విశ్వాసుల యొక్క ప్రార్ధనలతోను, వారి సహాయంతోను ఈ పుస్తకము 2013 వ సంవత్సరములో తమిళములో అచ్చు వేయబడినది. మరలా టి.నర్సాపురం అత్యున్నత సంఘ సహోదరుల ద్వారా 2022 వ సంవత్సరములో తెలుగులోనికి యధాతధంగా అనువదించబడి, ముద్రించబడి ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.


THE VOICE OF HEAVEN PUBLICATIONS
THE SUPER CHURCH
No - 1241, Phase -2, Sathuvachari,
Vellore - 632 009. Tamil Nadu - India
www.christbranham.com.
superchurch@christbranham.com.

# దేవుడైన మెస్సీయ



# ప్రభువైన యేసు క్రీస్తు – రక్షకుడు

# మానవుడగు విమోచకుడు



క్రీస్తు బ్రెన్‌హామ్ – బంధువుడగు విమోచకుడు



సహెూ॥బ్రెన్‌హామ్ యొక్క తలపైన
కనిపించుచున్న అగ్ని స్తంభము

సహెూదరుడు బ్రెన్‌హాము యొక్క తలకు పైన కనిపిస్తున్న అగ్ని స్తంభముతో కూడిన ఫొటో అమెరికా సంయుక్త రాష్ట్రములో ఉన్న టెక్సాస్ ప్రావిన్స్‌లో హెూస్టన్ అను చోట 1950 వ సం. జనవరి నెలలో తీయబడినది. సహెూదరుని తల పైన కనిపించిన ఆ అద్భుతమైన వెలుగు అనునది నెగిటివ్ లోనూ కనబడినందున, ఆ చిత్రము హెూస్టన్‌లో ఉన్న డగ్లస్ స్టూడియో నుండి FBI అనబడు పోలీస్ డిటెక్టివ్ పోర్ట్ పోలియోలో "సందేహకరమైన దస్తావేజుల పరిశోధకుడైన" డాక్టర్. జే. లేసి అను అతనికి పంపబడినది.

మైక్రోస్కోప్ అనునటువంటి పరికరము సహాయముతో ఆ చిత్రము యొక్క రెండు వైపులా పూర్తిగా స్పష్టముగా పరిశీలించబడినది. ఈ చిత్రమును పరిశీలించిన జార్జ్.జే. లేసి నెగిటివ్ పూర్తిగా వాస్తవికమైనది అని చెప్పియున్నారు. ఆయన ఇంకా పరిశోధన కొరకు అనేక సార్లు (Doubled or compose exposed) చిత్రము తీయకుండా ఒకేసారి తీయబడినదిగా ఉన్నది అని నేను స్థిరమైన నమ్మకము కలిగినవానిగా ఉన్నాను. తల పైన ఖాళీ చోట కనబడిన వెలుగు అనునది ఒక వెలుగు నెగిటివ్‌లో నేరుగా పడినందువలన కలిగినది అని చెప్పారు. (జనవరి 29 1950)

# అన్యజనులకు పంపబడిన
# ఆఖరి ప్రవక్త



సహోదరుడు ఎస్.థామస్

## విషయ సూచిక

1. క్రీస్తు బ్రెన్‌హామ్‌, సహో॥ ఎస్.థామస్ గారి గురించి ముందుగానే ప్రవచించిన కొన్ని ప్రవచనములు 8
2. నా జీవితచరిత్ర 21
3. రక్షించబడినప్పుడు పొందిన మొదటి రెండు దర్శనములు 28
4. పరిశుద్ధాత్మను పొందుకొనిన అనుభవము 29
5. పరిచర్య యొక్క ప్రారంభము 34
6. పరిచర్య యొక్క మొదటి అనుభవము 43
7. అరణ్యములో సేవ చేసినటువంటి దినములు 44
8. వైవాహిక జీవితము 51
9. నలభై రోజుల ఉపవాసము 57
10. ఉరుముల రహస్యము బయలుపడినప్పుడు పలుకబడిన ప్రవచనములు 66
11. ఉరుముల రహస్యమును ప్రభువు బయలుపరచినపుడు 68
12. ఉరుముల రహస్యము బయలుపడినప్పుడు చూచిన స్వప్నములు 71
13. శరీరము నందు కలిగిన బాధలు మరియు శ్రమలు 73
14. మా యొక్క జీవితము మరియు పరిచర్య యందు జరిగినటువంటి సంభవములు, సాక్ష్యములు 83
15. సహో॥ఎస్. థామస్ గారి పరిచర్యలో జరిగినటువంటి కొన్ని ముఖ్యమయిన సంభవములు 110
16. మా తల్లిదండ్రుల యొక్క చివరి దినములలో జరిగినటువంటి సంభవములు 113
17. సహో॥ యస్. థామస్ గారి పరిచర్య నందు జరిగినటువంటి అద్భుతములలో కొన్ని 123

# ముందుమాట

ప్రభువయిన యేసు క్రీస్తు ఈ చివరి కాలం అయినటువంటి కోత సమయములో రావలసిన మనుష్యకుమారుని గురించి అనేక వేద వాక్యములు చెప్పియున్నారు. లూకా – 17:26, యోహాను – 14:2, మరియు జెకర్యా 14:7 ల లోనూ చెప్పబడినది.

- ప్రభువయిన యేసు క్రీస్తు యొక్క వాక్యము సత్యము, అది నెరవేరుట సత్యము అనుదాని నెరవేర్పుగా, క్రీస్తు బ్రెన్‌హాము పడమర (అమెరికా)లో బయలుపడ్డారు.
- క్రీస్తు బ్రెన్‌హాము యొక్క పుట్టుక, ఆయన యొక్క పరిచర్య పరలోకము ద్వారా నిర్ధారించబడి, నిరూపించబడినది.
- మనుష్య కుమారుని సూచనలు అన్నియు క్రీస్తు బ్రెన్‌హాము యొక్క పరిచర్యలో కనబడినవి.
- క్రీస్తు బ్రెన్‌హాము జన్మించినప్పుడు అగ్ని స్తంభము ఆయనను చుట్టుకొని ఉన్నది.
- ప్రభువయిన యేసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో కనబడిన మూడు నక్షత్రాలు ఒకే సరళ రేఖలో కనబడిన విధముగా, అదే నక్షత్రాల కూటము మరలా, రెండు వేల సంవత్సరముల తరువాత 06–04–1909 రోజున క్రీస్తు బ్రెన్‌హాము జన్మించినపుడు కనబడినది. ఇది విజ్ఞానం వలన నిర్ధారించబడినది.
- క్రీస్తు బ్రెన్‌హాముతో, ప్రభువు యొక్క దూత నేరుగా అనేక సార్లు మాట్లాడుతూ వచ్చారు.
- క్రీస్తు బ్రెన్‌హాము చిన్నవయసు మొదలుకొని అనేక దర్శనములు చూసియున్నారు, అవి అన్నియు నెరవేరియున్నవి.
- క్రీస్తు బ్రెన్‌హాము వ్యాధిగ్రస్తుల మీద చేతులు ఉంచి, వారి వ్యాధి ఏమిటి అని చెప్పి వారి కొరకు ప్రార్థించి, స్వస్థపరచారు.
- క్రీస్తు బ్రెన్‌హాము ప్రజల హృదయములను వివేచించి చెప్పారు.
- క్రీస్తు బ్రెన్‌హాము అనేక అద్భుత, సూచక క్రియలను ఆయన పరిచర్యలో చేశారు.

గ్రుడ్డి వారు చూపును పొందారు, చెవిటి వారి చెవులు తెరువబడినవి. మూగవారు మాట్లాడారు, కుంటివారు నడిచారు, కాన్సరు రోగులు స్వస్థపరచబడ్డారు. ప్రజలు ఆయన యొక్క మాటను విశ్వసించి, ఆయన దగ్గర అడిగిన ప్రతి దానిని పొందుకున్నారు. అనేకులు ఆయన యొక్క నీడ పడినంత మాత్రము చేతనే స్వస్థత పొందుకున్నారు. మరణించిన వారు జీవమును పొందారు.

- క్రీస్తు బ్రెన్‌హాము తన మాట వలన ఉడుతలను సృష్టించియున్నారు.
- క్రీస్తు బ్రెన్‌హాము తన మాట వలన కొలరడో కొండపై మంచు తుఫానును ఆపియున్నారు.
- సహజాతీతమయిన అగ్ని స్తంభము క్రీస్తు బ్రెన్‌హాము యొక్క తల పైన కనబడినది. అమెరికాలో ఉన్న FBI నిపుణులు ఆ ఫోటోను పరిశీలించి, ఇది సహజాతీతమైన ఒక వెలుగు అని నివేదికను ఇచ్చి, దానిని అమెరికాలో ఉన్న వాషింగ్‌టన్ నగరంలో ఉన్న కాంగ్రెస్ లైబ్రెరీలో పెట్టియున్నారు.
- పరిశుద్ధ గ్రంథము లో ఉన్న ప్రకటన గ్రంథము లో చెప్పబడిన ఏడు ముద్రలను ఆయన పగులగొట్టారు. మరియు దేవుని యొక్క రహస్యములను బయలుపరచారు. క్రీస్తు బ్రెన్‌హాము అనేక సార్లు ప్రపంచమంతా వెళ్ళి సువార్తను ప్రకటించి దేవుని యొక్క సహజాతీమయిన సామర్థ్యమును నిరూపించి చూపించారు.

### క్రీస్తు బ్రెన్‌హాము యొక్క పరిచర్యలో రెండు ముగింపు ఘట్టములు

మొదటి ముగింపు ఘట్ట పరిచర్య సాయంకాల సమయంలోనూ, రెండవ ముగింపు ఘట్ట పరిచర్య మధ్యరాత్రి సమయములోనూ జరుగును. క్రీస్తు బ్రెన్‌హాము దేవుని యొక్క విమోచన ప్రణాళికలో, ఆయన సాయంకాల వెలుగుగా వచ్చి పరిచర్య చేసియున్నారు. ప్రజలచే తిరస్కరించబడ్డారు. వాక్యము ప్రకారము మరణించి, సమాధి చేయబడిన మూడవ దినమున ప్రభువయిన యేసుక్రీస్తు మాదిరిగానే పునరుత్థానమై, పరలోకంలో రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగానూ సింహాసనము మీద ఆసీనుడై ఉన్నారు.

క్రీస్తు బ్రెన్‌హాము తన యొక్క మొదటి ముగింపు పరిచర్య సమయములో తన యొక్క సందేశములలో ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందుగా, అర్ధ రాత్రి సమయములో జరుగబోతున్న తన యొక్క రెండవ ముగింపు

## క్రీస్తు బ్రెన్‌హామ్ సహో॥ ఎస్. థామస్ గారి గురించి ప్రవచించిన కొన్ని ప్రవచనములు

*"...And as civilization has travelled; East to West, so has the Gospel travelled with it. And now there is no place to go, but back East again"*

*- A Paradox -16 (65-017)*

"...తూర్పు నుండి పశ్చిమమునకు నాగరికత ఏలాగు ప్రయాణించినదో, అదే విధముగా సువార్త కూడా ప్రయాణించినది. ఇప్పుడు పశ్చిమమునకు వచ్చిన ఈ సువార్త ముందుకు ఇక ఎక్కడికి సాగగలదు? వెళ్ళుటకు ఇక చోటు లేనందున తిరిగి అది తూర్పునకే సాగవలెను."

– ఒక నమ్మలేని నిజము -16

---

*"...but there's an hour comimg now when something is fixing to take place. The message will go to another nation and another people..."*

*- God's provided way - 110 (63-0115)*

"...కాని ఇప్పుడు ఒక సమయము రాబోవుచున్నది. అప్పుడు ఏదో జరుగబోవుచున్నది. ఈ యొక్క వర్తమానము వేరొక దేశమునకు మరియు వేరొక జనమునకు వెళ్ళబోవున్నది..."

– దేవుడు ఏర్పాటు చేసిన మార్గము.

---

*"But let me say this, that there will come a message, and there will come a messenger, I believe that if it's to be a man it'll be somebody after me, see it'll be... But this message that Iam preaching is the true message of this day, and it's the Last Message."*

*- Q & A COD Part - II - 147 (61-0112).*

"కాని నన్ను ఇది చెప్పనివ్వండి, ఒక వర్తమానము రాబోవుచున్నది, మరియు ఒక వర్తమానికుడు రాబోవుచున్నాడు, అది ఒకవేళ ఒక మానవుడయినట్లయితే

అది నా తరువాత రాబోవుచున్న మరొకరు అని నేను నమ్ముచున్నాను, చూడండి అది... కాని ఇప్పుడు నేను బోధించుచున్న ఈ యొక్క వర్తమానమే ఈ దినమునకు సంబంధించిన నిజమయిన వర్తమానము, మరియు ఇదియే ఆఖరి వర్తమానము."

– ప్రశ్నలు మరియు జవాబులు –147

---

*"Now we are closer than it seems to be. I don't know when, but it is real close. I may be buildng a platform for somebody else to step on. I may be taken before that time."*

*- Look away to Jesus -20 (63-1229)*

"ఇప్పుడు మనము అనుకొనుచున్నదాని కన్నా మనము దానికి దగ్గరగా ఉన్నాము. అది ఎప్పుడో నాకు తెలియదు, కాని అది ఎంతో దగ్గరగా ఉన్నది. వేరొకరు అడుగు పెట్టుటకు గాను నేను ఒక వేదికను నిర్మిస్తూ ఉండవచ్చు. నేను ఆ సమయమునకు ముందుగానే తీసుకుని వెళ్ళబడవచ్చు."

– యేసు వైపు చూచుట.

---

*"Then, Lord, I pray that you will help me, Iam beginning to fade away, Lord, I know my days can't be too many... and when it comes to the time that I must lay down... Oh God may I be able to hand this old sword over to somebody else that will be honest with it, Lord, and will pack the truth." Grant it Lord.*

*- The seventh seal - 122 (63-0324)*

"అప్పుడు, ప్రభువా! మీరు నాకు సహాయపడవలెనని నేను ప్రార్థించుచున్నాను. నేను క్షీణించుటకు ప్రారంభించితిని, ప్రభువా, నాకు ఇంకా ఎన్నో దినములు మిగిలి లేవని నాకు తెలియును... మరియు ఎప్పుడయితే నేను మరణించవలసిన సమయము వచ్చునో అప్పుడు... ఓ దేవా, ఈ పాత ఖడ్గమును దానికి నమ్మకముగా ఉండి సత్యమును తీసుకొని వెళ్ళు వేరెవరికైనను అందించునట్లు నన్ను ఉండనిమ్ము, ప్రభువా, దానిని అనుగ్రహించుము."

– ఏడవ ముద్ర –122

*"He said, "After it quit shaking, I heard a voice; Brother Branham, it was your voice! I know, something said to me. It said, "I'll ride this trail once more !" I started looking up the rock like this, and looked on, in past the clouds and way up there standing on a rock that leads from the East to the West in a pointed shape like that, like a pyramid. Run back there to the East and there you were standing there on a horse, that I never seen anything like it in my life - great white horse, white mane hanging down, and you were dressed like an Indian Chief - with all the things that Indians use. it had a breast plate; then bangles on the arms, and all down around like that..."*

*- And knoweth it not - 92 (65-0815)*

"ఆ కంపనము ఆగిపోయిన తరువాత నేను ఒక స్వరము విన్నాను. బ్రెన్‌హాము సోదరుడా! అది నీ స్వరమే!" ఏదో నాతో చెప్పినదని నేను ఎరుగుదును. అది " నేను మరలా ఈ మార్గము గుండా ప్రయాణించెదను" అని చెప్పెను. "నేను రాతి వైపు చూడసాగాను. మబ్బులు కమ్ముకున్నవి. తూర్పు నుండి పశ్చిమమునకు ఒక పిరమిడ్ ఆకారము ఏర్పడినది. ఆ తూర్పు వైపున నీవు ఒక గుర్రము మీద నిలువబడియున్నావు." అట్టి దానిని నా జీవితములో నేనెన్నడు చూడలేదు; గొప్ప తెల్ల గుర్రము. నీవు "ఒక ఇండియను ప్రధాని వలె వస్త్రములు ధరించుకొంటివి. ఇండియనులు వాడు వస్తువులన్నియు ఉన్నవి." "శిరస్త్రాణము, చేతులకు గాజులు మొదలగునవి ఉన్నవి."

- దానిని ఎరుగదు - 92

---

*"I'll go over to India and get the Indians; and he is - he's not a coloured man, he's - he's blacker than - just a real black colour. And he's what is called... And he's an Indian."*

*- Q & A COD - 136 (54-0103)*

"...నేను భారతదేశమునకు వెళ్ళి భారతీయులను తీసుకొనివచ్చిన యెడల; మరియు అతను రంగు మనిషి కాదు, అతను – అతను నిజమయిన నలుపు కన్నా నల్లని వాడు – మరియు అతను ఈ విధముగా పిలువబడతాడు... మరియు

అతను భారతీయుడు.”

– ప్రశ్నలు మరియు జవాబులు

---

*“Now this messennger of Mal. 4 and Rev. 10:7 is going to do two things. One : According to Mal. 4 he will turn the hearts of the children to the fathers. Two : He will reveal the mysteries of the Seven Thunders in Rev. 10 which are the revelations contained in the Seven Seals. It will be these Divinely revealed ‘mystery - truths’ that literally turn the hearts of the children to the Pentecostal fathers. Exactly so.”*

*- Seven Church ages*
*(Laodicean church age) - 25*

“మలాకీ 4 మరియు ప్రకటన 10:7 లోని ఈ వర్తమానికుడు రెండు కార్యములను చేయనైయున్నాడు. ఒకటి: మలాకీ 4 ప్రకారము అతను పిల్లల హృదయములను తండ్రుల వైపుకు త్రిప్పును. రెండు: ఏడు ముద్రలలో ఉన్నటువంటి మర్మములయిన, ప్రకటన 10 లోని ఏడు ఉరుముల యొక్క మర్మములను బయలుపరచును, అవి పిల్లల యొక్క హృదయములను పెంతెకోస్తు తండ్రుల వైపు త్రిప్పు, దైవికముగా బయలుపరచబడిన ‘మర్మముగానున్న సత్యములు’. ఇది అక్షరాలా నిజము.”

– ఏడు సంఘ కాలములు
(లవొదికయ సంఘకాలము) – 25

---

*“... like Thomas, he was about the last one to see the Lord, but he had to see Him, to believe Him, see? when they see it happen, oh! Thomas come in, but he was a little late.*

*Now, when they see the things that’s predicted and saying thus saith the Lord happens, then they say, “Give us some of your oil see?..”*

*- Trying to do God a Service without being the will of God - 49 (65-0718)*

"అతను తోమా వలె ప్రభువును చూచినవారిలో చివరివానిగా ఉండును, కాని అతడు ఆయనను చూచి నమ్మవలసియున్నాడు, చూడండి. అది జరుగుటను వారు చూచినప్పుడు, ఓ థామస్ (తోమా) లోపలికి రా, కాని అతడు కొద్దిగా ఆలస్యము చేయును.

ఇప్పుడు, "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అని ముందుగా ప్రవచింపబడిన మరియు చెప్పబడినవి జరుగుటను వారు చూచినపుడు, వారు "మీ నూనెలో కొంచెము మాకు ఇవ్వండి" అని చెప్పెదరు చూచారా?.."

– దేవుని చిత్తము లేకుండా దేవునికి ఒక సేవ చేయ యత్నించుట – 49

---

*"Did you notice in that picture even that Angel on the right when he was being materialized, coming down, with his wings back and his head setting side ways? there it is right there in the picture. Just exactly months before it happened, told here that he's going to bring the body of believers together to reveal - take up them lost ends."*

*- Christ is the mystery of God revealed -111(63-0718)*

"నా కుడి ప్రక్కగా ఉన్న దూత యదార్థముగా వెనుక రెక్కలతో దిగివచ్చునప్పుడు, ఆయన తల దానికి ప్రక్కగా సరిపోవుచుండుటను ఆ పటములో మీరు గమనించారా? అది సరిగ్గా ఆ పటములో ఉన్నది. అది జరుగుటకు సరిగ్గా కొన్ని నెలల ముందు ఆయన కోల్పోయిన ఆ చివరలను కూడా బయలుపరచి చెప్పుటకు ఆయన విశ్వాసులందరినీ తీసుకుని వచ్చుచున్నాడని చెప్పబడినది."

– దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను –111

---

*"... And just then I heard something, just making a real humming noise like a dynamo coming and I looked up and here came another Angel. (This one standing by my side was the same one that always talks) and here come another one from heaven and*

*he had a great oscillating light turned on. And this Angel caught me to the east; and so I looked to the east, I never saw so many people in my life!*

*And they weren't Africans. They looked like they - they had a sheet wrapped around them like this, and just pulled it up and stuffed it down like the Indians wear up around Calcutta, and up that way, and they were little bitty, little skinny men, and they had their hands up, just a - praising God and screaming my name just as loud as they could come that way. And I looked and the Angel that stood just above me then, he was a great, mighty looking fellow too."*

*- South Africa Trip-59 (53-1114)*

"...మరియు సరిగ్గా అప్పుడే డైనమో నడుస్తున్నటువంటి హమ్మింగ్ శబ్ధము నాకు వినబడుచున్నది, మరియు నేను పైకి చూచియున్నాను, అక్కడకు మరొక దూత వచ్చియున్నది. ( నా ప్రక్కగా నిలబడిన దూత ఎల్లప్పుడూ నాతో మాట్లాడు దూతయే) మరియు ఇక్కడ పరలోకము నుండి వచ్చిన మరొక దూత గొప్ప ఊగిసలాడు (ఆస్సిలేటింగ్) లాంతరును పట్టుకొని వచ్చెను. మరియు ఈ దూత నన్ను తూర్పునకు కొనిపోయెను; మరియు నేను తూర్పు వైపునకు చూచినప్పుడు, అంత ఎక్కువ జనులను నా జీవితములో నేను ఎప్పుడూ చూచియుండలేదు!

మరియు వారు ఆఫ్రికన్లు కాదు. వారు ఈ విధముగా వారి చుట్టూ ఒక షీట్ చుట్టబడి ఉన్నట్లుగా, మరియు దానిని ఈ విధముగా పైకి లాగి ఇండియాలో కలకత్తా ప్రజలు ధరించు విధముగా కనబడియున్నారు. మరియు వారు చిన్నగా, సన్నగా ఉండు పురుషులు. మరియు వారు తమ చేతులను పైకి ఎత్తి, అరవగలిగినంత బిగ్గరగా నా పేరును అరుస్తూ దేవుని స్తుతించుచున్నారు. మరియు నేను చూచాను,నాకు పైగా నిలబడిన ఆ దూత గొప్ప శక్తివంతముగా కనపించు వ్యక్తిగా ఉన్నాడు."

– దక్షిణ ఆఫ్రికా ప్రయాణము

---

*"What kind of messenger would God send for this last days?*

*I'll tell you this my brother, sister as your brother and fellow servant looking for that time to come, he would be the same kind of a messenger that come to the other time. The same kind! he would bring the Church back to the Word. God let us lay a foundation for it before it gets here. Before he comes, let us put a foundation out and be stones cut ready to stand shoulder to shoulder with him when God sends him, because He promised he'd do it."*

*- The Evening Messenger - 97 (63-0116)*

"ఈ చివరి దినములకు దేవుడు ఎటువంటి వర్తమానికుని మన కొరకు పంపనైయున్నాడు? నా సోదరీ, సోదరుడా, మీ సోదరునిగా, మీ తోటి సేవకునిగా, మీతో ఆ కాలమును ఎదురుచూచువానిగా, నేను మీతో చెప్పునదేమనగా, ఇంకొక కాలములో వచ్చిన అలాంటి వర్తమానికునిగానే అతడుండును. అటువంటి వర్తమానికునిగానే అతడుండును. ఆ విధముగానే! ఆయన సంఘమును తిరిగి వాక్యము యొద్దకు తెచ్చును. దేవా! అది ఇచ్చటికి వచ్చుటకు ముందే మేము పునాదిని స్థిరపరచుదుముగాక! అతను వచ్చుటకు ముందుగానే, మేము పునాదిని వేసి, రాళ్లుగా ఉండెదముగాక! చెక్కబడిన రాళ్లుగా భుజమునకు భుజము కలిపి అతనితో నిలుచునట్లు సిద్ధముగా ఉండెదముగాక! దేవుడతనిని పంపునంతలో ఈ కార్యములు సిద్ధముగా ఉండునుగాక! ఎందుకనగా ఆయన దానిని చేయునని వాగ్ధానము చేసెను."

– సాయంకాల వర్తమానికుడు – 97

---

*"But one of these days, there's a great magnet coming from the East called the Son of God that'll sweep this land. And every person that's dead in Chist shall rise with him"*

*- Redemption by power* –61 (54–0329)

''అయితే ఈ దినములలో ఒక దినమున, అలా ఈ స్థలమును తుడిచివేయగలిగిన, దేవుని కుమారునిగా పిలువబడిన ఒక గొప్ప అయస్కాంతము అక్కడ తూర్పు నుండి వచ్చుచున్నది. మరియు క్రీస్తు నందు మృతులయిన

వారందరూ ఆయనతో కూడా లేపబడుదురు."

– శక్తి చేత విమోచన –61

---

*"Well, I wouldn't exactly say that he would... that he would go to the wilderness, but he'll be this, you see. He was Elisha and Elijah....you can notice the nature of them is that uncompromising and you'll know it comes you'll see it, if you have wide awake."*

*-The Seven Seals - 178 (63–0324)*

"సరే, అతను ఈ విధముగా... ఉండునని నేను సరిగ్గా చెప్పలేను. అతను అరణ్యమునకు వెళ్ళువానిగా ఉండును, కాని మీరు చూడండి, అతను ఈ విధముగానే ఉండును. అతను ఏలియా మరియు ఎలీషా.... వారు రాజీపడనటువంటి స్వభావమును కలిగియుంటారని మీరు గమనించగలరు మరియు మీరు సరిగ్గా మేల్కొనియుండగలిగినట్లయితే, అది ఎప్పుడు వచ్చును అని మీరు యెరిగియుంటారు, మీరు దానిని చూడగలుగుతారు."

– ఏడు ముద్రలు

---

*"When Elijah's spirit comes upon a man, it will drive him just like Elijah He'll go to the wilderness. He will love the wilderness. He'll be hater of immoral women. He'll be against organisation. He'll pull no punches for nobody. That will be his spirit. It was each time it comes, see Moses will be the same person."*

*- The fifth seal - 163 (63–0322)*

"ఏలియా యొక్క ఆత్మ ఒక వ్యక్తి పైకి వచ్చినప్పుడు, ఆ ఆత్మ అతనిని ఏలియా వలె నడిపించును. అతను అరణ్యమునకు వెళ్ళెను. అతను అరణ్యమును ప్రేమించును. అతను నీతి లేని స్త్రీలను ద్వేషించును. అతను సంఘసంస్థలకు విరోధముగా నుండును. ఎవరితోను అతను రాజీపడడు. ఆ ఆత్మ అతని యొక్క ఆత్మగా నుండును. ప్రతిసారి ఆ ఆత్మ వచ్చినప్పుడు, చూడండి, మోషే కూడా ఆ

విధముగానే ఉండును.'

– అయిదవ ముద్ర – 163

---

*"I believe, if anything, the message that we get today will fore-run that great coming of him. Yes Sir, He's on his road, already born, like Elijah was and come busting out of the wilderness, somewhere he'll make himself known. He'll preach Acts 2. He'll bring the faith of these old Pentecostal fathers right back to the faith of these Pentecostal children, right back to the faith of the Pentecostal fathers. He'll go right back to Acts 2, Acts 2: 38 all down through. He'll not have anything to do with Jezebel and her system. He'll be a servant of God. Sure will. The Bible said he would come. He'll Prophecy and bust his message in the face of these Jezebels, just exactly like Elijah did in the beginning to Israel. They'll hate him. They won't cooperate with him. No, no, He'll come. God promised it, and he'll rise on the scene. He'll - he'll preach to the elected Church as it said he would, shaking the elect, shaking the Carn'ish off of it, the world and things, shaking it down, boiling it down, getting the Church together, a people."*

- Jezebel Religion - 57 (61- 0319)

"ఈ దినమున మనము పొందిన ఈ యొక్క ఏ వర్తమానమయినా ఆయన యొక్క గొప్ప రాకడకు మనలను నడిపించునని నేను నమ్ముచున్నాను. అవునండీ! అతను అతని యొక్క మార్గములో ఉన్నారు. ఇప్పటికే జన్మించియున్నారు. ఏలియా వలె అరణ్యము నుండి దూసుకొని వచ్చి, ఎక్కడో తనను తెలియపరచుకొనును. అతను అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయమును బోధించును. అతను ఈ పాత పెంతెకోస్తు తండ్రుల యొక్క విశ్వాసమును సరిగ్గా... ఈ పెంతెకోస్తు పిల్లల యొక్క విశ్వాసమును సరిగ్గా పెంతెకోస్తు తండ్రుల యొక్క విశ్వాసము వైపుకు త్రిప్పును. అతను అపోస్తలుల కార్యములు 2వ అధ్యాయము 2:38 కి తిరిగి వెళ్ళును. అతను నిజమగు, కల్తీలేని సువార్తను తీసుకొని వచ్చును. అతను యెజెబెలుతో కాని, దాని వ్యవస్థతో కాని ఎటువంటి సంబంధమును కలిగియుండడు.

అతడు దేవుని సేవకునిగా ఉండును. నిశ్చయముగా ఆ విధముగా ఉండును! అతడు వచ్చునని బైబిలు చెప్పెను. అతడు ప్రవచించును మరియు అతను ఇశ్రాయేలు నందు ఆదిలో ఏలియా చేసినట్లుగానే అతడు తన వర్తమానమును ఈ యెజెబెలుల యొక్క ముఖములపై కూడా ఊదును. వారు అతన్ని ద్వేషించెదరు! వారు అతనితో ఏకీభవించరు. లేదు, లేదు. అతను వచ్చును! దేవుడు దానిని వాగ్దానము చేసెను, మరియు అతను రంగము మీదకు వచ్చును. అతడు బోధించెదనని చెప్పిన రీతిగా, ఏర్పరచబడిన సంఘమునకు అతడు బోధించును. అతడు ఏర్పరచబడిన వారిలో ఉన్న శరీరత్వమును, లోక విషయములను జోడించి, వాటిని మరిగించి వేయును. సంఘమునంతటినీ ఒక జనముగా కలుపును."

– యెజెబెలు మతము –57

---

*"Now this messenger of Mal. 4 and Rev. 10:7 is going to be two things. One : According to Mal.4 he will turn the hearts of children to the fathers. Two. He will reveal the mysteries of the seven thunders in Rev. 10 which are the revelations contained in the Seven Seals. It will be these Divinely revealed 'Mystery- truths' that literally turn the hearts of the children to the Pentecostal fathers. Exactly so."*

*- (CAB - 09)*

*The Laodicean Church age - 25*

"ఇప్పుడు మలాకీ.4 మరియు ప్రకటన 10:7 లోని ఈ వర్తమానికుడు రెండు కార్యములను చేయనైయున్నాడు. ఒకటి: మలాకీ.4 ప్రకారము అతడు పిల్లల యొక్క హృదయములను తండ్రుల వైపునకు త్రిప్పును. రెండు: ప్రకటన 10 లోని ఏడు ఉరుముల యొక్క మర్మములను బయలుపరచును, అవి ఏడు ముద్రలలో ఉండిన ప్రత్యక్షతలే. ఇవే పిల్లల యొక్క హృదయములను అక్షరాలా పెంతెకోస్తు తండ్రుల వైపుకు త్రిప్పు దైవికముగా బయలుపరచబడు 'మర్మముగా ఉన్న సత్యములు'. ఖచ్చితముగా అవే."

– ఏడు సంఘకాలములు – 25

*"... But Joshua was a God - sent Prophet and he knew the promises of God, so he waited for them. He waited for a clear cut decision from God and when the time came to move God placed the full leadership in Joshua's hands because he had stayed with the Word. God could trust Joshua but not the others. So it will repeat in this end day the same problem the same pressures.."*

*- Pick up your pen and write*
*The Pergamean Church Age (CAB05) - 48*

"కాని యెహోషువా దేవుడు పంపిన ఒక ప్రవక్తగా ఉన్నాడు మరియు అతను దేవుని యొక్క వాగ్దానములను యెరిగియున్నాడు, అందువలన అతడు వాటి కొరకు వేచియుండెను. అతడు దేవుని యొద్ద నుండి ఒక స్పష్టమయిన నిర్ణయము కొరకు వేచియుండెను మరియు జరుగవలసిన ఆ సమయము వచ్చినప్పుడు, దేవుడు పూర్తి నాయకత్వమును యెహోషువా చేతికి అప్పగించియుండెను. ఎందుకనగా అతడు వాక్యము నందు నిలచియుండెను గనుక. దేవుడు యెహోషువాను తప్ప మరి ఎవరినీ నమ్మలేదు. అందువలననే ఈ చివరి దినమున కూడా అదే సమస్య, అవే ఒత్తిళ్ళు ఉన్నప్పుడు అదే పునరావృతమగును...."

- నీ కలము తీసుకుని వ్రాయుము - 48

## చిన్న సందేశము మరియు ప్రార్థన

- సహోదరుడు ఎస్. థామస్

జీవము గల ప్రభువయిన యేసుక్రీస్తు యొక్క క్రొత్త నామమయిన క్రీస్తు బ్రెన్‌హామ్ నామమునకు స్తోత్రము కలుగునుగాక!

మనము ఇప్పుడు దేవుని విమోచన ప్రణాళిక యొక్క చివరి ఘట్టములో జీవిస్తున్నాము.

ఈ సాక్ష్యములు చదివే ప్రతి ఒక్కరికి మన ప్రభువయిన యేసుక్రీస్తు యొక్క క్రొత్త నామమయిన క్రీస్తు బ్రెన్‌హామ్ నామములో శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

క్రీస్తు బ్రెన్‌హామ్ అనునదియే పరలోక దేవుని యొక్క నిత్యమయిన నామముగా ఉన్నది. ఈ సాక్ష్యములను వ్రాయవలెను అన్న ఉద్దేశ్యము నాకు లేదు. కానీ ప్రభువు దీనిని వ్రాయమని చెప్పారు. బయటి దేశముల నుండి ఈ సందేశమును వినుటకు వచ్చే విశ్వాసులకును, క్రీస్తు బ్రెన్‌హామ్ అను ఆ యొక్క సిద్ధాంతము కొరకు రక్త సాక్షులుగా మరణించడానికి ముందుకు వచ్చే విశ్వాసులకును ఈ సాక్ష్యమును ఉంచి వెళ్ళడానికి ఇష్టపడుతున్నాను. ఇది మాత్రమే కాకుండా నేను ఈ సాక్ష్యములను ఒక జ్ఞాపకముగా ఉంచి వెళ్ళడానికి ఇష్టపడుతున్నాను.

క్రీస్తు బ్రెన్‌హామ్ తన సందేశములలో ఎత్తుకొనబడుట తరువాత జనులు సందేశము కొరకు తాము రక్త సాక్షులుగా మరణించడానికి అప్పగించుకుంటారు అని చెప్పియున్నారు.

సత్యము నిమిత్తము మేము తిరస్కరించబడి, ఎంతగా కష్టములను అనుభవించాము అను కార్యములను ప్రజలు కూడా తెలుసుకొనడానికి ఈ సాక్ష్యములను పంచుకోవడానికి ఇష్టపడుచున్నాను.

ఈ సత్యమును క్రైస్తవులును, మరియు చివరికాల సందేశ విశ్వాసులును (ప్రవక్త బ్రెన్‌హామును విశ్వసిస్తున్న వారును) అంగీకరించలేదు.

క్రైస్తవ లోకము వలన మేము తిరస్కరించబడినవారిగా ఉన్నాము. కానీ ఏదీ కూడా మా విశ్వాసమును కొంచెము కూడా కదిలించలేదు. దేవుడు తానే తన యొక్క జీవముగల వాక్యము వలననూ, మరియు జీవముగల ప్రసన్నత వలననూ మమ్ములను బలపరుస్తూ వస్తున్నారు. లోకమంతా వ్యతిరేకముగా వచ్చినా గానీ కదిలించలేని విశ్వాసమును ఆయన మాకు అనుగ్రహించియున్నారు.

ఇప్పుడు అంతా ముగించబడింది. దేవుని యొక్క సకల పరిపూర్ణత పెండ్లికుమార్తెలో ఉంచబడియున్నది. క్రీస్తు బ్రెన్‌హామ యొక్క పునరుత్థానమును లోకమంతటికి నిరూపించి చూపించడానికి, ఇప్పుడు పెండ్లికుమార్తె జీవముగల దేవుని బలమయిన సైన్యముగా బయటకు రావడానికి సిద్ధముగా ఉన్నది.

ప్రార్థన చేద్దాము.

మమ్ములను ప్రేమించుచున్న పరలోకపు తండ్రీ మేము మిమ్మల్ని స్తుతించుచున్నాను. క్రీస్తు బ్రెన్‌హామా, మీరు సర్వశక్తి గలవారు, సర్వజ్ఞాని, సర్వాంతర్యామి, మేము ఇప్పుడు మీ యొక్క విమోచన ప్రణాళిక ముగిసిన సమయంలో జీవించుచున్నాము. ప్రభువా, మీరు మీ యొక్క విమోచనా ప్రణాళికను ఎలా పూర్తిచేయుచున్నారు అను దానిని మేము స్పష్టంగా కనుగొనునట్లు మీరు మీ యొక్క కార్యములను మాకు బయలుపరచినందుకు మేము మిమ్మల్ని స్తుతించుచున్నాము.

ఇప్పుడునూ నా యొక్క జీవితము మరియు పరిచర్య యొక్క కార్యములను ఒక పుస్తక రూపంలో తీసుకుని రావడానికి మీరు నడిపించండి.

సకల స్తుతి, ఘనత, మహిమయు మీకు ఒక్కరికే చెల్లించుచున్నాము.

జీవముగల దేవుడైన క్రీస్తు బ్రెన్‌హాము నామములో అడుగుచున్నాము తండ్రీ. – ఆమేన్.

# నా జీవిత కథ

- సహోదరుడు ఎస్.థామస్

నేను జనవరి నెల, 10 వ తేదీ (గురువారము) 1935 వ సం॥రం నెం. 91; కెనడీ 3 వ వీధి, నండిరుక్ మైన్స్, ఊర్గం పోస్ట్, కోలార్ గోల్డ్ మైన్, (కె.జి.ఎఫ్) (బెంగుళూరు దగ్గర) కర్ణాటక రాష్ట్రము, ఇండియాలో ఒక క్రైస్తవ కుటుంబంలో జన్మించాను.

నా యొక్క తండ్రి పేరు జెడ్. సత్యనాధన్, (సత్యము యొక్క తండ్రి). తల్లి యొక్క పేరు ఎస్. ఎస్తేరు రంజిదమ్. నా తాతగారి పేరు జెకర్యా, నానమ్మగారి పేరు ఎలిజబెత్. (బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క తల్లి దండ్రుల పేర్లు, మా తాతగారు మరియు నానమ్మ పేర్లు ఒక్కటే.) మా యొక్క కుటుంబములో నేను ఐదవ బిడ్డను.



తండ్రిగారు జెడ్. సత్యనాధన్ మరియు తల్లి ఎస్. రంజిదమ్

1. అక్క ఎస్. సుశీల ఎమ్.బి.బిఎస్
2. అన్నయ్య జార్జ్ పీటర్ (చిన్న వయసు లోనే చనిపోయారు)

3. అన్నయ్య ఎస్. శల్వ రాజు బి.ఎస్.సి.(మైనింగ్ ఇంజినీరు) కె.జి.ఎఫ్.
4. అక్క వైలెట్ అణ్ణామళై టీచర్.
5. ఎస్. థామస్ వెస్లీ బి.ఎస్సి., ఎ.ఎమ్.ఐ.ఇ.,
6. తమ్ముడు ఎస్ జీవన్ కుమార్ బి.ఎ.,

నా తండ్రి దేవునికి చాలా భయపడే మనిషియు చాలా ఖచ్చితముగా ఉండేవారు, సద్గుణశీలి. ఆయన సువార్తికునిగాను, సంఘపెద్దగాను ఉన్నారు. మమ్ములను ప్రభువు యొక్క భయములోను, సద్గుణాలతోను పెంచారు. మేము తప్పు చేసినపుడు మమ్ములను బెత్తముతో కొట్టి సరిదిద్దేవారు. మమ్ములను క్రైస్తవ జీవితములో పెంచారు. ప్రతి రోజున మా యొక్క ఇంటి యందు కుటుంబ ప్రార్ధన చేస్తాము, కుటుంబ ప్రార్ధన చేయకుండా మమ్ములను భోజనము చేయుటకు కూడా అనుమతించేవారు కాదు.

ప్రతి ఆదివారము మమ్ములను సంఘమునకు తీసుకుని వెళ్ళేవారు. అక్కడ మేము ఏదయినా తప్పు చేస్తే, ఇంటి యొద్దకు వచ్చిన వెంటనే బెత్తముతో కొట్టి సరిదిద్దేవారు.

మా యొక్క తండ్రి మమ్ములను వీధి పిల్లలతో చేరడానికో, వారితో ఆడుటకు మమ్ములను విడిచిపెట్టేవారు కాదు. ఆయన మమ్ములను సినిమాకు వెళ్ళుటకు మరియు సినిమా పాటలు వినుటకు అనుమతించలేదు. సినిమా పాటలు రేడియోలో వస్తాయని ఆయన రేడియో తీస్కొనలేదు.

మా యొక్క తండ్రి కె.జి.ఎఫ్ నగర్‌లో ఉన్నటువంటి బంగారపు గనిలో పని చేశారు. మా యొక్క తల్లిదండ్రులు తమ యొక్క త్యాగము వలన మమ్ములను మంచి విధానములో పెంచి బాగా చదివించారు. మా యొక్క తల్లి కుటుంబముతో హత్తుకొని కాపాడియున్నారు. కుటుంబము యొక్క అవసరాలన్నిటిలో బాధ్యతతో, అక్కరతో నడిపించియున్నారు



పాఠశాల విద్యార్థిగా

ఆంధ్ర రాష్ట్రములో ఉన్నటువంటి చిత్తూరు జిల్లాలోని నంగమంగళం గ్రామము మా తల్లిదండ్రుల యొక్క పూర్వీకుల ఊరు. మా తండ్రి యొక్క ఉద్యోగము నిమిత్తము కర్ణాటక రాష్ట్రములో ఉన్నటువంటి కోలార్ బంగారు నగర్‌లో (K.G.F) నివసించే వారము.

1952 వ సం॥ములో నా యొక్క స్కూల్ చదువు ముగించియున్నాను.



కళాశాల విద్యార్థిగా

1952–1954 సం॥ము వరకు ఇంటర్మీడియట్ చదువు గవర్నమెంటు కోలార్ కళాశాలలో చదివాను. ప్రతి రోజు 18 కి॥మీ ప్రయాణము చేసి, కళాశాలకు వెళ్ళి వచ్చేవాడిని. ఉదయం 7:30 గం॥లకు వెళ్ళి రాత్రి 8:00 గం॥లకు ఇంటికి వచ్చేవాడిని.

1954–1957 సం॥రము వరకు సెంట్రల్ కాలేజ్ బెంగుళూరులో బి.ఎస్‌సి., చదివాను.



ఇంజినీరింగ్ విద్యార్థిగా

1958–1959 సం॥ము వరకు నేను గణితము మరియు సైన్సు టీచరుగా కార్పోరేషన్ ఉన్నత పాఠశాల, ఆస్టిన్ టౌన్ బెంగుళూరులో పని చేశాను.

1957–1962 సం॥రము వరకు నేను ఎ.ఎమ్.ఐ.ఇ ( ఎ.ఎమ్.ఐ.ఇ. మెకానికల్ ఇంజినీరింగ్) చదువును సెంట్రల్ ఇంజినీరింగ్ ఇన్స్టిట్యూట్ సామ్రాజ్ పేట బెంగుళూరులో చదివాను.



బి.యస్.సి పట్టా పొందినప్పుడు

1960-1962 సం॥రము వరకు బెంగుళూరులో ఉన్నటువంటి హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్ (Hindustan Air craft Limited) ఇండియా విమానాల్ని తయారుచేసేటటువంటి కర్మాగారములో, స్టోర్స్ మరియు ఉత్పత్తి విభాగములో నేను ఇన్స్పెక్టరుగా పని చేశాను. ఆ సమయంలో నేను బెంగుళూరులో; మా అక్క వైలెట్ గారి ఇంటి యందు నివసించేవాడిని మా అక్క యొక్క భర్త శ్రీ. పి. అణ్ణామళై గారు ఆడిటర్గా బెంగుళూరులోని ఎకౌంటెంట్




హిందుస్తాన్ ఎయిర్క్రాఫ్ట్ లిమిటెడ్ నందు శిక్షణ పొందు సమయములో

జనరల్ ఆఫీస్ నందు పని చేస్తూ ఉండేవారు.

ఆయన ఉద్యోగ బదిలీ నిమిత్తం అండమాన్ ధీవికి వెళ్ళియున్నారు. నేను వారి యొక్క ఇంటి యందు నివసించేవాడిని. నేను బెంగుళూరు కాక్స్ టౌనులో ఉన్నటువంటి సి.ఎస్.ఐ సంఘములో సభ్యునిగా ఉండేవాడిని.



ఆయన రక్షణ పొందినపుడు

1962 వ సం॥రము డిసెంబరు నెల సహో॥ఆర్.పి.లహరీ గారి సువార్త కూటమిలోను (Convention Meeting) జింకానా మైదానము, (Gymkhana Ground) కాక్స్ టౌన్, బెంగుళూరు అనే స్థలంలో ఆయన సువార్త కూటమిని జరిగించారు.

ఆ యొక్క కూటమి గూర్చిన చేతి ప్రతులను ఒక ఆదివారమున మా యొక్క సంఘమునందు పంచియున్నారు, నేను ఆ యొక్క కూటమునకు వెళ్ళుటకు ఇష్టము లేనివానిగా ఉన్నాను. మొదటి రోజున కూటమునకు వెళ్ళలేదు. రెండవ రోజున నేను కూటమి ఏ విధంగా జరుగుతున్నది, ఎంత మంది వచ్చియుంటారు అని చూడడానికి వెళ్ళాను. ఆ కూటమి రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి ఒక మైదానములో జరిపించుచుండిరి. నేను ఆ యొక్క మైదానములో కాలు పెట్టిన వెంటనే, ఒక వింతైన అనుభవాన్ని పొందుకున్నాను. ఏదో ఒక విధమైనటువంటి శక్తి నాపై దిగివచ్చుటను గ్రహించాను.

నేను స్టేజి దగ్గరకు వెళ్ళియున్నాను; అప్పటికీ కూటమి ఇంకా ప్రారంభము కాలేదు, స్టేజికి ఇరువైపులా బానర్లు కట్టబడియున్నాయి. వాక్యము ఈ విధముగా వ్రాయబడి, వ్రేలాడదీయబడి ఉన్నవి. ఒకదానిమీద “యేసు క్రీస్తు నిన్న, నేడు, నిరంతరం మారనివాడని” మరొక ప్రక్కన “యేసు చేయి విడువరు” అని వ్రాయబడియున్నది.

ఆ యొక్క రెండు వాక్యాలను చదివినపుడు మరలా అదే శక్తి నా లోపలికి

దిగినట్లుగా నేను గ్రహించియున్నాను. ఆ సమయము నందు, ఆ యొక్క అనుభవము నాకు క్రొత్తగా ఉన్నది; దాని గూర్చి నాకు ఏమి తెలియలేదు. సహో॥లహరి గారు స్టేజిపై సందేశమిచ్చారు, అప్పుడు దేవుని యొక్క సామర్ధ్యము అక్కడ బయలుపరచబడుటను నేను చూశాను. సాతాను, దెయ్యము పట్టినవారు వణుకుతూ ఉన్నారు. వారిలో ఉన్నటువంటి దెయ్యమును వదిలించారు. వ్యాధి గ్రస్థులకు స్వస్థత ఇచ్చుటను నేను చూచినపుడు, యేసు క్రీస్తు నాకు సత్యముగా అయ్యారు. యేసు క్రీస్తే జీవము గల దేవుడు అనునది నా యొక్క జీవితములో గ్రహించగలిగాను.

యేసు క్రీస్తు అని చెప్పినపుడు; ఏదో చరిత్రలో ఉన్నటువంటి ఒక పాత్ర లాగా అనుకుంటూ ఉండేవాడిని. రాబర్ట్ క్లైవ్ వలె చరిత్రలో ఉన్నటువంటి కథా వస్తువు వలె తలంచేవాడిని. కాని సహో॥ లహరి కూటమునకు వెళ్ళిన తర్వాత, క్రీస్తు నాకు నిజముగావించబడియున్నాడు. క్రీస్తు జీవము గలవారు అనునది గ్రహించియున్నాను. ఈ విధమైనటువంటి అనుభవములను పొందిన తర్వాత నేను ప్రతి దినమున ఆ యొక్క కూటమునకు వెళ్ళుటను ఆరంభించియున్నాను.

ఒక దినమున కూటమి లో సహో॥ ఆర్.పి.లహరి గారు ప్రవక్త అయినటువంటి యోనా గురించి బోధించియున్నారు. "యోనా యొక్క జీవితములో తుఫాను వచ్చినది. ఎందుకంటే, దేవుడు చెప్పినటువంటి సరి అయిన చోట ఆయన లేరు. కాబట్టి మీ యొక్క జీవితములోను అటువంటి తుఫాను ఉంది అంటే; అది మీ యొక్క జీవితములో సమాధానము లేకపోవుట వలన గాని, అది దేవుడు ఉంచినటువంటి స్థానములో మీరు లేరు" అని చూపించుచున్నది.

ఈ యొక్క ప్రసంగించబడినటువంటి మాటలు నా యొక్క హృదయాన్ని కదిలించినవి. ఈ యొక్క మాటలు నా చెవులలో అనేక దినములుగా ధ్వనించుచున్నవి.

మరియు ఆయన ప్రసంగములో ఈ విధముగా చెప్పియున్నారు, "క్రీస్తు యొక్క ఆత్మ మనలో లేదు అంటే మనము క్రైస్తవులుగా ఉండలేము. మీరు

క్రైస్తవ సంఘమునకు వెళ్ళుట ద్వారా క్రైస్తవులు అని అనుకోకూడదు, అలా అనుకుంటే మీరు కారు షెడ్డుకు వెళ్తే కారు వలె మారవలెను" అన్నారు. ఈయొక్క మాటలు నా హృదయములో లోతుగా దిగినవి. నా యొక్క చెవులలో చాలా రోజులుగా ధ్వనిస్తూ ఉండేవి. నేను వినినటువంటి ఈ యొక్క సందేశముల ద్వారా, నేను ఒక నిజమైనటువంటి క్రైస్తవుడను కాను అని గ్రహించియున్నాను.

ఆయన రక్షణ గురించి వివరించి చెప్పియున్నారు. "రక్షణ అనునది ఒక అనుభవము. మనము ఎండలో నడుస్తూ వెళ్ళేటప్పుడు, ఒక చెట్టు యొక్క నీడను చూసి, ఆ నీడలోనికి వెళ్ళి నిలబడినపుడు, ఒక చల్లనైనటువంటి అనుభవాన్ని పొందుకుంటాము. అదే విధముగా రక్షణ అనునది కూడా ఒక అనుభవము" అనునది వివరముగా చెప్పియున్నారు.

మరియు తర్వాత ఆయన యొక్క ప్రసంగములో ఈ విధముగా చెప్పియున్నారు, "దేవుడిని మీ యొక్క హృదయములో పొందుకొనుటకు, మీరు సంఘమునకు వెళ్ళవలెను అని కాదు, మీరు ఎక్కడున్నప్పటికి మీ యొక్క పాపములను ఆయన ముందు ఒప్పుకొని ప్రభువు వద్ద పాపములను తీసివేయుటకు ఆయన యొక్క రక్తము ద్వారా మిమ్ములను కడుగునట్లు దేవుని మీ యొక్క హృదయము లో నివసించుటకు ఆయనను అడగండి. అప్పుడు మీ హృదయములో దేవుని యొక్క ప్రసన్నతను గ్రహించెదరు.

ఒక దినమున నేను నా యొక్క గదిలో మోకరిల్లి, నా యొక్క పాపములను ప్రభువు యొక్క దృష్టికి తెలియచేసి, ప్రభువుతో చెప్పుకొని, "నేను పాపి అని, మీ యొక్క రక్తము ద్వారా నన్ను కడగుము ప్రభువా" అని ఏడుస్తూ ప్రార్థించియున్నాను. తర్వాత, "ప్రభువా! మీరు నా యొక్క హృదయము లోనికి రండి, మిమ్ములను నా యొక్క హృదయములో చేర్చుకుంటున్నాను." అని ప్రార్థించియున్నాను.

నేను ప్రభువు వద్ద "ప్రభువా! నా జీవితములో మీ యొక్క చిత్తము ఏమిటి? నేను దేని కొరకు ఈ లోకమునకు పంపించబడ్డాను?" అని ప్రార్థిస్తూ వచ్చాను.

నేను హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ నందు పనిచేస్తూ ఉన్నప్పునడు, ఒక దినమున,

పని ముగించుకొని ఇంటి యొద్దకు వచ్చియున్నాను. ఆ సమయములో ఇంటిలోనికి ప్రవేశించినపుడే ఒక మెల్లని శబ్దాన్ని విన్నాను. ఆ యొక్క మెల్లని స్వరముతో ప్రభువు నాతో "నీవు రోమీయులకు రాసిన పత్రిక 15 వ అధ్యాయము చదువుము" అని చెప్పారు. అది మెల్లనైనటువంటి స్వరమైనప్పటికీ వాక్యములు చాలా స్పష్టముగాను, నిశ్చయముగాను ఉన్నవి.

నేను ఇంటి లోనికి వెళ్ళి పరిశుద్ధ గ్రంధమును తీసి రోమా 15వ అధ్యాయమును చదివినపుడు, దానిలోని వాక్యములు నా కొరకే ఇవ్వబడినటువంటి విధముగా ఉన్నవి. అవి నాకు చాలా ఓదార్పుగా ఉన్నవి. దానిలో 13 వ వచనము నన్ను లేపి బలపరచినది.

రోమా 15:13

కాగా మీరు పరిశుద్దాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను మిమ్ములను నింపునుగాక; ఆమేన్.

నేను ఈ యొక్క పరిశుద్ధ గ్రంధములోని వాక్యములను చదివినపుడు దేవుడు నన్ను సేవ కొరకును, ఆయనను ఎరుగనటువంటి జనులకు ఆయన యొక్క సువార్తను బోధించుటకును పిలిచియున్నారని, నా హృదయములో పరిశుద్ధాత్మ గ్రహింపచేసియున్నారు. దేవుని యొక్క పిలుపు చాలా నిశ్చయముగా ఉన్నది.

**రక్షింపబడినపుడు పొందిన మొదటి రెండు దర్శనములు:**

నేను రక్షణ పొందినటువంటి ఆ వారము నందు ఒక దినమున ఉదయము 5 గం॥ల సమయములో నా పడక వద్ద నేను మోకాళ్ళాని పరుపుకు ఆనుకుని ప్రార్థిస్తూ ఉన్నాను. నా కన్నులు మూసుకొనియున్నపుడు, ప్రభువు ఒక దర్శనమును ఇచ్చియున్నారు. నాకు దర్శనము అంటే ఏమిటి అని తెలియదు, అప్పుడు నా జీవితములో నేను పొందినటువంటి మొదటి దర్శనము. ఆ దర్శనములో ఒక గోధుమ పొలములో, అన్ని కంకులు బాగా ముదిరి ఉన్నవి.

గోధుమ గింజలు ముదిరి బంగారు రంగులో కనబడుచున్నవి. ఆ యొక్క


దంటులన్నీ తలలు ఆనుకుని నిలబడియున్నవి. ఆ సమయము నందు ఒక గొప్ప కొడవలి వచ్చి ఆ యొక్క పొలము పైన నిలబడియుండుటను నేను చూసియున్నాను. కొంచెము సమయము తరువాత, ఆ యొక్క దర్శనమును చూస్తూ ఉన్నప్పుడు నేను ఒక కొండ అంచున నిలబడియున్నాను; అప్పుడు, కఠినమయిన మార్గము కనబడినది, ఆడవారు, మగవారు కలిసి గెడ్డ పలుగుతోను, పారలతోను పని చేస్తూ ఉన్నారు.

అప్పుడు నేను ఒక ప్రక్కగా నిలబడియున్నాను. "వీరు ఏమి చేస్తున్నారు? అని అడిగాను. నాకు దొరికిన సమాధానమేమిటంటే, "రాజు రాబోవుచున్నారు. ఆయన కొరకు మార్గము అమర్చుచున్నారు." ఇవే ప్రభువు నన్ను సేవ కొరకు పిలిచినప్పుడు ఇచ్చినటువంటి మొదటి రెండు దర్శనములు. వాటి అర్ధమును అప్పుడు నేను గ్రహించలేకుండా ఉన్నాను. కాని, ఇప్పుడే నేను ఆ యొక్క దర్శనముల యొక్క అర్థాన్ని గురించి తెలుసుకోవడానికి ప్రభువు కృపను దయచేసియున్నారు.

**పరిశుద్ధాత్మను పొందుకొనిన అనుభవము:**

పరిశుద్ధాత్మతో నింపబడవలెను అనే కోరికను ప్రభువు నా యొక్క హృదయములో ప్రేరేపించెను. ప్రతి యొక్క రాత్రి సహో॥ లహరీ తన యొక్క కూడికలు ముగించిన వెంటనే ప్రతి ఒక్కరి మీద ఆయన తన చేతిని ఉంచి, వారిని స్వస్థపరచుటకు, ఆశీర్వదించుటకు, వారు పరిశుద్ధాత్మను పొందుకొనుటకు ప్రార్థించేవారు. నేను పరిశుద్ధాత్మను పొందుకొనుటకు అధికముగా కోరుకునేవాడిని. నేను ఆ యొక్క మైదానములో మోకరిల్లాను. నా ప్రక్కన ఉన్నవారు పరిశుద్ధాత్మ చేత నింపబడి, అన్య భాషలలో మాట్లాడియున్నారు. కాని నేను మాత్రము ఆ యొక్క అనుభవమును పొందుకొనకుండా ఉన్నాను. 1962 వ సం॥ము; డిసెంబరు నెల 23 వ తేదీ ఆదివారము చివరి రోజు కూటమి, బెంగుళూరు, దుర్వాణి నగర్‌లో ఉన్నటువంటి ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ (ITI) వెనుక ప్రక్కన ఉన్నటువంటి మామిడి తోటలో ఏర్పాటు చేయబడింది. సహో॥ లహరీ గారు ప్రజలను "మీరు పరిశుద్ధాత్మను పొందుకొనుటకు ఆ యొక్క కూటమునకు

రండి. పరిశుద్ధాత్మ పొందుకొననివారు, శుక్రవారము, శనివారము, ఆదివారము మూడు రోజులు ఉపవాసముతో కూడికలకు రండి” అన్నారు. కాబట్టి నేను ఆ కూటములకు ఉపవాసముతో వెళ్ళాను. నా జీవితములో మొదటిసారిగా అప్పుడే ఉపవాసమున్నాను.



Retreat near J.T.J. Church. Mangalore.

సహో॥ లహరి గారు పంపిన ఉత్తరము

ఆ యొక్క సహో॥ లహరి గారు “మనము ఏ విధముగా పరిశుద్ధాత్మను విశ్వాసముతో పొందుకోవాలి.” అని ఒక చిన్న సందేశమును ఇచ్చియున్నారు. తరువాత ఆయన “మనమందరము మోకరిల్లి పరిశుద్ధాత్మను పొందుకొనుటకు విశ్వాసముతో ప్రభువును స్తుతించెదము.” అన్నారు. నేను మోకరిల్లి, నా యొక్క కనులను మూసి “ప్రభువా! నన్ను మీ యొక్క పరిశుద్ధాత్మ చేత నింపినందుకు స్తోత్రములు.” అని చెప్పియున్నాను. నేను ఈ యొక్క వాక్యములను చెప్పి, ముగించేంతలో గొప్ప ప్రకాశమయినటువంటి వెలుగు ఒకటి నా వైపుగా రావడాన్ని చూసియున్నారు. అది ఒక గొప్ప అగ్ని గోళము వలె యున్నది. ఆ యొక్క ప్రకాశమయినటువంటి వెలుగు నన్ను తాకినది. నేను నేల మీద పడిపోయాను, నేను నా యొక్క కనులను మూసుకొని ప్రభువునకు స్తోత్రము చేస్తూ ఉన్నాను. ఆ

ప్రకాశమయినటువంటి వెలుగు నన్ను చుట్టుకొనియున్నది, నా తల మొదలు పాదము వరకు వేడెక్కినవి, నేను ప్రభువునకు స్తోత్రము చెప్తూనే ఉన్నాను. అప్పుడే నా యొక్క జీవితములో మొట్ట మొదటి సారిగా ఏ ప్రయత్నము చేయకుండా ప్రభువునకు స్తోత్రము చెప్పాను. ఇంచుమించు అర గంట సమయం వరకు నేను నేలపై పడి ప్రభువును స్తుతిస్తూ ఉన్నాను. ఆ సమయమంతా అదే ప్రకారంగా ఆ వెలుగు నన్ను చుట్టుకొనియున్నది.

సహో॥ లహరి గారు అప్పుడు నా పైన ఆయన చేయి వేసి ప్రార్ధించియున్నారు. మరలా నాలోనికి బలము, సామర్ధ్యము దిగిపోయినది. కొంచెము సమయము తరువాత నేను లేచి,నడవడము ప్రారంభించాను నాలో ఉన్నటువంటి గొప్ప భారమైన కార్యములు అన్నీ నా యొక్క హృదయము లో నుండి వెళ్ళిపోవుటను నేను గ్రహించియున్నాను. నేను ఆ విధముగా నడచి వెళ్తూ ఉన్నప్పుడు, గాలిలో తేలుతూ ఉన్నట్లుగా అనిపించింది. ఈ విధమైనటువంటి పరిశుద్ధాత్మ యొక్క అద్భుతమయిన అనుభవములు సంఘములో ఎందుకు లేవు అని అనుకున్నాను.

**నిత్యత్వములో నుండి వచ్చినటువంటి 7గురు దూతలు క్రీస్తు బ్రెన్‌హామును కలుసుకున్నటువంటి రోజు:**

1962 వ సం॥రము డిసెంబరు 23 వ తేదీ ఆదివారమున పరిశుద్ధాత్మను పొందుకున్నాను. అదే 1962 వ సం॥రము 22 వ తేదీ శనివారము నాడు దేవుడు క్రీస్తు బ్రెన్‌హాముకు ఒక అనుభవమును ఇచ్చియున్నాడు. ఏడుగురు దూతలును వచ్చి, ఆయనను కలుసుకున్న దానిని గురించిన ఒక దర్శనమును చూసి, ఆయన యొక్క ఇంటిలో ఆయన తనను తాను గ్రహించలేని స్థితిలో క్రింద పడిపోయారు అని ఆయన చెప్పియున్నారు. ఆయన తన యొక్క జీవితములో ఎన్నో దర్శనాలను చూసియున్నారు. కాని ఏడుగురు దూతలను కలిసినటువంటి దర్శనమే చాలా విశేషమైనది. ఆ దర్శనము యొక్క శక్తి నన్ను ఏమి చేయలేనటువంటివాడిగా అంటే తన యొక్క కాలు, చేయి పడిపోయేటటువంటి విధముగా ఆయనను చేసినది అని ఆయన తన సందేశములో చెప్పియున్నారు.

డిసెంబరు 22వ తేదీన ఆ యొక్క దర్శనమును పొందియున్నారు, 23 వ తేదీన పరిపూర్ణత అనే శీర్షికలో క్రీస్తు బ్రెన్‌హామ్ ఒక సందేశమును ఇచ్చియున్నారు. దాని తరువాత వారము 30వ తేదీన "*అయ్యలారా! ఇదేనా ఆ యొక్క సమయము*" అనే ఒక విశేషమయిన సందేశమును ఆయన ఇచ్చియున్నారు. తరువాత దీనినంతటినీ నేను చూసినప్పుడు ఆ దినమున నేను పరిశుద్ధాత్మను ఎందుకు పొందాను అనే ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని నేను గ్రహించాను. క్రీస్తు బ్రెన్‌హామ్‌పై ఉన్నటువంటి అగ్ని స్తంభము; డిసెంబరు 23 వ తేదీన నాపైన దిగి వచ్చినది. డిసెంబరు 22 వ తేదీన, ఆయన చూచినటువంటి ఆ యొక్క 7 గురు దూతలను కలసిన దర్శనములో ఇంకొక 7 వ దూత ఉన్నాడు అనే దానిని అక్కడ ఆయన చూచియున్నాడు. ఆయన 7 వ సంఘకాలము యొక్క దూత, కాని దర్శనములో వచ్చినటువంటి 7 వ దూత, ఏడుగురు దూతలలో 7 వ మనిషి. లెక్కలో లెక్కించినపుడు 7 వ మనిషి. ఆ దినమునే క్రీస్తు బ్రెన్‌హామ్‌పై ఉన్నటువంటి అగ్ని స్తంభము నా పైన దిగిన దానిని నేను గ్రహించాను.


ఏలియాపై ఉన్నటువంటి శాలువాను తీసి దేవుడు ఎలీషా పై వేసినపుడు, ఎలీషా దాని యొక్క ఉద్దేశాన్ని గ్రహించి, తాను దున్నుతున్నటువంటి నాగలిని ముక్కలుగా చేసి, విరుగ గొట్టి, ఆ నాగటి ఎద్దులను వధించి, వండి ప్రజలకు పెట్టి, ఏలియా వెనుకనే వెళ్ళాడు అని పరిశుద్ధ గ్రంధములో మనము చదివియున్నాము. ఈ విధముగా క్రీస్తు బ్రెన్‌హామ్‌పై ఉన్నటువంటి అగ్ని స్తంభము నా పైన వచ్చినప్పుడు, ప్రభువు నాతో సంబంధము కలిగియున్నారు. ప్రభువు నాతో మాట్లాడి నన్ను పరిచర్యకు పిలిచారు. ఆ సమయంలో నేను బెంగుళూరులో పని చేస్తూ, నా యొక్క తల్లిదండ్రులను నా దగ్గరకు తీసుకువచ్చి పెట్టుకొనవలెను, వారిని చివరి వరకూ చూసుకొనవలెను అని నేను చాలా కోరిక గల వాడిగా ఉన్నాను.

ప్రభువు నన్ను సేవకు పిలిచినపుడు నేను ప్రభువు యొక్క సేవను అంగీకరించడమా లేక ఇంజినీరింగ్ పనికి వెళ్ళడమా అని గందరగోళ పరిస్థితిలో

ఉన్నాను. ప్రభువు నన్ను ఆయన యొక్క సేవకు పిలుచుచున్నారు అని నాకు తెలిసినపుడు ప్రభువు దగ్గర ప్రార్థించాను. "ప్రభువా, నా యొక్క తల్లి దండ్రులు నా పైన అధికమైన నమ్మకమును ఉంచియున్నారు; నేనూ వారిని నాతో ఉండవలెనని చెప్పియున్నాను. ఇప్పుడు మీరు నన్ను మీ యొక్క సేవకు పిలుస్తున్నారు; నేను ఏమి చేయవలెను అని నాకు చెప్పండి" అని ప్రార్థించియున్నాను.

అప్పుడు ప్రభువు: "నీ యొక్క తల్లి దండ్రుల కొరకు నీవు బాధపడుతున్నావే, నేను నీ కొరకు సిలువలో మరణించానే." అని చెప్పియున్నారు. అప్పుడు ప్రభువు నాకు ఇంకొక సంభవమును ఎత్తి చూపించియున్నారు. నేను కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడు, నేను కార్మికుల మధ్య నివసిస్తున్నందు వలన, నాకు కమ్యూనిజం పై ఎక్కువగా పట్టు ఉన్నది. కమ్యూనిజమే చదువుతానని, నాకు చదువు రాదని అనేవారు. ఆ సమయములో ఒక జనరల్ ఎలక్షన్ వచ్చియున్నది. అప్పుడు బెంగుళూరులో కమ్యూనిజమునకు చెందినటువంటి క్రిష్ణన్ అనే ఆయన ఆ యొక్క ఎలక్షన్‌లో పోటీ చేసియున్నారు, ఆయన తన తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు, ఆయన ఎమ్.ఎస్.సి మరియు ఇంజినీరింగ్ ముగించి ఒక మంచి పనిలో ఉన్నారు. కాని, ఆ పనికి రాజీనామా చేసి, కమ్యూనిజం కొరకు అన్నింటినీ త్యాగము చేసియున్నారు. కాని నీవు పరలోక రాజ్యము కొరకు నిన్ను త్యాగము చేయడానికి ఈ విధముగా ఆలోచిస్తున్నావే అనే గ్రహింపును ప్రభువు నాకు దయచేసియున్నారు.

ఆ సమయము నందు నేను ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ (ఐ.టి.ఐ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అనేటటువంటి సంస్థలో అసిస్టెంట్ ఇంజినీర్ ఇంటర్వ్యూనకు నన్ను సిద్ధపరచుకుంటూ ఉన్నాను. నేను ఇంటర్వ్యూకు వెళ్ళి ఉద్యోగములో చేరడమా లేక ప్రభువు యొక్క పిలుపును అంగీకరించి ఆయన యొక్క సేవకు వెళ్ళడమా అని రెండు, మూడు దినములుగా ఏ నిర్ణయము స్పష్టముగా తీసుకొనలేని గందరగోళములో ఉన్నాను. ఇది నా యొక్క ఆలోచనలో గొప్ప పోరాటముగా ఉన్నది.


INDIAN TELEPHONE INDUSTRIES LIMITED

Sales & Service Offices:
BOMBAY, CALCUTTA DELHI & MADRAS

Registered Office & Works:
DOORAVANI NAGAR,
BANGALORE-16, INDIA.
Telephone No. 3111 (8 Lines)
Telegrams & Cables:

Your Ref: Our Ref: W/RCT/INT. Date 13 Nov.1962.

Sri: S.Thomas,
BANGALORE.

Dear Sir,

Sub: EMPLOYMENT - Asst.Engineer.

With reference to your application dated .14th.Sept.62. for employment with this Company, please arrange to call here for interview at your own expense on [illegible] Tuesday the 4th December 1962 at 9.30 AM/[illegible].

The following certificates should be produced in original at the time of interview:

a) regarding date of birth, educational qualifications, experience etc.

b) a recent dated character and conduct certificate from a Gazetted Officer OR Magistrate in service.

If you are employed at present, a letter from your employer should be produced giving you permission to appear for the interview and if selected to release you.

Yours faithfully,
For INDIAN TELEPHONE INDUSTRIES LTD.,

Personnel Manager

అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగము కొరకు పంపబడిన ఉత్తరము

ప్రభువు యొక్క పిలుపు మిక్కిలి నిశ్చయముగా ఉన్నందువలన, నేను ప్రభువు సేవ చేయాలి లేదంటే నాకు నిజమైనటువంటి సమాధానము దొరకదు అను నిశ్చయతకు వచ్చియున్నాను. నా యొక్క సర్టిఫికేట్లను అన్నింటినీ తీసి చింపివేసి, వాటిని విసిరివేసియున్నాను. అప్పుడు నా యొక్క హృదయములో నిజమైనటువంటి సమాధానము కలిగియున్నది. ఆ సమయమునందు నేను ఎవరి దగ్గర దీనిని గూర్చి ఆలోచించలేదు.

### పరిచర్య యొక్క ప్రారంభము:

ప్రభువు యొక్క సేవకు నన్ను నేను అప్పగించుకొనినపుడు, నేను పరిచర్య ఎలా చేయవలెను, పరిచర్య కొరకు ఎక్కడకు వెళ్ళవలెను. అని తెలియకుండా ఉన్నాను. అప్పుడు నాకు 28 సం॥ల వయస్సు ఉన్నది, నాకు పరిశుద్ధ గ్రంథములో

ఏ పుస్తకము ఏ చోటన ఉన్నది అనియు, ఆ పుస్తకము పాత నిబంధనలో ఉన్నదా లేక క్రొత్త నిబంధనలో ఉన్నదా అనియు తెలియదు.

నేను "ప్రభువా, మీరు నన్ను మీ పరిచర్య కొరకు పిలిచియున్నారు, నేనును నన్ను మీ యొక్క పరిచర్యకు అప్పగించుకొనియున్నాను. కాని మీ యొక్క పరిశుద్ధ గ్రంథమును గూర్చిన జ్ఞానము నాకు లేదు. ప్రభువా, నేను పిరికివానిగా ఉన్నాను. మంచి ప్రతిభావంతముగా మీ యొక్క పరిశుద్ధ గ్రంథము గూర్చి ప్రజలకు బోధించుట నాకు తెలియనివాడిగా ఉన్నాను" అని ప్రభువు వద్ద ప్రార్థిస్తూ ఉన్నాను.

అప్పుడు ఒక దినమున, "1 కొరింధీ 2:1–5 చదువుము" అని ఒక మెల్లని స్వరము నాకు వినబడింది.

1 కొరింధీ 2:1–5

*"సహోదరులారా, నేను మీ యొద్దకు వచ్చినప్పుడు వాక్చాతుర్యముతో గాని, జ్ఞానాతిశయముతో గాని, దేవుని మర్మమును మీకు ప్రకటించుచు వచ్చినవాడను కాను. నేను యేసు క్రీస్తును అనగా సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప, మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని. మరియు బలహీనతతోను భయముతోను ఎంతో వణకుతోను మీ యొద్ద నుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసుకొని యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని."* ఆమేన్!

ఒక దినమున రాత్రి సమయమందు నేను పనిచేస్తున్నటువంటి హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ సంస్థలో నుండి రాజీనామా చేయుటకు, నా యొక్క రాజీనామా ఉత్తరమును వ్రాసి పడుకొనుటకు వెళ్ళియున్నాను. కాని నా గది యందు వెలుతురుగా ఉన్నది. నేను లైటును ఆపలేదని అనుకుని కన్నులు తెరచి చూచాను. కాని గది చీకటిగా ఉన్నది. మరలా కన్నులు మూసుకొనియున్నాను,


అదే వెలుగు నా గది యందు మరలా ఉన్నది. నా నడినెత్తి నుండి అరికాలి వరకు వేడిగా ఉండుటను గమనించియున్నాను. అది నాకు ఒక క్రొత్త అనుభవముగా ఉన్నది.

ప్రభువు యొక్క సేవకును, ఆయన యొక్క సువార్తను జనులకు బోధించుటకును నా యొక్క పనికి రాజీనామా చేయుచున్నాను. అనే కారణమును ఆ రాజీనామా ఉత్తరమందు వ్రాసియున్నాను. నా పై అధికారులు నా ఉత్తరమును చదివి గేలి చేసియున్నారు. నా స్నేహితుడు ఒకరు “నీవు నీ యొక్క జీవితమును పాడుచేసుకొంటున్నావు” అని చెప్పియున్నారు. కాని, నేను బాధపడలేదు.

1962 వ సం॥ము డిసెంబరు 23వ తేదీన నేను పరిశుద్ధాత్మను పొందుకొనియున్నాను. తరువాత దినము 24 వ తేదీన, నేను కె.జి.ఎఫ్ నగర్ నందు ఉండేటటువంటి నా తల్లిదండ్రులు ఇంటికి క్రిస్మస్ పండుగ జరుపుకొనుటకు వెళ్ళియున్నాను. అప్పుడు మా పెద్ద అక్క డా॥సుశీల గారు వచ్చియున్నారు. 25 వ తేదీన, క్రిస్మస్ ఉదయము మేము ఆలయమునకు వెళ్ళి వచ్చాము. సాయంత్రము నా తల్లి దండ్రులు మా అక్కను మార్కెట్‌కు తీసుకుని వెళ్ళాలని అనుకొనియున్నారు, మా అక్క నన్ను కూడా వారితో రమ్మని చెప్పింది. మేము ఒక హోటల్‌కు కాఫీ త్రాగుటకు వెళ్ళియున్నాము.

అప్పటి వరకు నేను పరిశుద్ధాత్మను పొందిన అనుభవమును, ప్రభువు యొక్క సేవకు వెళ్ళుటకు నిర్ణయించుకొని నా ఉద్యోగమునకు రాజీనామా చేసిన విషయమును వారికి చెప్పలేదు. మేము కాఫీ త్రాగుతున్నప్పుడు, ఏదో నా హృదయమును ఆవరించినది. ఆ కార్యములన్నింటినీ నా తల్లిదండ్రులకు, అక్కకు చెప్పవలెనని అనుకున్నాను. కాని నాకు భయముగా ఉన్నందువలన, వారితో దానిని చెప్పుటకు నేను సంశయించాను, ఆ విధముగా నేను వారితో దానిని చెప్పినా, వారు దానిని అంగీకరించరు. దానిని తట్టుకోలేరు. అని అనుకున్నాను. నేను ఆ కార్యములను వారికి చెప్పకుండా సంశయిస్తున్నప్పుడు, నా కన్నులు

మనకబారినవి. నేను ఏమి చేయాలి అని నాకు అర్ధము కాలేదు. ఒక విధమైనటువంటి భయము నన్ను ఆవరించినది. ఆ యొక్క సమయములో నేను ఆ విషయమును ఒక కాగితముపై వ్రాయుటకు నా యొక్క కోటు జేబును వెతికాను, ఆ సమయంలో సహో॥లహరీ గారు నన్ను ఆ యొక్క కూటమునకు పిలుస్తూ పంపిన ఒక పోస్టు కార్డు ఉన్నది. దానిలో "నేను సువార్తికునిగా చేయబడ్డాను" అని వ్రాసియున్నాను.




నేను సువార్తికునిగా చేయబడ్డాను అని వ్రాయబడిన కార్డు

తరువాత, నేను నాలో ధైర్యమును తెచ్చుకుని, బెంగుళూరులో సహో॥లహరీ గారు క్రైస్తవ కూటమును నడిపించియున్నారు. నేను దానికి హాజరయ్యి, ఆ కూటములో పరిశుద్ధాత్మను పొందుకొనియున్నాను. నన్ను నేను పరిశుద్ధాత్మకు అప్పగించుకుని, నా యొక్క సర్టిఫికెట్లు అన్నింటినీ చింపి, విసిరివేసియున్నాను, అని జరిగినదానంతటినీ వారితో చెప్పియున్నాను. అప్పుడు మా తల్లిదండ్రులును, మా అక్కయు ఆ యొక్క హెూటల్ లోనే, ఏడ్వడము ఆరంభించియున్నారు మేము మార్కెట్‌కు కూడా వెళ్ళకుండా ఇంటికి వచ్చియున్నాము. ఇంటికి వచ్చిన తరువాత కూడా ఏడుస్తూ ఉన్నారు. క్రిస్మస్ భోజనమును కూడా ఎవరూ తినలేదు. ప్రతి ఒక్కరూ కూడా నాకు బుద్ధి చెప్పుటకు ఆరంభించియున్నారు. నా యొక్క తండ్రి

నాతో, "నీ యొక్క పనికి రాజీనామా చేయకుండా, ప్రభువు యొక్క సేవకు వెళ్ళు. నీ రాబడిని ఇంటికి ఇవ్వకుండా సేవ కొరకు నీ యొద్దనే ఉంచుకో." అని చెప్పియున్నారు.

నా తండ్రిగారు నా యొక్క చేతులను పట్టుకుని ఎంతో దు:ఖించియున్నారు, ఆయన యొక్క కన్నీళ్ళు ఆయన కన్నుల నుండి, నా చేతులపై పడి, క్రిందకు కారినవి. కాని ప్రభువు యొక్క పిలుపును నా హృదయములో నిశ్చయముగాను, ఖచ్చితముగాను ఉండుట వలన ఏదియు నా యొక్క మనస్సును మార్చలేకపోయింది. నా యొక్క నిర్ణయము వలన నేనునూ ఏడ్చుటకు ఆరంభించియున్నాను.

ప్రభువు నన్ను ఆయన యొక్క సేవకు పిలుచుటకు ముందు, నేను బెంగుళూరులో కొంచెం కాలము పని చేసి తరువాత వెస్ట్ జర్మనీకి వెళ్ళి, అక్కడ ఉద్యోగం చేస్తూ, నిరంతరముగా అక్కడే ఉండవలెనని తీర్మానించుకొనియున్నాను. ఆ యొక్క సమయంలో వెస్ట్ జర్మనీలో మెకానికల్ ఇంజినీరింగ్ కు అధికమైనటువంటి అవకాశాలు ఉన్నవి. ఆ విధమయినటువంటి సమయంలో, ప్రభువు నన్ను ఆయన యొక్క సేవకు పిలిచియున్నారు. తరువాత నేను నా యొక్క రాజీనామా పత్రమనును తీసుకొనుటకు బెంగుళూరు వెళ్ళియున్నాను.

నేను నా యొక్క ఉద్యోగము నుండి విశ్రాంతి తీసుకొనుటకు ముందుగా నేను (క్రిస్మస్) సెలవులను పూర్తి చేయవలసినదిగా ఉన్నది.

నేను సెలవులలో సహో॥లహరి గారిని కలుసుకుని ఆయన వద్ద బాప్తిస్మమును తీసుకునియున్నాను. ఆయన తిరునెల్వేలీకు వెళ్ళి అక్కడ మనుజోతి ఆశ్రమమును ఆరంభించవలెననియున్నాను. ఆయన ఆయనతో నన్ను కూడా తిరునెల్వేలీకు తీసుకునివెళ్ళియున్నారు. 1963 వ సం॥ము; ఫిబ్రవరి 12 న అక్కడ ఒక కొలనులో "ప్రభువైన యేసు క్రీస్తు నామములో" నాకు బాప్తిస్మము ఇచ్చియున్నారు.

ఆ యొక్క ఆశ్రమము, ముక్కూడల్ అనేటటువంటి స్థలం నుండి 12 కి॥మీ దూరమును, తిరునెల్వేలీ నుండి 20 కి॥మీ॥ దూరములోను ఉన్నది. ఆ యొక్క

స్థలము అడవి ప్రాంతముగాను తాడి చెట్లతో నిండిన అరణ్యముగాను ఉన్నది. అక్కడ అనేక గ్రామాలలో, సువార్తను ఎరుగనివారు  ఉన్నారు. మేము  అక్కడ కొన్ని దినములు పరిచర్య చేసియున్నాము. తరువాత సహో॥లహరీగారు, నేను చెన్నైకు వచ్చియున్నాము. అక్కడి నుండి నేను బెంగుళూరుకు వెళ్ళి, నా ఉద్యోగము నుండి నేను విశ్రాంతి పొందుకుని, నా యొక్క వస్తువులన్నిటినీ తీసుకెళ్ళి, కె.జి.ఎఫ్ నగర్‌లో ఉన్నటువంటి, నా యొక్క తల్లిదండ్రుల ఇంటిలో పెట్టియున్నాను. తరువాత ఒక వారములో తిరునెల్వేలీకు వెళ్ళవలెననియున్నాను.

నేను రక్షణ పొందిన తరువాత, ప్రభువు యొద్ద ప్రార్థించే సమయములో నేను రక్షణ పొందుటకు ముందు చిన్న వయస్సులో చేసినటువంటి చిన్న తప్పులు నా కనుల ముందుకు వచ్చేవి. నా తప్పులకు ప్రభువు వద్ద మన్నింపును కోరియున్నాను.

మొదటిగా నేను చిన్నవాడిగా ఉన్నటువంటి సమయములో మా ఇంటి వద్దనే ఒక దుకాణము ఉండేది. అక్కడ కొన్ని బహుమతి వస్తువులు (లాటరీ) పెట్టబడి ఉండేవి.  ప్రతి బహుమతి వస్తువుకు వేరువేరుగా నంబర్లు వ్రాయబడి ఉండేవి. దగ్గరలోనే ఒక చిన్న పేపరులో ఆ యొక్క బహుమతి వస్తువుల నెంబర్లు వ్రాయబడి మడత వేయబడి ఉంటాయి. మనము వెళ్ళి మడత వేయబడిన పేపర్లలో ఏదయినా తీసుకొనవలెను. దానిలో వ్రాయబడినటువంటి సంఖ్యయు,  బహుమతి వస్తువు సంఖ్యయు ఒకటిగా ఉన్నట్లయితే ఆ యొక్క బహుమతి వస్తువును మనకు ఇచ్చేవారు. ఆ సమయములో నాకు ఒక నోటుపుస్తకము అవసరముగా ఉన్నది. నేను ఆ యొక్క నోటు పుస్తకమునకు సంబంధించిన సంఖ్యను చూసియున్నాను, అదే నెంబరును ఒక చిన్న పేపరులో వ్రాసుకొని ఆ యొక్క దుకాణానికి వెళ్ళి, డబ్బును ఇచ్చి, ఒక పేపరును తీసుకున్నాను, అప్పుడు నేను, అప్పటికే నేను వ్రాసియున్నటువంటి చిన్న పేపరును వారి దగ్గర విడదీసి  చూపించి, ఆ నోటు పుస్తకమును బహుమతిగా పొందుకొనియున్నాను.

ఈ సమయములో నేను రక్షణ పొందిన తర్వాత, నేను చేసినటువంటి

తప్పును గూర్చి ఆ దుకాణమునకు వెళ్ళి, వారి వద్ద నేను చిన్న వయస్సులో చేసినటువంటి నా పొరపాటును చెప్పి, దాని కొరకు డబ్బును ఇచ్చియున్నాను.

నేను ఇంటర్మీడియట్ చదివే సమయము నందు ప్రతి రోజూ కె.జి.ఫ్ నగర్ నుండి కోలార్‌కు రైలు ద్వారా వెళ్ళి వచ్చేవాడిని. సీజనల్ టిక్కెట్ ముగించబడిన తరువాత ఒక సారి నేను టిక్కెట్ తీసుకోకుండా రైలులో ప్రయాణించియున్నాను. నేను రక్షణ పొందిన తరువాత పరిశుద్ధాత్మ నేను చేసిన పొరపాటును నాకు చూపించియున్నారు. నేను రైల్వే జనరల్ మేనేజర్ గారికి ఒక ఉత్తరమును వ్రాసియున్నాను.

ఆ యొక్క ఉత్తరములో "నేను ఒక క్రైస్తవుడను; నేను ఇంటర్మీడియట్ చదివే సమయము నందు, టిక్కెట్ లేకుండానే రైలులో ప్రయాణము చేసినటువంటి తప్పును, నేను రక్షింపబడి ఈ సమయము నందు ప్రభువునకు పరిచర్య చేయుచున్నాను, ఆ యొక్క పొరపాటు కొరకు మిమ్మల్ని మన్నింపును కోరుకొనుచున్నాను. మరియు రైలు టిక్కెట్ యొక్క డబ్బును కూడా మనీ ఆర్డర్ ద్వారా పంపియున్నాను" అని వ్రాసియున్నాను. తరువాత రైల్వే జనరల్ మేనేజర్ నాకు కృతజ్ఞతలు తెలిపి, నన్ను పొగుడుచూ ఒక ఉత్తరమును వ్రాసియున్నారు.

నేను రక్షింపబడుటకు ముందు సెంటు, ఫేస్ పౌడరు మరియు క్రీమ్ మొదలైనటువంటి సువాసన వస్తువులను ఉపయోగిస్తూ ఉండేవాడను. రక్షింపబడిన తరువాత, వాటిని నేను చెత్తకుప్పలోనికి విసిరివేసియున్నాను. ఆ సమయములో నా వద్ద అనేకమైన టైలు, వస్త్రములు, టోపీలు మరియు ఇతర వస్తువులు మొదలయినటువంటివాటిని ఇతరులకు ఇచ్చివేసియున్నాను.

నేను హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్... (HAL, Bangalore) బెంగుళూరు నందు పని చేస్తూ ఉన్న సమయములో, నాతో పాటుగా ఇంజినీరింగ్ చదివినటువంటి ఒక స్నేహితుడు అక్కడ పని చేస్తూ ఉన్నారు. ఒక దినమున నా స్నేహితుడు నన్ను చూసి తన ముఖమును వేరే వైపునకు త్రిప్పుకుని వెళ్ళిపోయి ఉన్నాడు, కొన్ని దినముల తరువాత ఆ స్నేహితుడు నన్ను చూసి నా వైపుగా

వచ్చియున్నాడు, వెంటనే నేను, నా యొక్క ముఖమును వేరే వైపునకు త్రిప్పుకుని వెళ్ళిపోయాను. నేను రక్షింపచబడిన తరువాత నా యొక్క పొరపాటును గ్రహించి నా యొక్క స్నేహితునికి ఉత్తరమును వ్రాసియున్నాను.

ఆ యొక్క ఉత్తరములో, " నేను రక్షణను పొందుకొని ఇప్పుడు ప్రభువు యొక్క పరిచర్య చేయుచున్నాను అనియు, ఉద్యోగము చేసేటటువంటి సమయంలో జరిగినటువంటి ఆ యొక్క చేదయినటువంటి కార్యముల గూర్చియు, ఆ యొక్క పొరపాటును గూర్చి మన్నింపును అడిగి" వ్రాసియున్నాను.

ఈ విధముగా నేను చేసినటువంటి పొరపాట్లను గూర్చి బాధపడి, దేవుని ఎదుట, మనుషుల ఎదుట సరిచేసుకొనిన వెంటనే ఒక నిజమయినటువంటి సమాధానము నా యొక్క హృదయములో వచ్చినదానిని నేను గ్రహించియున్నాను.

1954–1957 సం॥ల మధ్యలో నేను బెంగుళూరు, కళాశాలలో బి.ఎస్.సి చదువుచున్నప్పుడు, సి.ఎస్.ఐ సంఘమునకు వెళుతూ ఉండేవాడను. అప్పుడు నాకు డయోసిస్ ద్వారా పుస్తకములు కొనుక్కొనుటకు బుక్ మనీ వంద రూపాయలు ప్రతి సం॥మునకు ఇచ్చేవారు. తరువాత ఉద్యోగమునకు వెళ్ళు సమయము నందు ఆ డబ్బును తిరిగి చెల్లించవలెను అన్నారు. సాధారణముగా ఎవరూ తిరిగి ఇవ్వరు.

1963 వ సం॥ము జనవరిలో నేను ప్రార్థిస్తూ ఉన్న సమయము నందు ఈ యొక్క సంభవము నా కన్నులకు ముందు ఒక దృశ్యము వలె వచ్చియున్నది. నేను ప్రార్ధనను కొనసాగించలేకపోయాను. ఆ కార్యము నాకును, దేవునికి మధ్య ఒక ఆటంకము వలె ఉన్నది. నేను ఆ యొక్క డబ్బును తిరిగి ఇవ్వవలెను అని ప్రభువు నా యొక్క ఆలోచనకు తీసుకుని వచ్చియున్నారు.

ఆ సమయము నందు నా యొద్ద డబ్బు లేదు. ఆ సమయము నందు నా అన్నయ్య నాకు ఒక క్రొత్త వాట్చీను కొని ఇచ్చియున్నారు. నేను ఆ యొక్క వాట్చీను నా స్నేహితునికి ఇచ్చి, అమ్మి డబ్బును ఇవ్వమని చెప్పియున్నాను, కాని ఆ యొక్క డబ్బు సరిపడకపోవుట వలన, నేను ఒక క్రొత్త సైకిలును నా వద్ద కొనియుంచుకొనియున్నాను. దానిని కూడా అమ్మి ఆ డబ్బును తీసుకొని బెంగుళూరు

బిషప్పును కలుసుకొనడానికి వెళ్ళియున్నాను. ఆయన ఒక అమెరికన్. ఆయన పేరు సర్జెంట్. ఆయనకు సెక్రటరీగా ఒక అయ్యర్ ఉన్నారు.

నేను సెక్రటరీ వద్ద "నేను బిషప్పును కలుసుకోవాలి" అని చెప్పియున్నాను.

సెక్రటరీ "మీరు దేని కొరకు బిషప్పును కలవాలి" అని అన్నారు.

సెక్రటరీతో "నేను 1954-57 సం॥లో కళాశాలలో బి.ఎస్.సి చదివే సమయము నందు డయోసిస్ ద్వారా నాకు పుస్తకములు కొనుక్కొనుటకు డబ్బులు ఇచ్చియున్నారు, నేను హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్‌లో పని చేస్తూ ఉన్నాను, ప్రభువు నన్ను ఆయన యొక్క సేవకు పిలిచియున్నారు, నేను నా యొక్క ఉద్యోగమునకు రాజీనామా చేసి, ఇప్పుడు ఆయన యొక్క సేవ కొరకు వెళ్ళవలెననియున్నాను. కాబట్టి ముందు నేను డయోసిస్ సహాయము ద్వారా పొందినటువంటి డబ్బును కట్టకపోవుట వలన, ఇప్పుడు దానిని తిరిగి కట్టవలెనని వచ్చియున్నాను." అన్నాను.

సెక్రటరీ సంతోషపడి వెంటనే బిషప్పు గారితో దీన్ని చెప్పియున్నారు. బిషప్పుగారు కూడా నన్ను కలిసికొని, నాతో చేయి కలిపి ఈ యొక్క డయోసిస్ చరిత్ర లోనే ఎవరూ కూడా తాము తీసుకున్నటువంటి పుస్తకముల కొరకు ఇచ్చియున్నటువంటి సహాయము యొక్క డబ్బును తిరిగి ఇచ్చినదే లేదు, మీరు మాత్రమే మెదటిసారిగా డబ్బును తిరిగి ఇచ్చియున్నారు" అని ఎంతో సంతోషముతో నన్ను ప్రశంసించారు.

నేను బిషప్పుగారితో, "ఇప్పుడు, నేను ప్రభువు యొక్క సేవను చేయుటకు వెళ్ళవలసియున్నాను" అన్నాను. వెంటనే బిషప్పుగారు ఇటువంటి మనుషులే మాకు కూడా అవసరము, కాబట్టి, నీకు బైబిల్ థియాలజీ కళాశాలలో చదివేటటువంటి ఏర్పాటు చేస్తాను" అన్నారు.

అప్పుడు నేను "లేదు ప్రభువు నన్ను సేవకు పిలిచినందువలన, నేను సేవకు వెళ్ళుచున్నాను" అని చెప్పాను. తరువాత నా హృదయములో సమాధానమును పొందుకొనియున్నాను.

**పరిచర్య యొక్క మొదటి అనుభవము:**

నా జీవితమును దేవునికి అప్పగించిన సమయమునందు దేవునితో, "నా పరిచర్య యొక్క అవసరతల కొరకు నేను ఎవరి వద్ద డబ్బు అడగను" అని చెప్పియున్నాను. తిరునెల్వేలీకు వెళ్ళుటకు సిద్ధపడియున్నాను. నా యొక్క జీతములో మిగిలిన 18 రూపాయలు మాత్రమే ఉన్నవి. నా బస్సు ఛార్జీకి ఇంకా 20 రూపాయలు అవసరమైయున్నవి.

నా యొక్క అవసరతను, నా తల్లిదండ్రుల వద్ద కాని, లేదా నా స్నేహితుల వద్ద కాని అడగను, మీరే నాకు సహాయము చేయవలెను." అని ప్రభువు వద్ద ప్రార్థించియున్నాను. ఆ సమయము నందు సాతాను నా యొక్క ఆలోచనలలో "ఎవరి వద్ద డబ్బును అడగకుండా ఏ విధంగా నీవు డబ్బును పొందుకొనెదవు" అను సందేహమును నాలో కలిగించియున్నాడు. ఆ సమయము నందు నేను "నా నామమున మీరు దేనిని అడిగినా నేను మీకు అనుగ్రహించెదను." అను పరిశుద్ధ గ్రంథములో ఉన్నటువంటి వాగ్ధానమును అనేక సార్లు నా హృదయము నందు చెప్పుకుంటూ ఉన్నాను.

ఒక దినమున సాయంత్రము కె.జి.ఎఫ్ నగర్‌లో గోల్కొండ అను స్థలములో ఒక చిన్న గుట్ట యొద్దకు వెళ్ళి ప్రభువు యొద్ద ప్రార్థన చేసి, తరువాత ప్రభువా! మీరు నాకు 20 రూ॥లు ఇచ్చినందుకు మీకు స్తోత్రం" అని ప్రభువుకు స్తోత్రము చేసి ఇంటికి వచ్చియున్నాను. తరువాత దినమున మరలా అదే చోటుకు వెళ్ళి, ప్రభువా! మీరు నాకు 20 రూ॥లు ఇచ్చుటను బట్టి మీకు స్తోత్రములు." అని ప్రార్థించి, ఆ యొక్క గుట్ట మీద నుండి క్రిందకు దిగి వచ్చి, రాబర్ట్సన్ పేటకు వెళ్ళేటటువంటి రోడ్డులో నడిచి వెళ్ళుచున్నాను, అప్పుడు ఎదురుగా సైకిల్ పై వచ్చిన సహో॥ శ్రీ పాల్‌రాజ్ అనే ఆయన ఒక కార్యాలయములో పనిచేసున్నారు.

ఆయన నా వద్దకు వచ్చి, "అన్నా! మీరు తిరునెల్వేలీకు ఎప్పుడు వెళ్ళుచున్నారు?" అని అడిగారు. నేను "రెండు రోజులలో వెళ్తాను" అని చెప్పియున్నాను. వెంటనే ఆయన తన యొక్క జేబులో నుండి రెండు పది

రూపాయల నోట్లను తీసి నాకు ఇచ్చి, “ఇది మీ యొక్క ప్రయాణము కొరకు ఉంచుకొనండి” అన్నారు. ఆ యొక్క సంభవము నాకు చాలా ఆశ్చర్యముగా ఉన్నది. కాబట్టి ఇది నా యొక్క పరిచర్యలో మొదటి అనుభవముగాను, నా యొక్క విశ్వాస జీవితము యొక్క ఆరంభము గాను ఉన్నది. ప్రభువునకు మహిమయు ఆయన యొక్క విఫలమవ్వని వాగ్ధానమును బట్టి ఆయనకు స్తోత్రము.

**అరణ్యములో సేవ చేసినటువంటి దినములు:**

నా తల్లిదండ్రులు, మిగతా వారు నేను సేవకు వెళ్ళు సమయము నందు చాలా ఏడ్చియున్నారు. నేను కూడా సేవకు వెళ్ళకుండా ఉండలేను అని జ్ఞాపకము చేసుకుని ఏడ్చియున్నాను.



తిరునెల్వేలీ అరణ్యము

నేను తిరునెల్వేలీలో సేవ చేయునటువంటి స్థలము చాలా ప్రత్యేకముగా ఉండేది. మొత్తము అరణ్యము, తాడి చెట్లుగా ఉన్నది. ఆ అరణ్యములో ఒక చిన్న గది ఉండేది. ఆ యొక్క గదిలో ఉన్న కిటికీకు ఊసలు లేవు, తలుపులు కూడా ఉండేవి కావు. క్రింద అంతా ఇసుక పరచబడి ఉన్నది. ఒక గడ్డితో చేయబడినటువంటి చాపను పడుకొనుటకు ఉపయోగించేవారము. ఆ అరణ్యములో అనేకమైన దెయ్యములు తిరుగుతూ ఉండేవి, జన సంచారము లేనటువంటి ఒక అరణ్యము వంటి స్థలము అది. కొన్ని సమయాల్లో దెయ్యములు ఇంటి పైన

కూర్చుని, భయంకరమైనటువంటి శబ్ధములు చేస్తూ, అరుస్తూ ఉండేవి. ఇంటి పైన పరిగెడుతూ ఉండేవి. అక్కడ కరెంటు కూడా ఏమీ లేదు, చాలా చీకటిగా ఉంటుంది. ఈ విధమైనటువంటి పరిస్థితులలో ఒక సం॥ము కాలము నేను అక్కడ పరిచర్య చేస్తూ ఉన్నాను. పదిహేను రోజులకు పైగా భోజనము లేకుండా కేవలము తేగలు మాత్రము తిని పరిచర్య చేసేవాడిని.

తిరనెల్వేలీ నందు సేవ చేసే సమయములో ప్రక్క గ్రామములో పోస్టాఫీసు ఉండేది. అక్కడ మా కొరకు వచ్చినటువంటి ఉత్తరములను చింపి పడేసేవారు. సహో॥లహరీ గారు నెలకు ఒకసారి మనీ ఆర్డరు ద్వారా డబ్బును పంపేవారు. ఆ యొక్క డబ్బును కూడా తిరిగి పంపివేసేవారు. ఆ డబ్బును మేము తీసుకుంటేనే మాకు ఆహారము కొరకు కావలసిన సరుకులు కొనగలము. కాని పోస్టాఫీసు వారు ఆ డబ్బును తిరిగి పంపేయుట వలన తినుటకు ఆహారము ఏమీ ఉండేది కాదు. ఆ స్థలము కేవలము తాడి చెట్లు మాత్రము ఉండేటటువంటి స్థలముగా ఉన్నది. పదిహేను రోజులకు పైగా కేవలము కాల్చినటువంటి తేగలను మాత్రము తింటూ సేవ చేశాను.

నేను ఒక సారి తిరనెల్వేలీలో ఉన్నటువంటి ఆశ్రమమునకు వెళ్ళుటకు ముక్కూడల్ అనేటటువంటి స్థలములో దిగి అక్కడి నుండి కొన్ని కిలోమీటర్లు దూరము నడుచుకుంటూ వెళ్ళవలసినదిగా ఉన్నది. ఆ మార్గములో ఎటువంటి గ్రామములు లేవు. ఆ విధమైనటువంటి తాటి చెట్ల అరణ్యములో నడుచుకుంటూ వెళ్ళే సమయము నందు, ఒక స్థలములో బాగా దాహము వేసినది. మంచినీరు ఎక్కడా లేవు. కొంచెము దూరములో ఒక దిబ్బ ఉన్నది. దానిపైన ఎక్కి చూసినప్పుడు, కొన్ని రోజుల క్రితం కురిసినటువంటి వర్షపు నీరు కొంచెము అక్కడ నిలిచియున్నవి. ఆ నీరు పచ్చని రంగులో బాగా నాచు పట్టి ఉన్నవి. ఆ నీటిలో దోమలు అధికముగా ఉన్నవి. ఆ దోమలను తోలివేసి ఆ నీటిని చేతితో ఆడించి, ఆ నీటిని త్రాగి, ప్రభువుకు స్తోత్రము చెప్పి మరలా నడచి ఆశ్రమానికి వెళ్ళాను.

నేను పరిచర్య ఆరంభములో సువార్తను గ్రామములలోను, వీధులలోను,

మందిరములలోను ప్రసంగించుటకు సైకిలుపై వెళ్ళేవాడను. అప్పుడు ప్రజలు అనేకచోట్ల వీధులలో కూర్చొని ఉండేవారు. నేను అక్కడ సువార్తను ప్రసంగించాలి అను కోరికను కలిగియుండేవాడను. కాని నాకు ఆ దినములలో ఎవరి దగ్గరా అధికముగా మాట్లాడే అలవాటు లేనందువలన సిగ్గు పడేవాడను. అటువంటి స్థలములో నా సైకిలును నిలుపకుండా కొంచెము దూరము వెళ్ళిపోయేవాడను. కాని నా యొక్క హృదయములో అటువంటి స్థలములో సువార్తను బోధించవలెను అనే కోరిక ఉండేది. నేను ప్రభువుకు ప్రార్థన చేసి, కొంత సమయము నన్ను నేనే ధృడపరచుకొని, మరలా అక్కడకు వెళ్ళి, సైకిలును నిలబెట్టి, పరిశుద్ధ గ్రంధమును చేతితో పట్టుకొని ప్రసంగము చేసేవాడను. ఈ విధముగా ప్రభువు నన్ను ఆయన యొక్క సేవలో వర్ధిల్లచేశారు.



చిత్తూరులో అనేక గ్రామాలకు సైకిలుపై వెళ్ళి సువార్త ప్రకటించబడని గ్రామాలకు వెళ్ళి పరిచర్య చేశాను. అనేక రోజులు రాత్రి పగలుగా గ్రామాలకు వెళ్ళి సేవ చేసేవాడిని. ఈ విధమైనటువంటి సమయములో పారబళ్ళి అనేటటువంటి గ్రామములో రక్షింపబడిన వారికి బాప్తిస్మము ఇచ్చియున్నాను. వారిని తీసుకొని ఒక సంఘమును రూపొందించాను. వారములో ఒక దినమున సాయంత్రము అక్కడకు వెళ్ళి కూటమును నిర్వహించేవాడను. నేను అధికముగా గ్రామములలో సేవ చేసియున్నాను. అనేక దినములు తినుటకు ఆహారం లేకున్నా, సైకిలుపై వెళ్ళి సేవ చేసియున్నాను. పారబళ్ళి అనేటటువంటి గ్రామమునకు వెళ్ళి సందేశమును ఇచ్చి, సందేశము ఇవ్వలేనటువంటి విధముగా బలహీనుడుగా అయ్యేవాడను.

వారమునకు ఒక దినము ఉపవాసము ఉండి, ప్రభువు యొక్క సముఖము నందు వేచియుండేవాడను. అప్పటికే ఆహారము లేకుండా పస్తు ఉండేవాడను. అటువంటి పరిస్థితిలో కూడా ఉపవాసము ఉండేవాడను. ఉపవాసము ముగించినప్పటికీ కూడా తినుటకు ఏమియు ఉండేది కాదు. కొన్ని సమయములలో కొంచెము అటుకులు తీసుకుని దాని మీద నీళ్ళు చిలకరించి, పెట్టి, ఉపవాసము ముగిసిన తరువాత ఆ అటుకులు తినేవాడిని. ఈ విధముగా చాలా కఠినమయినటువంటి స్థితిలో ఉండేవాడను.

పరిచర్య యొక్క ఆరంభ సమయములో నేను తిరునెల్వేలీలో ఉండి అరణ్యములో కొన్ని సం॥లుగా పరిచర్య చేసి వచ్చాను. దాని యొక్క భావము నాకు అప్పుడు అర్ధము కాకుండా ఉన్నది. తరువాత క్రీస్తు బ్రెన్‌హామ యొక్క సందేశమును చదివినపుడు, యేసు క్రీస్తు యొక్క రాకడకు ముందు దూతగా వచ్చినటువంటి బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యము నుండి వచ్చారు, అదే విధముగా క్రీస్తు యొక్క రెండవ రాకడకు ముందు దూతయు, ఆ సందేశమును అరణ్యము నుండే రావలెను అని క్రీస్తు బ్రెన్‌హామ చెప్పియున్నారు. ఆ యొక్క వాక్యము నెరవేర్పుగా నేను తిరునెల్వేలీలో అరణ్యములో ఉన్నటువంటి ఆశ్రమములో ఉండి అనేక సం॥లు సేవ చేయుటకు ప్రభువు నన్ను నడిపించియున్నారు అను విషయమును ఇప్పుడు తెలుసుకొని ప్రభువును స్తుతించుచున్నాను. దేవుని యొక్క వాక్యము నిశ్చయముగా నెరవేరవలసినదిగా ఉన్నది.

యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాక మునుపు నేను ప్రవక్తయగు ఏలియాను మీ యొద్దకు పంపుదును.

నేను వచ్చి దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయమును పిల్లల తట్టును పిల్లల హృదయమును తండ్రుల తట్టును త్రిప్పును.

–మలాకి 4:5,6

ఈ వచనములలో రెండు సేవలు దాగియున్నవి. ఇప్పుడు ఈ వచనములలో రెండు సేవలు ఉన్నవని అనేకులకు తెలియదు. దీనిలో మొదటిగా బాప్తిస్మమిచ్చు

యోహానే ఏలియా యొక్క బలము తోను, ఆత్మతోను అరణ్యము నుండి వచ్చి, పితరుల యొక్క హృదయమును పిల్లల తట్టు త్రిప్పి, ప్రజలను యేసు క్రీస్తు వైపు ఆయన నడిపించెను. పిల్లల యొక్క హృదయమును పితరుల వైపు త్రిప్పునటువంటి సేవ బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్యలో నెరవేరలేదు. ఆ సేవయే ఈ చివరి దినములలో జరుగవలసినదిగా ఉన్నది. కాబట్టి నా పరిచర్య  సేవ ఆరంభమైనప్పుడు అరణ్యములో  ఆరంభమయింది. అంతా క్రీస్తు బ్రెన్‌హాము యొక్క వాక్యము నెరవేర్పుగా ఉన్నది.

1987 వ సం॥ము నేను క్రీస్తు బ్రెన్‌హామును గురించి “ఇదిగో, పెండ్లి కుమారుడయినటువంటి క్రీస్తు బ్రెన్‌హము అతి త్వరలో రాబోవుచున్నారు.”



இதோ, இவரே அதிசீக்கிரமாய் வரப்போகின்ற மணவாளனாகிய கிறிஸ்துபிரான்ஹாம்

Bro. S. THOMAS.

క్రీస్తు బ్రెన్‌హామును గురించి పత్రికలో ప్రచురించిన సందేశము

అను సందేశమును తమిళ వార్తా పత్రికలో ప్రకటించాము. క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అనియు ఆయనే రాబోయే పెండ్లి కుమారుడు అని వాల్‌పోస్టరును అచ్చు వేసి అంటించియున్నాము.

బాప్తిస్మమిచ్చు యోహాను "ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని యేసు క్రీస్తును ప్రజలకు చూపించినటువంటి విధముగా, "ఇదిగో ఈయనే రాబోవుచున్నటువంటి పెండ్లి కుమారుడు" అని క్రీస్తు బ్రెన్‌హామును ప్రజలకు నేను పరిచయము చేస్తూ ఉన్నాను. దీని మూలముగా మలాకీలో చెప్పబడినటువంటి రెండవ భాగము "పిల్లల యొక్క హృదయమును తండ్రుల తట్టుకు త్రిప్పుతాడు." అని చెప్పబడియున్న పరిచర్య ఇప్పుడు నా ద్వారా నెరవేరియున్నది.

నేను తిరునెల్వేలీలో ఉన్న సమయములో, నా గదిలో ఒక బల్లపైన మ్యాండలిన్ అనేటటువంటి ఒక సంగీత పరికరమును ఒక సహోదరుడు పెట్టి తన ఊరికి వెళ్ళియున్నాడు. ఒక దినమున నేను ఒంటరిగా నా యొక్క గదిలో ప్రార్థిస్తూ ఉన్నాను. అప్పుడు నేను "ప్రభువా నీ యొక్క దూతలు ఇక్కడ నా చుట్టూ ఉంచినందుకు నీకు స్తోత్రములు" అని ప్రార్థించియున్నాను. ఆ సమయములో హఠాత్తుగా ఆ యొక్క బల్లపై ఉన్న మ్యాండలిన్ అనే సంగీత పరికరము నుండి తనకు తానుగా ధ్వనించు ఒక మధురమయినటువంటి సంగీత స్వరమును వచ్చుటను వినియున్నాను. ఆ సమయములో నేను దేవదూతలు అక్కడ ఉన్నదాని గూర్చి ప్రభువుకు స్తోత్రము చెల్లించియున్నాను.

బెంగుళూరులో సహో॥లహరి కన్వెన్షన్ కూటమును నడిపించియున్నారు, ఆ యొక్క కూటములకు నేను వెళ్ళియున్నాను. ఆ కూటమునకు జర్మనీ దేశమునకు చెందినటువంటి సహోదరి గోబెల్ వచ్చియున్నారు. నేను ప్రభువు యొక్క సేవ చేయుటను తెలిసి చాలా సంతోషించియున్నారు. తరువాత నేను బెంగుళూరు నుండి తిరునెల్వేలీకు వచ్చేశాను. ఆ సహోదరి నా చిరునామా తెలియక, ఒక ఉత్తరము వ్రాసి, సహో॥ లహరికి ఇచ్చి, నాకు ఇవ్వమని చెప్పియున్నారు. ఆ

ఉత్తరములో, వారు ప్రవచనము పలికిన దానిని దానిలో వ్రాసియున్నారు. "ప్రభువు సెలవిచ్చునది ఏమనగా **"ఒక సమయము వచ్చును, ఆ సమయములో పూర్తి విశ్వమే నీకు లోబడును"** అని వ్రాసియున్నారు. ఇప్పుడు ఆ యొక్క ప్రవచనము నెరవేర్చబడినది అను దానిని గ్రహించి, ప్రభువును స్తుతించియున్నాను.

1964 వ సం॥లో చిత్తూరు నందు సహో॥లహరి కన్వెన్షన్ కూటమును నడిపించియున్నారు. ఆ కూటమునకు నన్ను కూడా పిలుచుకుని వెళ్ళియున్నారు. ఆ కూటమునకు వెళ్ళు మార్గములో మా యొక్క ఊరు మార్గములోనే వెళ్ళివలసియున్నది. సహో॥లహరి నాతో "మీ ఇంటికి వెళ్ళి, ఒక రోజు ఉండి రండి" అన్నారు. ఆ సమయములో నేను భోజనము లేకుండా చాలా కష్టపడుతూ సేవ చేస్తూ ఉండేవాడను. దాని వలన నేను చాలా బలహీనముగా, సన్నగా ఉన్నాను, నా యొక్క పాంటు 7 అంగుళాలు వరకు వదులుగా ఉన్నది. మా ఇల్లు మెయిన్ రోడ్‌లో ఉన్నది. నా యొక్క తల్లి ఇంటికి బయటే కూర్చుని ఉన్నారు. నేను ఆమెకు దగ్గరగా వెళ్ళు వరకు, ఆమె నన్ను, ఆమె యొక్క కుమారుడు థామస్ అని గుర్తుపట్టలేకపోయారు. నేను ఆమె వద్దకు వెళ్ళి, "అమ్మా ఎలా ఉన్నారు?" అని విచారించిన తరువాత, ఆమె నన్ను గుర్తు పట్టి, నన్ను పట్టుకొని దు:ఖం ఆపుకోలేక ఏడ్చియున్నారు. నన్ను గుర్తుపట్టలేనటువంటి స్థితికి నేను సన్నబడిపోయాను.

సహో॥లహరి గారికి చిత్తూరు లోను మరియు వేలూరు లోను సంఘములు ఉన్నవి. నేను ఆ సంఘములను గమనిస్తూ వచ్చాను. అనేక రకములైనటువంటి ఇబ్బందుల మధ్య నేను పరిచర్య చేస్తూ వచ్చాను. ఆ సమయములో చిత్తూరు నుండి వేలూరుకు బస్సు ఛార్జీలు 80 పైసలు. అనేక సార్లు 80 పైసలు లేక ఎంతో కష్టపడి, వెళ్ళి కూటము జరిపించి, వచ్చే వాడను. చిత్తూరు రీడ్స్‌పెట్టిలో సంఘము జరిపించి వచ్చాను. అక్కడ ఉన్నటువంటి విశ్వాసులు సాధారణమైనటువంటి పేదవారు. వారు నాతో "ఇక్కడ సేవ చేసే వారు కష్టములు తట్టుకోలేక ఒకటి లేదా రెండు వారములు కూడా పరిచర్య చేయలేక వెళ్ళిపోయేవారు.

కాని మీరు అనేక సం။లుగా కష్టముల మధ్య ప్రభువు కొరకు సేవ చేస్తున్నారు. అని అక్కడ ఉన్న విశ్వాసులే సాక్ష్యమును చెప్పియున్నారు.

**వైవాహిక జీవితము:**

నేను ప్రభువు యొక్క సేవకు వచ్చేటపుడు, నాకు 28 సం။లు వయస్సుగా ఉన్నది. నేను ప్రభువు యొక్క సేవకు అప్పగించుకొనినందువలన ప్రభువు నాకు కొన్ని ఆత్మకు సంబంధించిన వరములను ఇచ్చియున్నారు. వ్యాధిగ్రస్తుల కొరకు ప్రార్థించినపుడు వారు స్వస్థత పొందేవారు. ఎవరయినా పరిశుద్ధాత్మను పొందుకొనవలెనని కోరుకొనినప్పుడు, వారి తలపై నా చేయి ఉంచి ప్రార్థించగా, వారు పరిశుద్ధాత్మను పొందుకునేవారు. పరిశుద్ధ గ్రంథములో మనము చూచినట్లయితే, ఫిలిప్పు అను ఆయన సమరయలో సేవ చేయునప్పుడు, ప్రజలకు యేసు క్రీస్తును గూర్చి ప్రసంగిస్తూ, వారికి బాప్తిస్మము ఇచ్చినప్పుడు కూడా వారు పరిశుద్ధాత్మను పొందకుండాయున్నారు. ఆ సమయములో అపోస్తలుడయినటువంటి పేతురును పౌలుయు సమరయకు వెళుతున్నారు. అక్కడ, ప్రజలు బాప్తిస్మము పొందియున్నప్పటికి పరిశుద్ధాత్మను పొందకుండా ఉన్నది చూచి, వారిపైన చేతులను ఉంచిన వెంటనే పరిశాద్ధాత్మను పొందియున్నారు. ఆ విధముగా నన్ను కూడా ప్రభువు అపోస్తలులను పిలిచినటువంటి పిలుపును పిలిచియున్నారు.

ఆ సమయము నందు నేను వివాహము చేసుకొనడమా? చేసుకొనకపోవడమా? అని ఆలోచిస్తున్నాను. సహో။లహరి నాతో “మీరు వివాహము చేసుకొనండి. అప్పుడు మీ యొక్క భార్య మీకు సహాయముగా ఉంటుంది” అన్నారు. ఆ విధమయినటువంటి సమయములో నేను దేవుడు నా యొక్క వివాహము గూర్చి ఎటువంటి చిత్తమును కలిగియున్నారు అని తెలుసుకొనుటకు నేను చిత్తూరులో ఉన్నటువంటి కొండ అడవిలో మూడు దినములు రాత్రి పగలు ఉపవాసముండి ప్రార్థించాను. పగలు కొండ మీద ఉన్న చెట్టు క్రింద పరిశుద్ధ గ్రంథాన్ని చదివి ప్రార్థిస్తూ ఉన్నాను. సాయంత్రము కొండ దిగువన ఉన్న యేటి నీటిలో ముఖము, కాళ్ళు, చేతులు కడుగుకొని, మరలా

కొండ పైకి ఎక్కి, ఒక రాయి పైన పడుకునేవాడను. విష పురుగులు,పాములు నాకు దగ్గరగా వెళ్ళేవి. ఈ విధంగా మూడు దినములు కొండ మీద రాత్రి పగలు మూడు దినములు ఉపవాసం ఉండి ఇంటికి వచ్చాను.

నేను ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే సహోదరి లహరి గారు “దేవుని యొద్ద నుండి పంపబడిన ఒక మనిషి” (A man sent from God) అను ప్రవక్త బ్రెన్‌హామ్ యొక్క పుస్తకము నాకు పంపియున్నారు. నేను ఆ యొక్క పుస్తకములో ప్రవక్త బ్రెన్‌హామ్ యొక్క జీవితములోని అనుభవములను చదివిన సమయములో దేవుడు నాకు ఆ పుస్తకము ద్వారా సమాధానం ఇచ్చారు.

నేను వేలూరు మరియు చిత్తూరులో ఉన్నటువంటి సంఘమును గమనిస్తూ వచ్చాను. నేను వివాహము చేసుకొనుటకు నిశ్చయించుకొనినపుడు, అనేకులు తమ పిల్లలను నాకు ఇచ్చుటకు అనుమతించియున్నారు. డబుల్ గ్రాడ్యుయేట్లు, బ్యాంకులో ఉద్యోగము చేసేటటువంటి అమ్మాయిలు మరియు సివిల్ కాంట్రాక్టరు ఆయన యొక్క కుమార్తెను ఇచ్చి నాకు ఒక స్కూటరు కూడా ఇచ్చునట్లుగా చెప్పియున్నారు. కాని నేను ప్రభువుకు భయపడి, ఆయన కొరకు జీవించునటువంటి అమ్మాయినే వివాహము చేసుకోవాలి అని ఉన్నాను. నేను ప్రభువు యొద్ద, నా యొక్క సేవకు తగినటువంటి అమ్మాయి కావలెను అని, సేవలో ఆకలి, పస్తులు, ఇబ్బందులు నిండినటువంటి కఠినమయిన సేవలో నాతో కూడా ఉంటూ, మీ కొరకే సేవను చేసేటటువంటి అమ్మాయిని ఇవ్వండి అని ప్రార్థిస్తూ వచ్చేవాడను.

నేను వేలూరు నందు ఉన్నటువంటి సంఘమును నడిపించు సమయము నందు సహో॥టి.ఎమ్.జార్జ్ కుటుంబము వారు అక్కడ సంఘమునకు వచ్చియున్నారు. అప్పుడు వారు వారి అమ్మాయి జయశీలిని నాకు వివాహము చేయుటకు సహో॥లహరి వద్ద చెప్పియున్నారు. అప్పుడు సహో॥లహరి మరియు సహో॥సైమన్ డేవిడ్ వారి ఇంటికి వెళ్ళి, నా కొరకు అమ్మాయిని అడిగియున్నారు. ఆ సమయము నందు సహోదరి.జయశీలి ముందుగానే తనను ప్రభువు యొక్క సేవకు అప్పగించుకొనియున్నారు.


మా యొక్క నిశ్చితార్థము 1965 వ సం॥ము అక్టోబరు 2 వ తేదీన వేలూరులో జరిగించుటకు నిశ్చయించుకొనియున్నాము. నేను ప్రభువు యొక్క సేవ కొరకు నా యొక్క తల్లిదండ్రులను, తోడబుట్టిన వారిని విడిచి వచ్చినందువలన వారెవరూ నాకు సహాయము చేయలేదు. ఆ సమయము నందు నాకు కానుకలు గాని దశమ భాగములు గాని ఎవరూ ఇవ్వలేదు. ఈ విధమైనటువంటి పరిస్థితులలో నిశ్చితార్థమునకు డబ్బు లేకుండా నేను కష్టపడుతూ ఉన్నాను. అటువంటి సమయములో నేను సేవకు రావడానికి ముందు హిందుస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ నందు రెండున్నర సం॥లు పని చేసిన సర్వీస్ డబ్బులు పి.ఎఫ్ డబ్బును నాకు పంపియున్నారు. నేను ప్రభువుకు స్తోత్రము చేసి, ఆ డబ్బుతో నా భార్యకు నిశ్చితార్థము కొరకు ఒక చీరను మరియు రిస్ట్ వాచ్చీను తీసుకొని వేలూరులోని ఒక సహోదరునికి ఇచ్చి దాన్ని పంపించియున్నాను.

నిశ్చితార్థము రోజున నేను చిత్తూరు నుండి వేలూరుకు రావడానికి నా దగ్గర బస్ టిక్కెట్ కొనడానికి ఎనభై పైసలు లేక బాధ పడ్డాను. ఆ రోజు పగలంతా డబ్బు కొరకు ఎదురుచూశాను. పోస్ట్ మాన్ ద్వారా మనీ ఆర్డరు వస్తుందా? అని ఎదురు చూచియున్నాము. ఏ డబ్బూ రాలేదు. విశ్వాసులు ఎవరయినా వచ్చి డబ్బులు ఇస్తారేమోనని ఎదురుచూచియున్నాను, ఎవరూ ఇవ్వలేదు. ఆ రోజు సాయంకాలము 7 గం॥కు నిశ్చితార్థము. కాని 4 గం॥ల వరకు బస్సు టికెట్టుకు డబ్బు దొరకలేదు. నేను ఏడుస్తూ ప్రార్థిస్తూ ఉన్నాను. ఆ సమయము నందు విశ్వాసుల ఇంటికి ప్రార్థించుటకు వెళ్ళియున్నాను. ఎవరయినా కానుక ఇస్తారా? అని ఎదురు చూసియున్నాను. కాని ఒక్క ఇంటివారు కూడా నాకు కానుకను ఇవ్వలేదు. బాగా డీలా పడి ఏడ్చియున్నాను.

చివరిగా ఒక విశ్వాసి వద్ద “5 రూపాయలు ఇవ్వండి తరువాత ఇస్తాను” అని అడిగి తీసుకుని వేలూరుకు వెళ్ళియున్నాను.

ప్రియమైనవారలారా, దీనిని మీకు ఎందుకొరకు చెప్పుచున్నానంటే నేను ఆ విధమయినటువంటి ఇబ్బందికరమైనటువంటి పరిస్థితిలో ఉన్నాను. నేను సేవ

కొరకు ఇంటిని వదిలి వచ్చినందువలన నా తండ్రి మరియు తల్లి “నిశ్చితార్థమునకు మేము రాము” అని చెప్పియున్నారు. నా మేనమామ నా తల్లిదండ్రుల వద్ద మీరు మీ అబ్బాయిని ప్రభువు యొక్క సేవ కొరకు అని ప్రార్థించిన విధముగానే అతను సేవకు వెళ్ళియున్నారు. కాబట్టి మీరు ఆయన యొక్క నిశ్చితార్థమునకు వెళ్ళండి అని చెప్పియున్నారు. ఆ తరువాతనే నా తల్లిదండ్రులు నా యొక్క నిశ్చితార్థమునకు వచ్చియున్నారు. తరువాత మా యొక్క వివాహ దినమును నిశ్చయించియున్నారు.


JESUS NEVER FAILS
Sis. & Bro Z. SATHIANATHAN
[illegible]
request the pleasure of your presence at the marriage of their son
THOMAS WESLEY
with
JAYASEELI
(Daughter of Sis. & Bro. [illegible] George, [illegible])
to be held in the presence of
LORD JESUS CHRIST
on Monday, the 6th December 1965 at 6.30 p.m.
at the [illegible] House of Prayer
[illegible] for the reception at 7 p.m.

వివాహ పత్రిక

1965 వ సం॥ము డిసెంబరు 6 వ తేదీన చిత్తూరులో సహో॥లహరి గారు మాకు వివాహము చేసియున్నారు. మా యొక్క వివాహము కొరకు సహో॥లహరి 200 రూ॥లు ఇచ్చియున్నారు. ఆ డబ్బుతో నా భార్య కొరకు ఒక చీరను తీసుకొనియున్నాను. కె.జి.ఎఫ్ నగర్‌లో ఉన్నటువంటి నా స్నేహితుడు శ్యామ్ టైలర్ నా కొరకు దుస్తులను తీసుకుని వచ్చుటకు వచ్చి నాకు సూటును తెచ్చి ఇచ్చియున్నారు. మా యొక్క వివాహము జరిగిన తరువాత నా భార్య నాతో కలిసి సేవలో అధిక కష్టములను అనుభవించియున్నారు.


వివాహ సమయంలో

ఆ విధమైనటువంటి కష్టకరమైన సమయములో నేను నా భార్యతో ‘‘నేను ఎక్కడికయినా పనికి వెళ్తాను’’ అని చెప్పియున్నాను. కాని నా భార్య “మీరు పనికి వెళ్ళవద్దు, మీరు ప్రభువు యొక్క సేవ కొరకు వచ్చినందువలన, ప్రభువు మనలను నడిపిస్తారు”

అని నాకు ఓదార్పు చెప్పి దృఢపరచేవారు.ఒక మనిషికి దేవుడు రక్షణ తరువాత అతనికి దయచేసినటువంటి ప్రత్యేకమైన బహుమానము అతని భార్యయే అని క్రీస్తు బ్రెన్‌హామ్ ఆయన యొక్క సందేశములో చెప్పియున్న విధముగా దేవుడు నాకు నా భార్యను ఇచ్చియున్నారు. ఆయన మాటలు పూర్తిగా నా యొక్క అనుభవముగా ఉన్నవి. ప్రభువుకు స్తోత్రము.


పరిచర్య ఆరంభ సమయములో– చిత్తూరు

1965 వ సం॥ము డిసెంబరు 31 వ తేదీన సాయంకాలము నేను, నా భార్య ప్రార్థిస్తూ ఉన్నాము ఆ సమయము నందు. ప్రభువు ప్రవచనముగా మాతో మాట్లాడియున్నారు, "ప్రవక్త బ్రెన్‌హామ్ యొక్క పరిచర్య తరువాత నీకు ఒక పరిచర్య ఇవ్వబడినది" అని చెప్పియున్నారు. ఆ సమయము నందు మేము ఆ యొక్క ప్రవచనమును అర్థము చేసికొనలేకపోయాము. ఈ సమయము నందు నేను ఆ ప్రవచనము నా పరిచర్యలో నెరవేర్చబడుటను గ్రహించి ప్రభువును స్తుతించుచున్నాను.

1966 వ సం॥ము జనవరి నెలలో సహో॥ లహరి గారు తిరునెల్వేలీ నందు క్యాంపు మీటింగులను (Camp meeting) నిర్వహించియున్నారు. ఆ కూటమునకు నేను, నా భార్య వెళ్ళియున్నాము. ఆ కూటమునకు జర్మనీ దేశము నుండి సహో॥ ఈవాల్ట్ ఫ్రాంక్ వచ్చియున్నారు. అప్పుడు వారికి ఒక సందేశము వచ్చినది. దానియందు "సహో॥ బ్రెన్‌హామ్ డిసెంబరు 18 వ తేదీన కారు ప్రమాదము సంభవించి, 24 వ తేదీ ఆయన మరణించియున్నారు" అనేటటువంటి సందేశము ఆయనకు దొరికినది. ప్రవక్త బ్రెన్‌హామ్ మరణించిన సందేశమును విని మేము ఎంతో ఏడ్చియున్నాము. ప్రవక్త బ్రెన్‌హామ్‌ను మేము ఎన్నడూ చూడలేదు. ఆయన పరిచర్య యొక్క కొన్ని కార్యములను మేము తెలుసుకొనియున్నాము. ఒక మహత్తరమైన సేవకుడు, పరిచారకుడు మరణించారే.

అని మేము ఏడ్చియున్నాము.

వివాహము అయిన తరువాత నేను, నా భార్య గ్రామములకు నడుస్తూనే వెళ్ళి పరిచర్య చేసి వచ్చేవారము. కొన్ని సమయములలో వెళ్ళు మార్గములో ఉండు గ్రామములలో త్రాగుటకు మంచినీరు అడిగినప్పటికీ ఇచ్చేవారు కాదు.

ఒక సారి బెయ్‌నప్పళ్ళి అను గ్రామములో సేవ చేయుటకు వెళ్ళినపుడు, నా భార్య గర్భవతిగా ఉన్నారు. తినుటకు ఏమియు లేనందువలన మేము పస్తుగా ఉండి పరిచర్యకు వెళ్ళియున్నాము. హఠాత్తుగా ఆమెకు ఆకలి మైకము ఏర్పడి రోడ్డు మీదనే పడిపోయినది. అది ఎండాకాలముగా ఉన్నది. నేను ఆమెను రోడ్డు మీదనే విడిచిపెట్టి దూరములో ఉన్నటువంటి ఒక బావి యొద్దకు వెళ్ళి నీరు తీసుకొని వచ్చి, ఆమె ముఖముపై చిలకరించాను. మైకము నుండి బయటకు వచ్చిన వెంటనే త్రాగుటకు కొంచెము నీరు ఇచ్చిన తరువాత వెళ్ళి, సేవ కొనసాగించియున్నాము. అనేక సార్లు మేము సాయంకాల సమయములో వీధి ప్రసంగములు చేయుటకు వెళ్ళేవారము, నేను ఆంగ్లములో సందేశము ఇస్తాను. నా భార్య తమిళములోనికి ఆ సందేశమును భాషాంతరము చేసేవారు. ఆ సమయములలో అందరూ మమ్మల్ని చూచి గేలి, పరిహాసము చేసి వెళ్ళేవారు. మేము ప్రసంగమును ముగించి రాత్రి ఇంటికి వచ్చినపుడు తినుటకు ఏమియు లేనందువలన పస్తు ఉండి పడుకునేవారము.

మొదటి కుమారుడు పుట్టినప్పుడు ఒక దినమున ప్రార్థిస్తూ ఉన్నప్పుడు ప్రభువే "నీ కుమారునికి బ్రెన్‌హామ్ మోసెస్ అను పేరును పెట్టవలెను" అని నాతో చెప్పియున్నారు. అప్పుడు ప్రవక్త బ్రెన్‌హాముకు మోషే యొక్క సేవ ఇవ్వబడినదని మాకు తెలియదు. ప్రభువు చెప్పిన విధముగానే నా కుమారునికి బ్రెన్‌హామ్ మోసెస్ అను పేరును పెట్టియున్నాము.

రెండవ సారి మాకు అమ్మాయి పుట్టియున్నది. ప్రభువు "నీ యొక్క కుమార్తెకు ఏంజల్ విక్టోరియా అను పేరును పెట్టవలెను" అని నాతో చెప్పియున్నారు. ప్రభువు చెప్పిన విధముగానే మా కుమార్తెకు ఏంజల్ విక్టోరియా అను పేరును

పెట్టియున్నాము.

మోషే యొక్క సేవయు తరువాత దూత యొక్క సేవయు (ఏంజల్ సేవ) అని నాకు తెలియదు, తరువాత దాని యొక్క ఉద్దేశమును గ్రహించుటకు ప్రభువు యొక్క కృపను మాకు దయచేసియున్నారు.

తరువాత మూడవ సారి కుమారుడు ఎల్సన్ జీవా పుట్టారు తరువాత కుమారుడు జార్జి సత్యరాజన్ పుట్టియున్నారు. ప్రభువు నాకు నలుగురు పిల్లలను ఇచ్చియున్నారు. ప్రభువుకు స్తోత్రం.

నా పరిచర్య ప్రారంభములో ప్రభువునే ఆనుకొని, ఎలా జీవించవలెను అనే విశ్వాస జీవితమును సహో॥ లహరి ద్వారా నేర్చుకునియున్నాను. విశ్వాసులు తమ కానుకలు మరియు దశమ భాగములు ఇచ్చి ఈ సేవను ముందుకు తీసుకుని వస్తున్నారు. ప్రభువు వారిని దీవించునుగాక!

**నలభై రోజుల ఉపవాసము:**

1969 వ సం॥ము జూన్ నెలలో మేము చిత్తూరులో సేవ చేస్తూ ఉన్నప్పుడు, ఛల్లయ్య అను ఒక మనిషి యందు అనేకమయినటువంటి కఠినమయిన సాతానులు ఉండినవి. అప్పుడు నేను ఆ మనిషిలో ఉన్నటువంటి సాతానులను తరుముటకు ఉపవాసముతో ప్రార్థిస్తూ ఉన్నాను. మేము ఉండేటటువంటి ఇంటిలోనే ఒక గది యందు ఛల్లయ్యను, మరొక గదియందు నేనును, నా భార్య, నా కుమారుడు బ్రెన్‌హామ్ మోసెస్, కుమార్తె ఏంజల్ ఉన్నాము. ఆ యొక్క ఛల్లయ్యపై ఉన్నటువంటి అపవిత్రాత్మ ఎంతో భయంకరముగా ఉన్నది. ఆయన ఒక కాలి బ్రొటన వ్రేలు పై నిలబడి బొంగరము తిరుగు విధముగా వేగముగా తిరిగేవాడు. ఆయన తన యొక్క చేతులను ఆయన నోటి వద్ద పెట్టుకొని ఊ...... ఊ..... ఊ.... అని ఊదేవాడు. ఆ విధముగా ఊదినపుడు ఆయన నోటి నుండి పొగ, నిప్పు వచ్చేవి. ఆయన గదిలోనే ఉన్నప్పటికీ, ఆయనలో ఉన్నటువంటి సాతాను ఆత్మ రాత్రి సమయమందు బయటకు వెళ్ళి, ఎదురుగా ఉన్నటువంటి ఇంటిలో మంచముపై పడుకొనియున్నవారిని అలాగే ఎత్తుకెళ్ళి బావిపైన పెట్టేది.

అనేకులను నిద్ర పోనీయకుండా చేసేది. కాని ఆ ఆత్మలు మా కుటుంబమును ఏమీ చేయలేదు. ప్రభువుకు స్తోత్రము.


40 రోజుల ఉపవాస సమయములో

నేను ఉపవాస ప్రార్థన కొనసాగిస్తూ వచ్చాను. అప్పుడు 31 వ దినమున ఆ వ్యక్తి యందు ఉన్నటువంటి అనేక దెయ్యములు ఆయన్ను విడచి వెళ్ళిపోయినవి. ఆ సమయము నందు చిత్తూరులో ఉన్నటువంటి సైమన్ డేవిడ్ సహోదరుడు, నా ఆరోగ్యము యొక్క పరిస్థితిని చూచి "దీనితో ఈ ఉపవాసమును ముగించుకోండి." అని చెప్పియున్నారు. దానికి నేను, "40 వ దినమున ఉపవాసమును ముగిస్తాను" అని చెప్పియున్నాను.

ఆ 40 రోజుల ఉపవాసం యొక్క చివరి వారములో, నేను ఎంతో బలహీనము గాను, నీరసము గాను ఉన్నాను. మాట్లాడుటకు కూడా వీలు లేనటువంటి పరిస్థితిలో నా కనులు మూసుకునే ఆ విధముగానే నా హృదయములో ప్రార్థిస్తూ ఉన్నాను. మా ఇంటి వద్ద ఉన్నటువంటి ప్రజలు నా పరిస్థితిని చూచి, నా భార్యను హత్తుకుని ఏడ్చియున్నారు. నా భార్యను, నా యొక్క స్థితిని చూచి, నేను మరణిస్తాను అని అంచనా వేశారు. ఆ విధముగా నేను మరణించినప్పటికీ ఆమె తన తల్లిదండ్రుల యొద్దకు వెళ్ళకుండా తన ఇద్దరు పిల్లలను చూసుకుంటూ ప్రభువు యొక్క సేవ కొనసాగించవలెను అనునటువంటి నిర్ణయమునకు వచ్చియున్నారు.

40 వ దినమున నేను నా యొక్క ఉపవాసమును ముగించియున్నాను, 41 వ దినమున నాకు ఒక టీ స్పూను గ్లూకోస్ ఇచ్చియున్నారు. నాకు మొదటిగా వాంతి వచ్చియున్నాది. తరువాత ప్రభువు స్వస్థతనిచ్చియున్నారు. 41 వ దినమున తెల్లవారుజామున నా కలలోనికి ప్రవక్త బ్రెన్‌హాము గారు నల్లటి సూటులో వచ్చి నన్ను కౌగిలించుకొని తడిమినారు. ఆ సమయము నందు ఆయనే క్రీస్తు అనునటువంటి బయలుపాటు లేదు. ఆయన ఒక ప్రవక్త అనియే నేను

ఎరిగియున్నాను.

41 వ దినమున సహో॥షన్ముగమ్, సహో॥ఆర్థర్ డేవిస్, సహో॥అరుళ్ దాస్, ఆయన భార్య, సహో॥ జేమ్స్, (పోస్ట్ మాస్టర్) ఆయన భార్య పిల్లలు అందరూ వీధిలో పాట పాడి, బ్యాండు వంటి సంగీత వాయిద్యములు వాయిస్తూ మా ఇంటికి వచ్చి, 40 దినముల ఉపవాసమును ప్రార్ధన చేసి ముగించినారు.

అప్పుడు సహో॥ ఆర్థర్ డేవిస్ నాతో "యేసు క్రీస్తు మీకు కనిపించారా? ఏదయినా క్రొత్త అనుభవమును మీరు పొందుకొనియున్నారా?'' అని అడిగియున్నారు.

దానికి నేను "యేసు క్రీస్తును చూడలేదు, ప్రవక్త బ్రెన్‌హామ్ నల్లని సూటును ధరించి, నా కలలో వచ్చి, నన్ను కౌగిలించుకుని తడిమినారు" అని చెప్పియున్నాను. ఈ విధముగా దేవుడు 40 దినముల ఉపవాస ప్రార్ధనను ఆశీర్వదించినారు.

ఎత్తబడుట తిరునెల్వేలీ నందు జరుగును అని సహో॥ లహరి చెప్పియున్నారు. నేను తిరునెల్వేలీ ఆశ్రమమునందు ఉన్న సమయములో నా తండ్రి గారికి స్ట్రోక్ వచ్చినందువలన పడుకుని ఉన్న మంచము మీదనే మరణించియున్నారు. నేను నా తండ్రి యొక్క సమాధి ఆరాధనకు కూడా వెళ్ళకుండా ఆశ్రమము నందే ఉండిపోయాను. ఎందుకంటే ఏ విధముగానయినా ఎత్తబడుటలో వెళ్ళవలెను అను కోరిక నాలో ఎక్కువగా ఉండినది. అందువలన నేను ఏ విధముగానయినా ఎత్తబడుటలో వెళ్ళవలెను. ఎత్తబడుటను నేను కోల్పోకూడదు. అను ఒకే ఒక కారణము వలన నేను నా తండ్రి మరణమునకు వెళ్ళుటకు నిరాకరించాను.

ప్రవక్త బ్రెన్‌హామ్ ఎత్తబడుట ప్రపంచ వ్యాప్తముగా జరుగును అని ఆయన సందేశములో చదివిన తరువాత మేము మా కన్నులు తెరువబడి, తిరునెల్వేలీ నుండి వచ్చియున్నాము.

ఆశ్రమము నుండి బయటకు వచ్చిన తర్వాత ప్రజలందరూ నన్ను చూచి హీనముగా మాట్లాడియున్నారు. కాని నేను దాని గూర్చి బాధ పడలేదు, తరువాత పరిచర్యకు వెళ్ళకుండా, ఏదయినా పని చేసి కుటుంబమును కాపాడుకొనవలెను

అని అనుకొనియున్నాను. ఆ విధముగా ఉన్నప్పుడు ప్రభువు నాతో ఉన్నారు.

యేసు క్రీస్తు జన్మించినప్పుడు, జ్ఞానులు నక్షత్రమును చూచి క్రీస్తును చూచుటకు బయలుదేరి వెళ్ళియున్నారు. నక్షత్రము చూపించినటువంటి మార్గములో వెళ్ళియున్నారు. యెరూషలేము వచ్చిన వెంటనే వారు తమ యొక్క తెలివిని ఉపయోగించుట ప్రారంభించియున్నారు. యూదులకు రాజు రాజ్యము లోనే పుడతారు అని రాజ్యము లోనికి వెళ్ళియున్నారు. నక్షత్రము వారిని రాజు యొక్క అంత:పురము లోనికి నడిపించలేదు. అక్కడకు వెళ్ళిన వెంటనే వారు క్రీస్తును చూడలేకపోయారు. తరువాత వారు మరలా నక్షత్రము యొక్క వెలుగుకు రావలసినదిగా ఉన్నది. నక్షత్రము వెలుగు దగ్గరకు వచ్చిన తరువాత, నక్షత్రము వారిని బెత్లెహేములో క్రీస్తు ఉన్నటువంటి చోటుకు నేరుగా నడిపించినది. అదే విధముగా, మేము ఎత్తబడుట ఆశ్రమములో జరుగుతుందనే ఉద్దేశముతో ఆశ్రమమునకు వెళ్ళియున్నాము.

తరువాత ప్రవక్త బ్రెన్హాము యొక్క సందేశమును చదివినప్పుడు ఎత్తబడుట ప్రపంచవ్యాప్తముగా జరుగుతుంది అని చెప్పినదానిని చదివి, మేము ఆశ్రమము నుండి వచ్చేశాము. మొదట ప్రవక్త బ్రెన్హాము యొక్క సందేశములు చదువుట కొనసాగించడం ప్రారంభించియున్నాము. జ్ఞానులు నక్షత్రము ద్వారా మరలా బెత్లెహేముకు నడిపించబడినారు. బెత్లెహేము అంటే రొట్టెల ఇల్లు. అక్కడ జీవపు రొట్టె అయినటువంటి క్రీస్తును చూచెదరు.

అదే విధముగా మేము క్రీస్తును చూచుటకు వెళ్ళాము. అక్కడ క్రీస్తును చూడలేకపోయాము. కాబట్టి తిరిగి వచ్చియున్నాము. తరువాత నక్షత్రము యొక్క వెలుగుకు వచ్చేశాము. నక్షత్రపు వెలుగు అయినటువంటి ప్రవక్త బ్రెన్హాము యొక్క సందేశము మరలా మమ్ములను రొట్టెల ఇల్లయినటువంటి క్రీస్తును చూచునట్లుగా ప్రభువు మమ్మును నడిపించియున్నారు.

తరువాత మేము వేలూరులో కొంత కాలమున్నాము. మేము ఏ స్థాపనములోను చేరలేదు. అందువలన నేను వేరుగా దేవుని ఆరాధించుదాము

అని మొదట నేను, నా భార్య, పిల్లలు ప్రార్థిస్తూ వచ్చాము. నేను ప్రభువు యొక్క సేవకు అని వెళ్ళినందు వలన మరలా మా ఇంటికి వెళ్ళుటకు ఇష్టపడలేదు.

ఆ సమయము నందు చెన్నై లో ఉన్నటువంటి సహో॥ ఎస్.సి.జాకొబ్ గారును సహో॥ జోయల్ పరమానందం కలిసి రాణిపేట చిప్‌కాట్‌లో "డాల్టన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్'' అనేటటువంటి కెమికల్ ఫాక్టరీను ఆరంభించవలెననియున్నారు. సహో॥ జోస్ పరమానందం పెట్టుబడి పెట్టేవారిగాను, సహో॥ ఎస్.సి జాకబ్ టెక్నికల్ మరియు కెమికల్ ప్రోసెసింగ్ చేయడానికి, నన్ను మేనేజింగ్ పార్ట్‌నర్‌గా చేర్చుకుందామని అనుకునియున్నారు. గవర్నమెంట్ యొద్ద నుండి లోను దొరికినది. నేనును నా యొక్క కుటుంబముతో వేలూరు నుండి రాణిపేటకు వెళ్ళియున్నాను. తరువాత కొన్ని కారణముల వలన కెమికల్ ఫాక్టరీ ప్రారంభించుట నిలిపివేయబడినది. ఇది ప్రభువు యొక్క చిత్తము కానందు వలన ఆ ప్రణాళికనే నిలిపివేసియున్నారు.

సహో॥ ఎస్.సి. జాకబ్ గారు మేము సంఘ కూడికను నడిపించుటకు వేలూరు గవర్నమెంట్ ఆస్పత్రి వద్ద మొదటి అంతస్తులో ఒక చిన్న గదిని 60 రూపాయలకు అద్దెకు తీసుకొనుటకు, కూరగాయలు కొనుటకు సహాయ పడ్డారు. మేము కుటుంబముగా రాణిపేటలో ఉన్నాము. ప్రతి ఆదివారము వేలూరు వచ్చి, సంఘకూడికను నడిపించి వెళ్ళేవాడిని. ఆ సమయము నందు ఇంటిలో తినుటకు కష్టముగా ఉన్నప్పటికీ కూడా ఏదయినా తినండి అని చెప్పి, చేతిలో ఒక రూపాయ... రెండు రూపాయలు తీసుకుని వేలూరు వచ్చి ఆ ప్రార్థన గదిలో, చాప వేసుకుని కూర్చుని ఎవరయినా వస్తారని చూసేవాడిని. ఎవరూ వచ్చేవారు కారు. తరువాత నేనే ప్రార్థన చేసి, ఆ గదిని మూసి రాణిపేటకు వెళ్ళిపోయేవాడిని.

కొన్ని సార్లు రాణి పేట నుండి వేలూరు వచ్చుటకు డబ్బులు ఉండవు. అప్పుడు సైకిల్‌పై వచ్చి వెళ్ళేవాడను. మార్గములో టీ కూడా త్రాగకుండా వచ్చి కూర్చునేవాడను. ఎవరూ వచ్చేవారు కాదు. నేను మాత్రమే ప్రార్థన చేసి, ప్రార్థనా గదిని మూసి వెళ్ళేవాడిని. ఈ విధముగా సేవను నడిపించుట ఎంతో కఠినముగా

ఉండేది. ఒక్కరు కూడా సంఘ కూడికకు రాకపోవుట వలన ప్రార్ధనా గదిని ఖాళీ చేసి, తాళమును ఇంటి యజమాని యొద్ద ఇచ్చివేసి రాణిపేటకు వెళ్ళుటకు బయలుదేరాను. ఆ రోజు రాత్రి ఎక్కువగా వర్షము కురుస్తూ ఉన్నది. బస్సు లేకపోవుట వలన లారీలో రాణిపేటకు వెళ్ళియున్నాను.

ఆ రాత్రి నుండి నాకు భయంకరమైన జ్వరము వచ్చియున్నది. తరువాత నా కుమారుడు బ్రెన్‌హామ్ మోసెస్‌కు జ్వరము వచ్చినది. డాక్టరు వద్దకు వెళ్ళి, మందులు వేసుకున్ననూ ఇద్దరికీ నయము కాలేదు. తొమ్మిది రోజుల తరువాత టైఫాయిడ్ జ్వరమని కనుగొన్నారు. నేను ప్రభువు వద్ద నా పాపములు తెలియచేసి, “నేను ప్రార్ధనా గదిని ఖాళీ చేయుట తప్పు అని ప్రభువు వద్ద అంగీకరించి, మరలా నేను మీ సేవ చేస్తున్నాను” అని చెప్పి నన్ను ప్రభువుకు అప్పగించుకొన్నాను. నా భార్యయే ఆ సమయమందు అధికముగా కష్టపడి మమ్మల్ని చూసుకున్నారు. తరువాత ప్రభువు మాకు స్వస్థతనిచ్చియున్నారు.

ఏదయినా ఒక పనికి వెళ్ళాలి అని ప్రయత్నించియున్నాను. మంచి పని దొరికేటటువంటి అవకాశములున్నవి కాని ప్రభువు అన్నింటినీ ఆటంకపరచియున్నారు. నా యొక్క స్నేహితుడు చెన్నైలో పోలీసు కమీషనరుగా ఉన్నారు. ఒక సారి ఆయన నన్ను రిబ్బన్ ఫిల్టింగ్‌లో కలిసి మాట్లాడియున్నారు.

ఆయనతో “నేను ఉద్యోగము కొరకు ప్రయత్నిస్తున్నాను, నాకు సహాయము చేయవలెను” అని అన్నాను.

ఆయన కూడా “నిశ్చయముగా ఏదయినా ఒక ఫాక్టరీలో పని అడిగి ఇప్పిస్తాను” అని చెప్పియున్నారు. తరువాత ఆయన హఠాత్తుగా ప్రమోషన్ పొంది డి.జి.పి గా తిరునెల్వేలీకు వెళ్ళిపోయారు. కావున ఆయన ద్వారా ప్రయత్నించినటువంటి పనులకు ఆటంకము కలిగినది.

నాతో ఇంజినీరింగ్ చదివినటువంటి స్నేహితుడు వెస్ట్ జర్మనీ కంపెనీ నందు జనరల్ మేనేజరుగా ఉన్నారు.

ఆయనను నేను కలుసుకుని “నాకు ఏదయినా ఒక పనిని మీ కంపెనీలో

దొరుకునట్లు ఏర్పాటు చేయండి ” అన్నాను.

ఆయనయు “అప్లికేషన్ పెట్టండి మీకు నిశ్చయముగా ఏదయినా పని ఇప్పిస్తాను” అని చెప్పియున్నారు. నేను అప్లికేషన్ ఇచ్చియున్నాను. ఇంటర్వ్యూ వచ్చినది; ఆ యొక్క సమయములో జర్మన్ కన్సల్టెంట్ వచ్చారు. ఆయన నాతో “ఇన్ని సంవత్సరాలు మీరు ఏమి చేస్తూ ఉన్నారు?” అని అడిగియున్నారు.

నేను “ప్రభువు యొక్క సేవ చేస్తూ ఉన్నాను” అని అన్నాను.

ఆయన “నీ ఇంజినీరింగ్ చదువును నీవు మరచిపోయి ఉంటావు, కాబట్టి నీకు ఉద్యోగం లేదు.” అని చెప్పి నన్ను పంపివేశారు.

దాని తరువాత 1977 వ సం॥లో సి.ఎమ్.సి హాస్పిటల్ నందు లాండ్రి మేనేజరు పని దొరికినది. రాణిపేటలో ఉన్నటువంటి నా యొక్క కుటుంబమును వేలూరు ఓల్డ్ టౌన్‌నకు తీసుకొనివచ్చితిని. నేను సి.ఎమ్.సి హాస్పిటల్ నందు పనిచేసే సమయము నందు పిల్లలు తరచుగా అనారోగ్యము పాలయ్యేవారు. నా భార్య వారిని ప్రతి దినము హాస్పిటల్‌నకు తీసుకుని వచ్చేవారు. ఆ దినములలో సాయంకాల సమయము నందు నేను, నా భార్య ఇంటి యందు ప్రార్ధన చేసేవారము.

అప్పుడు ప్రభువు ప్రవచనముగా “నా కుమారుడా! సి.ఎమ్.సి హాస్పిటల్ నందు పని చేయుట కొరకు నేను నిన్ను తెలుసుకొనలేదు. నీకు ఒక గొప్ప సేవ ఉన్నది. సి.ఎమ్.సి హాస్పిటల్ లోని పనికి రాజీనామా చేసి, నా యొక్క సేవకు వెళ్ళుము.” అని ప్రభువు నాతో మాట్లాడినారు.

ఆ దినములలో ప్రార్ధన చేసే సమయమందు ఆత్మతో నింపబడి ప్రవచనము పలికేవాడను. అన్యభాషలో మాట్లాడి తమిళములో అనువాదం చేశాను. దానిని నా భార్య టేపు రికార్డర్ నందు టేపు చేసి ఉంచియున్నారు. ఆ సమయము నందు చెప్పినటువంటి కార్యములన్నియు ఇప్పుడు నెరవేరినవి. “ప్రత్యక్షపరచబడినటువంటి దేవుని కుమారులు బయలుపడే సమయము నందు, దానిలో నీకు విశేషమయిన భాగము ఉండును” అని ప్రభువు చెప్పియున్నారు. నేను 1978 వ సం॥ము

నందు సి.ఎమ్.సి హాస్పిటల్ లోని పనికి రాజీనామా చేసి తరువాత ప్రభువు యొక్క సేవ చేశాను.

మా యొక్క కుటుంబము నలుగగొట్టబడి పిండబడినది, మాకు పరిచర్య అంటే ఏమిటో తెలుసును, చిన్న బిడ్డలకు పాలు లేక నీళ్ళు ఇచ్చి పెంచుతూ ఉన్నాము. పిల్లలు భోజనము లేక ఏడుస్తూ, ఏడుస్తూ అలానే నిద్ర పోయేవారు. ఎల్సన్ చిన్నవాడిగా ఉన్న సమయము నందు ఆకలితో కడుపును చూపిస్తూ ఏడ్చేవాడు. దాన్ని చూచి నేను, నా భార్య ఏడుస్తూ ఉండేవారము. భోజనము లేనందువలన పిల్లలను స్కూలుకు పంపకుండా నీళ్ళే ఇచ్చి పడుకొనపెట్టేవారము. క్రింద పడుకొనుటకు చాప కూడా లేదు. తినుటకు ప్లేటు కూడా లేదు. పాత్రలన్నీ అమ్మివేసి తినేశాము. ఒక ప్లేటు కూడా లేకుండా పోయినది. ఇంటిలో నీళ్ళు పెట్టుకొనుటకు కూడా ఏ వస్తువులు డేక్సా కూడా ఏమియు లేవు. అన్నింటినీ అమ్మివేశాము. చివరిగా సిమెంటు తొట్టిలో నీళ్ళు పోసుకుని త్రాగాము. ఇంటికి వచ్చేవారు సిమెంటు తొట్టిలో నీళ్ళు ఇస్తే త్రాగేవారు కాదు.

పిల్లలకు వేసుకొనుటకు బట్టలు ఉండేవి కావు. నా భార్యకు లోపలి లంగా లేకపోవుట వలన నా యొక్క చిరిగిపోయినటువంటి లుంగీను కట్టుకొని, దాని పైన చీరను చుట్టుకుని, జాకెట్టు చిరిగిపోయినందువలన, చీరతో కప్పుకుని సి.ఎమ్.సి హాస్పిటల్ నందు లాండ్రీ మేనేజరుగా ఉన్నప్పుడు నన్ను చూచుటకు వచ్చేవారు.

ఉరుముల రహస్యమయినటువంటి దేవుని మర్మము బయలుపడిన ప్రతి సమయము లోను మా యొక్క కుటుంబము ఎంతో ఇబ్బందికరమయిన పరిస్థితి లోనికి వెళ్ళేది. ఉరుముల రహస్యము మొదటిగా బయలుపరచబడినపుడు నా భార్యకు హఠాత్తుగా భయంకరమైనటువంటి గుండె నొప్పి వచ్చియున్నది. దానికి ముందు ఆమె శరీరమునకు ఎటువంటి వ్యాధి లేదు. చిన్న పాత్రలో కూడా నీటిని ఎత్తలేనటువంటి పరిస్థితికి వచ్చియున్నది. నా భార్య “నా హృదయమే పగిలిపోవు విధముగా ఉన్నది, నేను మరణిస్తాను, ఏదయినా ఒక ఆస్పత్రికి నన్ను తీసుకుని వెళ్ళండి” అని అనియున్నారు. ఆ సమయములో సహాయమునకు ఇంటియందు

ఎవరూ లేరు. నేను గోడను పట్టుకుని ఏడుస్తూ భయంతో ప్రార్థించియున్నాను. ప్రార్థన చేసిన వెంటనే దేవుడు అదే సమయము నందు విడుదల ఇచ్చియున్నారు. ఒక్కొక్క ఘట్టముగా ఉరుముల రహస్యము బయులుపడినపుడు, ఆ సమయములో నా భార్యకు భయంకరమైనటువంటి గుండె నొప్పి వచ్చేది ప్రభువు యొద్ద ప్రార్థించినపుడు ఆమెకు స్వస్థత కలిగేది. మేము తాటాకు ఇంటిలో ఉండేవారము. వేసవి కాలములో నా యొక్క నలుగురు పిల్లలకు ఒకే సమయము నందు పొంగు సోకినది. ఫ్యాన్ లేదు, పిల్లలకు కొబ్బరి నీళ్ళు కాని, పండ్లు కాని కొనుటకు కూడా డబ్బు లేదు. ఆ విధముగా మేము కష్టపడినాము. తరువాత మరొక సమయము నందు దేవుని రహస్యము బయలుపరచబడినపుడు నా కుమార్తె ఏంజల్‌కు టైఫాయిడ్ జ్వరము వచ్చినది. ఎన్నో కార్యములను సహిస్తూ వచ్చియున్నాము.

ఈ యొక్క ఉరుముల రహస్యము మీకు ఉచితముగా లభించలేదు, దీని కొరకు మా యొక్క జీవితములు నలుగగొట్టి, పిండుట ద్వారా రహస్యములు తీయబడినవి. నేను ఇంజినీరుగా పని చేసి ఉంటే, నా యొక్క పిల్లలు ఎంతో దర్జాగా జీవించేవారు. కాని నా యొక్క పిల్లలను దేవుని కొరకు త్యాగము చేయునట్లుగా దేవుడు ఉంచియున్నారు. మా యొక్క జీవిత కాలమంతయు మేము కన్నీటితో జీవించియున్నాము. ఇదంతయు నేను ఎందుకొరకు చెప్పుచున్నానంటే ఈ యొక్క ఉరుముల రహస్యమును బయలుపరచడానికి ప్రభువు మమ్మల్ని నలిపి, పిండియున్నారు.

నా భార్య, బిడ్డలు పస్తుల తోను, సరైన దుస్తులు లేకుండా, ఇంటి అద్దె కట్టలేనటువంటి పరిస్థితి ఉన్నందున నేను అనేక సార్లు పనులను వెదకుట ఆరంభించియున్నాను. కాని ప్రభువు అన్నింటినీ ఆటంకపరచియున్నారు. నా భార్య, బిడ్డలకు నా వలన పరిచర్య నిమిత్తము సరయినటువంటి భోజనము పెట్టలేనటువంటి పరిస్థితి యందు కూడా వారు నా మీద విసుగుకున్నది లేదు. వారు అంతటి యందు ఓర్పుతో సహిస్తూ వచ్చియున్నారు.

అమెరికా, సింగపూరు, లంక మొదలగు దేశములకు నన్ను పరిచర్య చేయుటకు పిలిచియున్నారు. కాని ప్రభువు నన్ను "బయటి దేశములకు వెళ్ళవద్దు" అని చెప్పినందు వలన నేను వెళ్ళలేదు.

నా యొక్క బిడ్డలు పని చేసి సంపాదించి నాకు ఇవ్వడము కన్నా, నాతోనే ఉండి ప్రభువు యొక్క సేవ యొక్క కార్యములు చేయుటయే నాకు ఇష్టముగా ఉండేది.

మేము ఎంతో ఇబ్బందికరమయిన పరిస్థితులలో ప్రభువును గురించిన చేతి పత్రికలను (Tracks) అచ్చు వేసి, ప్రజలకు ఇస్తూ ఉండేవారము. ఒక సమయములో పత్రికలను ప్రెస్ నుండి తీసుకొనుటకు మా వద్ద డబ్బు లేదు. ఆ సమయమునందు ఒక సహోదరుడు జర్మనీలో తయారుచేసినటువంటి క్రొత్త టేప్ రికార్డరును నాకు ఇచ్చియున్నారు. ఆ టేప్ రికార్డరును అమ్మి ఆ చేతిపత్రికలను తెచ్చియున్నాము.

**ఉరుముల రహస్యము బయలుపడినపుడు పలుకబడిన ప్రవచనములు**

31-01-1981 వ తేదీన శుక్రవారము రాత్రి 9:30 గం॥కు ప్రభువు మాతో ప్రవచనముగా మాట్లాడెను.

నా ప్రజలారా! నేను మిమ్మును ఎన్నుకొని పిలిచితిని. గొప్ప ప్రత్యేకమైన పరిచర్య కొరకు మిమ్ములను పిలిచితిని. మీరు నా జనులైయున్నారు. నా యొక్క ప్రజలను నడిపించుట కొరకై మిమ్ములను పిలిచి, ఈ స్థలములో ఉంచియున్నాను.

నా కుమారుడా!

నా యొక్క చిత్తమును నీకు తెలియపరచెదను. దానిని నీవు నా ప్రజలకు ప్రకటించెదవు. నీ తల్లి గర్భములో నుండి నిన్ను ఏర్పరచుకుని, నిన్ను నా కొరకై వేరుపరచితిని. నా సముఖములో అధికముగా వేచియుండుము. దీనిని నేను కోరుకుంటున్నాను. మీరు నా వారు.

ఇటువంటి సమయములో 05-02-1981 రాత్రి 10:30 గం॥ల

సమయము నందు ప్రభువు నా యొద్ద నా కుమారుడా! మీరు పొందుచున్న శ్రమలు నేను ఎరిగియున్నాను. ఈ విధముగానే నా ప్రజలు నా యొద్ద చేరవలసినదిగాయుంటున్నది. నీ పిల్లల యొక్క కార్యములూ నేను ఎరిగియున్నాను. నేను వారిని నడిపించెదను. మీ యొక్క అప్పులన్నీ తీర్చెదననెను.

అనేకులకు ఇవ్వనటువంటి ఇంత ఘనమైన పరిచర్యను మీకు ఇచ్చియున్నాను. ఇందుకొరకే మిమ్మును ఏర్పరచుకొంటిని. దీనిని చెప్పుచున్నాను. దీనిని నెరవేర్చెదను.

ఉన్నతమైన కార్యములను మీకు ప్రత్యక్ష పరచెదను. ఆ సమయములో... అందరు మిమ్మును ద్వేషింతురు. అపోస్తులులను ద్వేషించిన రీతిగా... మిమ్ములను అందరు ద్వేషింతురు. నిన్ను ప్రత్యేకమయిన పరిచర్య కొరకు పిలిచియున్నాను. కుమారుడా! నీకు ఒక ప్రత్యేకమయిన పరిచర్యను ఇచ్చియున్నాను. దీనిని ఇతరులు అర్థము చేసుకొనలేరు.

ఏడు ఉరుముల మర్మము ఇంకనూ ప్రత్యక్షపరచబడలేదు. వధువు పరిచర్య నందే ఒక ప్రత్యేకమయిన భాగము నీ కొరకు ఉంచియున్నాను.

**సృష్టి అంతయు ఆనందించి సంతోషించు సమయము వచ్చియున్నది. ప్రత్యక్షపరచబడబోతున్న దేవుని కుమారుల పరిచర్య నందు ప్రత్యేకమైన వానిగా ఉందువు. ప్రపంచమంతా నీ పరిచర్య కొరకు కనిపెట్టుకొనియున్నది.**

నన్ను మిక్కిలిగా వెదకుడి. కనిపెట్టుకుని యుండుడి. ఎల్లప్పుడూ నా వాక్యమును ధ్యానించుచు యుండుడి. ప్రవక్త వర్తమానము నందు స్థిరముగా ఉండుడి. మీ యొక్క అవసరతలను సంధించువాడను. మీ యొక్క విజ్ఞాపనలు నెరవేర్చువాడను. నా నిబంధనను కాపాడువాడనైయున్నాను.

మీరు పొందు శ్రమలు కొంత కాలమే. కాని మీరు మిక్కిలి ఆనంద సంతోషముతో నాతో నిత్య నిత్యముగా ఉందురు. ఈ పరిచర్యకు మీరు మీకు మీరుగా రాలేదు. నేనే మిమ్మును పిలిచియున్నాను.

ఈ విధముగా ప్రభువు ప్రవచనముగా నాతో మాట్లాడి ఉరుముల మర్మమును ప్రత్యక్షపరచ ప్రారంభించెను.

**ఉరుముల రహస్యమును ప్రభువు బయలుపరచినప్పుడు:**

ఆ సమయమందు వేలూరు ఓల్డ్ టౌన్ నందు నా ఇంటిలో సంఘము కూడియున్న సమయములో ప్రవక్త బ్రెన్‌హామ్ ప్రసంగించిన “7 ముద్రలు” అను వర్తమానమును బైబిల్ పాఠముగా తీసుకొంటిని. ముద్రల నుండి ఒక్కొక్క పేజీని చదివి గ్రంథ పాఠముగా తీసుకున్నప్పుడు, ప్రభువు ఒక గొప్ప అనుభవము లోనికి నన్ను నడిపించెను. అప్పుడు ప్రభువు కొన్ని కార్యములను ప్రత్యక్షపరచి ఉరుముల రహస్యమును ప్రత్యక్షపరచనారంభించెను. ప్రభువు ఉరుముల రహస్యమును పరిపూర్ణముగా ఒకే సమయము నందు ప్రత్యక్షపరచక అప్పుడప్పుడు దాన్ని ప్రత్యక్షపరచుచుండెను.

7 ముద్రలలో ఉన్న ‘‘ప్రభువు సామాన్యత యందు తనను బయలుపరచుకొనుచున్నాడు” అను వర్తమానము చదువుచుండగా, దానిలో మీరు “అయ్యలారా! ఇదేనా ఆ సమయము” అను మహిమకరమయిన వర్తమానమును చదివియున్నారా? అని ప్రవక్త అయిన బ్రెన్‌హామ్ సంఘమును అడుగుచున్నారు. ఆ సమయము నందు నా వద్ద “అయ్యలారా! ఇదేనా ఆ సమయము?” అను వర్తమానము లేదు. ఆ వర్తమానమును గూర్చి గ్రంథపఠనముగా తీసుకొనవలెనని ఆలోచిస్తూ ఉంటిని. ఆ సమయము నందు, అమెరికాలో నుండి సహో॥తివారి ఒక పుస్తకమును నాకు ఇచ్చారు. దానిలో “అయ్యలారా ఇదేనా ఆ సమయము?” అను వర్తమానము ఉన్నది. ఆ పుస్తకము ద్వారా గ్రంథ పాఠము తీసుకోవడం ప్రారంభించితిని. ఆ వర్తమానములో ఉన్న 7 దూతలను గూర్చి ప్రత్యక్షపరచెను.

ప్రభువును మనము ఏ రీతిగా చూడబోవుచున్నాము? ఏ రూపములో రాబోవుచున్నాడు అని ధ్యానించుకొనుచుండగా... “దానియేలు యొక్క 70 వారములు” అను ప్రవక్త బ్రెన్‌హామ్ వర్తమానములోనికి ప్రభువు నన్ను నడిపించెను. నేను దానిని చదువుచుండగా గబ్రియేలు అను దూత దానియేలును సంధించిన ఉద్దేశ్యము, ఆ వర్తనములోనే “ఈ మహాపరిశుద్ధుడు ఎవరు?” ఈ చివరి దినములలో

అభిషేకింపబడుచున్న మహా పరిశుద్ధుడను గూర్చి దానిలో చెప్పినప్పుడు ఇది యేసు క్రీస్తు కాడు. ప్రభువు వెయ్యేండ్ల పరిపాలనలో ఉపయోగించు ఆ గుడారము అనునది చదివిన సమయము నందు... ఆ దినము మొదలుకొని నా యొక్క ఆత్మీయ జీవితములో ఒక గొప్ప వెలుగు వచ్చినది. ఆ సమయము నందు ఆ గుడారము ఎవరు? అను దానిని ధ్యానించుచుండగా ప్రవక్త బ్రెన్‌హాము తన యొక్క 7 ముద్రల్లో దాని గూర్చి ఆయన చెప్పియుండెను.

అప్పుడు నిజమయిన దావీదు కుమారుడు... తన యొక్క ఆలయమైన నిజమయిన గుడారములోనికి వచ్చును. దానిని నిర్మించుట కొరకే ఆయన ఇప్పుడు వెళ్ళియుండెను. యోహాను 14 వ అధ్యాయము నందు "నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు... నేను వెళ్ళుచున్నాను..." అని యేసు చెప్పెను.

– 7 ముద్రలు –17

అదే యోహాను 14: 1-2

''మీ హృదయము కలవరపడనియ్యకుడి. దేవుని యందు విశ్వాసముంచుచున్నారు. నా యందును విశ్వాసముంచుడి."

నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు. లేని యెడల నేను మీతో చెప్పియుందును. మీకు ఒక స్థలమును సిద్ధపరచ వెళ్ళుచున్నాను.

నేను ఒక గుడారమును (స్థలమును) సిద్ధపరచుటకు వెళ్ళుచున్నాను. అదియే ఆ గుడారము. వీటన్నింటినీ చూచుచుండగా ప్రవక్త బ్రెన్‌హామే ఆ గుడారము అనునది ప్రభువు ఆ సమయములో స్పష్టముగా చూపించెను. ఆయనే మనలను వెయ్యేండ్ల పరిపాలన యందు పరిపాలించబోవుచున్నారని ప్రభువు ప్రత్యక్షపరచెను.

ప్రభువు నాకు వేటిని ప్రత్యక్షపరచెనో వాటిని సంఘములో ఉన్న పరిశు ద్ధులకు వెంట వెంటనే ప్రకటించెదను. తరువాత ''మేము యేసును చూడగోరుచున్నాము" అను వర్తమానము చదువుచుండగా దానిలో ప్రవక్త బ్రెన్హాము తేటగా చెప్పియున్నారు.

"ఏమిటి? అయ్యా, మేము యేసును చూడగోరుచున్నాము."

ఆయన ఎలాంటి వ్యక్తిగా ఉండవలెను అని ఎదురుచూచుచున్నారు? ఆయన ఏ విధముగా ఉన్నారో అదే విధమైన మనిషిగానా? మీరు వీధుల్లోకి వెళ్ళి ఒక లాంటి అంగీను ధరించినవానిగా తల చుట్టూ చేతులలో మేకులు కొట్టబడి గాయములు కనబడు ఒక మనుష్యుని ఎదురుచూచే అవసరత లేదు. వేషధారులు కూడా ఇది చేయగలరు. అది సరే. ఎవరైనా ఆలాగు అనుకరించగలరు. అయితే క్రీస్తు నందున్న జీవము! ఆ విధముగానే ఆ జీవము ఇప్పుడు ఉన్నది. క్రీస్తు జీవము సంఘము నందున్నది. ఇది క్రీస్తును మరలా జన్మింపచేయుచున్నది. ఆ రీతిగా వారు క్రీస్తును దర్శించుచున్నారు.

– "మేము యేసును చూడగోరుచున్నాము."

ప్రవక్త బ్రెన్‌హాము ఆయనే తనను మహిమపరచుకొనకూడదు. తరువాత "క్రీస్తు బ్రెన్హమ్ అనునదే యేసు క్రీస్తు క్రొత్త నామము." అని ఆ వర్తమానము నందు వివరించెను. ప్రభువు కొరకు ఒక "క్రొత్త నామము" ఉన్నది. అది ఉరుముల రహస్యములో ప్రత్యక్షపరచబడును. అని క్రీస్తు బ్రెన్‌హాము చెప్పిన వర్తమానమును చదివితిని.

యేసు ఈ లోకములో జీవించినపుడు "విమోచకుడు" అను నామము కలిగియుండెను. ఆయన మరణమును, పాతాళమును జయించి, వీటిని జయించినవాడై ఉన్నత స్థలమునకు ఎక్కివెళ్ళినపుడు, ఒక క్రొత్త నామమును పొందెను. అందువలనే వారు ఎన్ని కేకలు వేసిననూ ఏమియు పొందుకొనలేరు. ఉరుముల శబ్ధముల మర్మము ప్రత్యక్షపరచబడునపుడు ఆ నామము ఏమిటో ప్రకటింపబడును.

– 7 ముద్రలు 160

ఇది అభిషేకించబడుట; ఒక మనుష్యుని కాదు.... యేసు ముందుగానే అభిషేకింపబడెను. అలాగే కదా? అపో॥ కార్యములలో దేవుడు యేసును పరిశుద్ధాత్మతో అభిషేకించెననియు, ఆయన మేలులు చేయుచు సంచరించుచూ రోగులను స్వస్థపరచెను అనియు చెప్పబడియున్నది. (అపో 10:38) యేసు

ముందుగానే మెస్సీయాగా ఉన్నాడు. మెస్సీయా అనగా "అభిషేకింపబడినవాడు" అని అర్థము. అది సరియేనా? అయితే ఇక్కడ ఈ చివరి దినములలో ఆయన మహా పరిశుద్ధుని అభిషేకము చేయబోవుచున్నాడు.

– దానియేలు 70 వారములు 119:117

దానియేలు యొక్క 70 వారముల ముగింపులో మహా పరిశుద్ధుడైన వానిని అభిషేకించెదను అని చెప్పబడిన ఆ మహాపరిశుద్ధుడే వెయ్యేండ్ల పాలనలో మనలను పరిపాలించువాడు అనునది పరిశుద్ధాత్మ సహాయము ద్వారా చూచినట్లయితే "క్రీస్తు బ్రెన్‌హాం అనునదే ఆ క్రొత్త నామమని 1981 లో 59/1 ఓల్డ్ టౌను వెల్లూరులో ప్రభువు నాకు ప్రత్యక్షపరచెను.

తదుపరి "ప్రసవ నెప్పులు" అను వర్తమానమును చదువుచుండగా దానిలో కొన్ని కార్యములు ప్రత్యక్షపరచెను. నన్ను గూర్చి పరిశుద్ధ గ్రంథములో ఉన్న సూచనలను కొంచెము కొంచెముగా అర్థము చేసికొనగలిగాను. అయితే ఒకటి మాత్రము దృఢముగా ఎరిగియుంటిని. ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులలో నిశ్చయముగా నాకు ఒక పరిచర్య ఉన్నదని ప్రభువు ప్రత్యక్షపరచెను. తరువాత "పుత్రస్వీకారము" అను వర్తమానము చదువుచుండగా అంత్య కాలములో ముద్రలు ప్రత్యక్షపరచబడుచుండగా జగదుత్పత్తి మునుపు మరుగు చేయబడిన మర్మములు ప్రత్యక్షపరచబడును. అతనికి ప్రత్యక్షపరచబడును. దీనిని అతను ఇతరులకు ప్రకటించునని క్రీస్తు బ్రెన్‌హాము చెప్పియున్నారు. ఈ రీతిగా క్రీస్తు బ్రెన్‌హామే ప్రభువు అనునది ఇంకనూ దేవుడు తేటపరచుటకు ప్రారంభించెను.

**ఉరుముల రహస్యము బయలుపడినప్పుడు చూచిన స్వప్నములు:**

కలలో జనులు ఒక గ్రామమును ఊడ్చుచున్నారు, అప్పుడు నాకు ఒక తాళపుచెవి కనబడెను. తరువాత ఊడ్చుచున్నప్పుడు మూడు తాళపుచెవులు చీపురులో చిక్కుకొని మట్టిలో నుండి బయటకు వచ్చి పడుచున్నవి. దానికి ఒక చిన్న సంచి ఉన్నది. ఆ సంచిలో డబ్బులు ఉండుట బాగా గ్రహించగలిగాను. నేను ఆ డబ్బుల సంచి తీసుకొనినపుడు ప్రక్కన ఒక బావి ఉన్నది. దాని దగ్గర నలుపు, ఎరుపు,

పచ్చ కలిసియుండు ఒక రూపము బయటకు వచ్చుచున్నది. అది నా యొద్దకే వచ్చుచున్నది. నేను ఆ డబ్బుల సంచిని తీసి నా జేబులో పెట్టుకొని, అలాగే వెనుకగా వస్తుండగా అక్కడ ఒక విందు జరుగుచున్నది.

ఆ సమయమందు నా కుమారుడు ఎల్సన్ చిన్న బాలుడిగా ఉండెను. వాని చేయి పట్టుకొని, బయటకు తీసుకొని వచ్చి ఒక ఇంటిలోనికి వెళ్ళి తలుపు వేసితిని. మూడు తాళపు చెవులు, ఒక చిన్న సంచి, ఆ సంచిలో డబ్బులు ఉన్నవి. వాటిని నేను తీసుకొనగా, ఆ సాతానుకు ఎక్కువగా కొపము, చిరాకు కలిగెను. ఆ సమయము లోనే ఈ ఉరుముల రహస్యము ప్రత్యక్షపరచుటకు ప్రారంభించబడెను.

**తాళపు చెవి, డబ్బుల సంచి వివరణ:**

తాళపు చెవి అనగా తెరచునది, తెరచునది అనగా ప్రత్యక్షత. మెదట తాళపుచెవి వలన తెరచుచున్నాము. ఆ సంచిలో ఉన్న డబ్బు గొప్ప ధననిధిగా _(ఐశ్వర్యము) ఉన్నది. క్రీస్తును గూర్చిన ప్రత్యక్షత అనునదే దీని వివరణ అని గ్రహించుకున్నాను.

మరొక కలలో క్రీస్తు బ్రెన్‌హామ వచ్చుచున్నారు. ఆయన వచ్చి నా చేయి పట్టుకొని బయటకు లాక్కొని వెళ్తున్నారు. బయట ఒక ట్రాలీ ఉన్నది. (రైల్వే స్టేషన్ నందుండే ట్రాలీ వలె) నా చేయి పట్టుకొని లాక్కొని వెళ్ళి ఆ ట్రాలీ పైన నన్ను ఉంచెను. ఆ ట్రాలీ బండిలో రెండు ఇనుప స్తంభములు ఉండినవి. ఆ రెండు ఇనుప స్తంభముల మధ్య ఒక ( **B.R.A.N.H.A.M**) ఆయన యొక్క పేరు వ్రాయబడియుండెను. ఆ పేరుకు క్రింద నన్ను నిలువబెట్టి, వేగముగా నన్ను నెట్టుకొనిపోవుచుండెను. కొంత దూరము వెళ్ళిన తరువాత నన్ను క్రిందికి దింపి ఆలింగనం చేసుకొనెను. క్రీస్తు బ్రెన్‌హామ చెప్పిన " నేను మరలా ఈ మార్గమున ప్రయాణించెదను" అను మాట ఆ కలకు తగిన విధముగాయున్నది. ఆ సమయము నందు కొన్ని కార్యములు ప్రత్యక్షపడ ప్రారంభించెను.

1984 వ సం॥రం డిసెంబరు నెలలో నా తల్లి అనారోగ్యురాలై ఉండి ప్రభువు నందు నిద్రించిరి. నా తల్లి చివరి దినములలో ఆమెకు సహాయము


చేయుటకు ప్రభువు కృప అనుగ్రహించెను.

**శరీరము నందు కలిగిన బాధలు మరియు శ్రమలు:**

నాకు మధుమేహ వ్యాధి ఉండుట వలన అప్పుడప్పుడు కాళ్ళ బొబ్బలు వచ్చేవి.వాటిని నేనే మందుల ద్వారా శుభ్రము చేసేవాడిని.

1995 వ సం॥ము నా ఎడమ కాలు చిటికిన వ్రేలుకు బొబ్బలు వచ్చినవి. వాటిని నేనే మందుల ద్వారా శుభ్రపరుస్తూ వచ్చాను. నేను షూ ఉపయోగించుట వలన ఆ వ్రేలు సెప్టిక్ ఆయెను. సెప్టిక్ అధికమగుట వలన జ్వరము, వాంతులు కలిగెను. తరువాత నన్ను విశ్వాసులు, కుటుంబికులు సి.ఎమ్.సి హాస్పిటల్‌కు తీసుకుని వెళ్ళెను. అక్కడ వైద్యులు నన్ను పరిశోధించి సెప్టిక్ అధికముగా అగుట వలన ఎడమ కాలి చిటికిన వ్రేలును ఆపరేషన్ ద్వారా తీసివేసిరి.

నేను హాస్పిటల్ నందు కొన్ని దినములు చేర్చబడియుంటిని. నేను కొన్ని వేద వాక్యములను, క్రీస్తు బ్రెన్‌హామ్ మాటలను కంప్యూటర్ ద్వారా టైప్ చేసి నా గదిలో పెట్టియున్నాను.



విశ్వాస ప్రకటన

“ప్రభువు వలన కాని కార్యము కలదా, విశ్వసించుట ద్వారా సమస్తము జరుగును” అనియు మరియు క్రీస్తు బ్రెన్‌హామ్ 7 ముద్రలలో చెప్పియున్న సృష్టికర్త యొక్క మహిమకరమైన శక్తి ద్వారా కోల్పోయిన అవయవములు సృష్టింపబడునని చెప్పబడిన మాటలను దానిలో గుర్తించియున్నాను.

“విశ్వాసమనునది అదృశ్యమైన వాటిని చూచుచున్నది. తాకలేని వాటిని తాకగలము అనియు విశ్వాసము అసాధ్యమైనవాటిని సాధించును అని వ్రాసి ఆ చిన్న ట్రాక్స్ నా బల్లపై పెట్టుకొంటిని. “తొలగింపబడిన నా చిటికిన వ్రేలు సృష్టింపబడెను. కనుక ప్రభువును స్తుతియించుడి” అని దానిలో

వ్రాయబడియుండెను. దీనిని వైద్యులు చూచి నవ్వుచూ వెళ్ళేవారు. నేను దానిని పట్టించుకొనలేదు. తరువాత నేను డిస్చార్జ్ చేయబడి ఇంటికి వచ్చితిని. తరువాత ఆ గాయము మానిపోయెను.

అటు తరువాత 1998 వ సం॥న నేను బస్‌లో బెంగుళూరుకు వెళ్ళితిని. అప్పుడు ఒక క్రొత్త చొక్కాను విడదీస్తుండగా దానిలో గుచ్చబడిన గుండుసూదులు తీస్తుండగా, నాకు తెలియకుండానే ఒక గుండుసూది నా షూలో పడెను. అది నా కుడికాలు యొక్క బ్రొటన వ్రేలు మధ్య గుచ్చుకుని లోపలికి వెళ్ళిపోయినది. మధుమేహం వ్యాధి, వలన నా రెండు కాళ్ళు ఎల్లప్పుడూ స్పర్శ లేని స్థితిలో ఉన్నందున నా కాలిలో గుండుసూది గుచ్చుకున్నది నేను గ్రహించలేకపోయాను.

నేను బెంగుళూరు వెళ్ళి, మరుసటి దినము వేలూరుకు తిరిగి వచ్చితిని. తరువాత దినము నేను చెన్నైలో ఒక బిడ్డను ప్రతిష్ఠ చేయవలసియున్నది. చెన్నైకు వెళ్ళిన తర్వాత నాకు మిక్కిలి జ్వరము కలిగెను. తరువాత నేను భయంకరమైన జ్వరముతోనే వేలూరుకు వచ్చితిని. తరువాతి దినము కాళ్ళలో బొబ్బలు వచ్చినవి. దినదినమునకు ఆ బొబ్బలు పెద్దవి ఆయెను. తరువాత ఆ యొక్క బొబ్బలను ఇంటిలో శుభ్రము చేయుచుండగా ఒక గుండుసూది తుప్పు పట్టి కాలు వ్రేలు మధ్యలో గుచ్చబడియుండుట చూసి తీసివేసితిని.

నాకు ఎక్కువ సెప్టిక్ అయినందు వలన నా ముఖము, కాళ్ళు, కడుపు ఎక్కువగా వాచియున్నది. సెప్టిక్ గుండె వరకు బాధించినది. నేను శ్వాసించలేక చాలా కష్టపడ్డాను. తరువాత వేలూరు సి.ఎమ్.సి హాస్పిటల్ లో నన్ను చేర్చిరి. వైద్యులు నన్ను పరిశోధించి మీ యొక్క కిడ్నీ, గుండె అంతా చెడిపోయెను. మీ యొక్క మెదడు కూడా చెడిపోవుటకు ప్రారంభించినది. మీరు బ్రతుకుట కఠినమైన కార్యము. 3 గం॥లు లోపు నీకు వాతము వచ్చి చనిపోతావు" అని చెప్పిరి.

నన్ను వార్డులో అడ్మిట్ చేశారు. మధ్యరాత్రిలో నాకు వాతం వచ్చి మరణించే స్థితికి వచ్చాను. నాకు గుండెపోటుతో మూర్ఛ వచ్చినది. నా రెండు కన్నులు పెద్దవిగాను, నాలుక పెద్దగా బయటకు వ్రేలాడుచుండెను. నేను ఎరుగకయే విరేచనం

అయ్యింది. ఆ సమయమందు ఎర్నియాలో నీరు దిగి వాపు వచ్చి చాలా బాధను కలిగించెను. ఆ సమయమందు శ్వాసించలేక చాలా కష్టపడితిని. నాకు ఆక్సిజన్ పెట్టమని చెప్పితిని. ఆక్సిజన్ సిలైండర్ తీసుకొని వచ్చారు. అయితే అందులో ఆక్సిజన్ లేకుండా ఖాళీ అయి ఉన్నది. ఆ సమయమందు నా పిల్లలు నా కొరకు మిక్కిలి భారముతో ప్రార్థించుచుండిరి. నేను నా కుమారుని పిలిచి యెహోషువ 1:1-9 వరకు చదవమని చెప్పితిని. కొంత సమయము లోపు మరలా చక్కగా శ్వాసించగలిగాను.

నా యొక్క శరీరంలో మధుమేహము ఎక్కువయినందున వెంటనే ఆపరేషన్ చేయలేకపోయిరి. మెడిసిన్ ఇచ్చి మధుమేహమును తగ్గించిరి, సెప్టెంబరు 3 వ తేదీన ఆపరేషన్ థియేటర్‌కు తీసుకుని వెళ్ళిరి.

ఆ సమయము నందు చెన్నై నుండి వచ్చిన విశ్వాసులు, వేలూరు విశ్వాసులు అందరూ ఆపరేషన్ థియేటర్ దగ్గర ప్రార్థించుచుండిరి. నేను వారిని చూచి చేతులతో సైగ చేసి వెళ్ళితిని.

నాకు నడుము క్రింద మత్తు మందు ఇచ్చి ఆపరేషన్ చేశారు. అంటే ఆపరేషన్ చేయుదానిని నేను గ్రహించగలిగాను. నా కుడి కాలు మోకాళ్ళ క్రిందకు నరికివేయబడినది, అని వైద్యుల దగ్గర అడిగి తెలుసుకొంటిని. అయినను నేను చింతించి ఒక చుక్క కన్నీళ్ళు కూడా విడువలేదు. ఎందుకనగా నా కాలు మరలా సృష్టించబడునని ఎదురుచూచుచుంటిని.

నేను ఆపరేషన్ థియేటర్ నుండి బయటకు వచ్చినప్పుడు విశ్వాసుల యొద్ద "చింతపడవద్దు. నిశ్చయముగా నా కాలు సృష్టింపబడును" అని చెప్పి వార్డుకు వెళ్ళిపోయాను. ఒక నెల రోజులు నేను ఆసుపత్రిలో ఉన్నాను. ఆపరేషన్ చేయబడిన చోట పుండు ఆరనందు వలన ప్లాస్టిక్ సర్జరీ చేయబడినది. నేను "నా కాలు సృష్టించబడును." అని నాకు ఆపరేషన్ చేసిన డాక్టర్ యొద్ద చెప్పితిని.

ఆ సమయమందు ఆ డాక్టరు "అది ఎలాగు జరుగుతుంది" అనెను. నేను ఆయనతో "అలాగు జరిగినది లేదు. అయినను నిశ్చయముగా నేను సృష్టింపబడిన

నా సహజమయిన కాలితో (అదే కాలితో) నడచి వచ్చెదను." అని చెప్పితిని.

ఈలాగు నా కాలు ఖండింపబడిన వేళలో నా బంధువులు, కొందరు సేవకులు అనేకులు అపహాస్యము చేసిరి. అనేకులు నన్ను "వీడు ప్రభువును విడిచిపెట్టి మానవుని క్రీస్తుగా చేశాడు. అందుకే వీడి కాలు నరకబడినది." అనిరి. నా కాలు ఖండించినందు వలన ప్రజల యొక్క అపహాస్యము తారా స్థాయికి వెళ్ళిపోయినది.

ఆ సమయమందు నేను ప్రార్థించుచుంటిని. "ప్రభువా! నా కాలు ఎందుకు ఖండించబడినది?" అనియు "ఎందుకు ఇంకనూ సృష్టింపబడలేదు" అనియు ప్రార్థించుచుంటిని.

ఆ సమయము నందు ప్రభువు కొన్ని కార్యములను వివరించి చూపించెను. యేసు క్రీస్తు మొదటి రాకడకు ముందుగా పంపబడిన ప్రవక్తయిన బాప్తిస్మమిచ్చు యోహాను రక్తము చిందించి మరణించెను. అలాగే ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందుగా ప్రవక్త పరిచర్యను ప్రభువు నాకు ఇచ్చెను. అనేక ప్రవక్తలు రక్తము చిందించి మరణించిరని గ్రహించగలిగాను.

డాక్టరు లామ్సా అను హెబ్రి పండితుడు ప్రవక్త బ్రెన్‌హామును కలిసి మాట్లాడిన సమయమందు "నీవు ఒక ప్రవక్తవయి ఉన్నావు. కాబట్టి నీవు రక్తము చిందించి మరణించవలసియున్నది." అని చెప్పెను.

ప్రవక్త పరిచర్య నాకు ఉన్నందుననే నేనును రక్తము చిందించవలసిన స్థితి కలిగియున్నది. అయినను నేను మరణించక ఎత్తుకొనబడవలెను.

క్రీస్తు బ్రెన్‌హాము 7 ముద్రలలో ''కోల్పోయిన అవయవములు సృష్టింపబడును.'' అని చెప్పియున్నారు. దానిని సంఘములో నేను ప్రసంగించియున్నాను. ఈ మాటలు నెరవేరవలెనని నేను విశ్వసించుచు వచ్చితిని.

ఆ తరువాత వేలూరులో ఉన్న బాగాయము అను ప్రాంతమునందు కృత్రిమ అవయవములు అమర్చు చోటు నందు నాకు కృత్రిమ కాలు చేయించుకొనుటకు వెళ్ళితిని. అక్కడ కూడా "నా కాలు సృష్టింపబడును అని డాక్టర్ల వద్దను, మరియు టెక్నీషియన్ల వద్దను చెప్పితిని.

తరువాత నాకు కృత్రిమ కాలు చేయబడినది. కృత్రిమ కాలు వేసుకొని నడుచుటకును, నిలబడుటకును అలవాటు చేసియున్నారు. కృత్రిమ కాలు వేసుకొని నిలువబడిన వెంటనే ఆపరేషన్ చేయబడిన స్థలములోనుండి రక్తము కారుట ప్రారంభమయినందున అక్కడ గాయమాయెను. రెండు దినములు ఇంటిలో గాయము మాన్పుకొనుచూ మరలా అక్కడకు వెళ్ళి కృత్రిమ కాలు వేసుకొని నిలుచుటకు తర్ఫీదు చేసుకొనుచున్నప్పుడు, మరలా ఆ స్థలములో నుండి రక్తము కారుటకు ప్రారంభమై గాయపడెను. ఈలాగు రెండు నెలలు బాధపడితిని.

కాబట్టి ఒక సీనియర్ డాక్టరు నా యొద్ద "నీ కాలుకు మరలా ఆపరేషన్ చేసి రెండు అంగుళములు నరికి తీసివేయవలెను. తరువాతనే మీరు కృత్రిమ కాలు వేసుకున్నా రక్తము కారకుండా నడవగలరు." అని చెప్పిరి.

నేను డాక్టరు యొద్ద "మరలా ఆపరేషన్ వద్దు." అని చెప్పి కృత్రిమ కాలు తీసుకుని ఇంటికి వచ్చితిని. నా వెనుక వచ్చిన వారందరూ బాగయి వెళ్ళిపోయారు. అయినను నాకు మాత్రమే ఇటువంటి పరిస్థితి కలుగుచున్నదని నేను చాలా బాధపడితిని. ఇంటికి వచ్చిన తరువాత ప్రభువు యొద్ద ప్రార్థించి కృత్రిమ కాలు వేసుకుని నేనే నడుచుటకు అలవాటు పడ ప్రారంభించితిని. ఇంటికి వచ్చిన తరువాత ముందు వలె రక్తము కారుట లేదు.

తరువాత క్రీస్తు బ్రెన్హాం యొక్క వర్తమానములు చదువుచుండగా స్వస్థత దేవుని వద్ద నుండి వచ్చుచున్నది. మందులు స్వస్థతను కలిగించుట లేదని చదివినపుడు నేను మధుమేహ వ్యాధికి మందులు వేసుకొనుటకు మానివేసితిని. వాక్యము ద్వారానే స్వస్థత పొందెదనని విశ్వసించి మందులు వేసుకొనుట మానివేసితిని.

సాతాను ఆ పరిస్థితిని ఉపయోగించుకొని నా యొక్క మధుమేహ వ్యాధిని అధికముగా చేసెను. ఒక ఘట్టములో నా యొక్క ఆలోచనలే పాడుచేసి, నేను ఏమి మాట్లాడుచున్నానో, ఏమి ఆలోచించుచున్నానో అనునది కూడా నేను గ్రహించలేకపోతిని. అట్టి స్థితికి త్రోయబడితిని. అయినను నా వాక్యము సత్యము.

వాక్యము సత్యము.వాక్యము సత్యము. క్రీస్తు బ్రెన్‌హామ్ము వాక్యము సత్యము. అని ప్రకటిస్తూ ఉన్నాను. సాతాను నాకు మధుమేహ వ్యాధిని అధికముగా చేసి నా యొక్క ఎడమ కాలు పాదము నుండి మోకాలు పై వరకు ఇన్ఫెక్షన్ చేసి వాపును కలుగచేసెను. నేను డాక్టరు యొద్దకు వెళ్ళి మరలా మందు వేసుకొనియున్నాను.

తరువాత నాకు అధికముగా వాంతులు, విరేచనాలు అయ్యి, నా ఒంటి లోనుండి (పొటాషియం) ఉప్పు అధికముగా లోపించినది. దాని వలన నాకు ఎక్కిళ్ళు వస్తూనే ఉన్నాయి. మాట్లాడుట, శ్వాసించుట నాకు కుదరకుండా ఉండినది. చాలా కష్టపడితిని. నేను సి.ఎమ్.సి హాస్పటల్ నందు అడ్మిట్ చేయబడ్డాను. డాక్టర్లు నన్ను పరిశీలించి, “పొటాషియం శాతం చాలా చాలా తగ్గిపోయింది. ఏ సమయమునందయినా ఇతను చనిపోతాడు” అని చెప్పేశారు. తరువాత నాకు పొటాషియం క్లోరైడ్ ఇస్తూ వచ్చారు. నాకు ఎక్కిళ్ళు నిలిచిపోయాయి. నేను డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చియున్నాను. ఇంటికి వచ్చాక, నా కాళ్ళు నడువలేనటువంటి స్థితికి వచ్చినది. నేను సరిగా నడవలేకపోయాను.

“నాకు ఎందుకు ఈ విధమైనటువంటి కార్యములు జరుగుచున్నవి?” అని ప్రభువు వద్ద ప్రార్ధిస్తూ అడిగిన సమయమునందు క్రీస్తు బ్రెన్‌హామ్ము ఆయన సందేశము నందు, ఆయన చూచినటువంటి, మాంబా సర్పము యొక్క దర్శనము నెరవేరుటను ప్రభువు నాకు చెప్పియున్నారు.

**క్రీస్తు బ్రెన్‌హామ్ముకు కలిగినటువంటి మాంబా సర్పము యొక్క దర్శనము:**

నేను మరలా దర్శనము లోనికి వచ్చియున్నాను. నేను ఒక సహోదరునితో కలిసి ఒక రహదారి మీద కూర్చున్న విధముగా ఉన్నది. ఆ సహోదరుడు ఎవరు అని నాకు తెలియలేదు... అక్కడ అందరూ భయపడిన విధముగా కనబడియున్నది. ‘‘దేని గురించి అందరూ భయపడుచున్నారు?’’ అని అడిగియున్నాను. “భయంకరమైన ఆపద ఈ రోజు ఉన్నది. ఆ మహా మరుగైయున్న కార్యము నీ పైన దాడి చేస్తే అది మరణముగా ఉండును.” అని స్వరము వచ్చి చెప్పినది.

నేను పొదలు కదులుచున్నటువంటి శబ్ధమును విన్నాను, ఒక పెద్ద రాక్షస

పాము ఆ పొదలలో నుండి, ప్రాకుతూ వచ్చుట. నేను చూచాను. రహదారిపైకి పాకుతూ వచ్చినది. దానిని నేను చూచిన వెంటనే అది మాంబా అని గ్రహించగలిగాను. మాంబా ఒక ఆఫ్రికా పాము. అది అన్నింటి కన్నా ఎక్కువ మరణకరమయిన పాము. మాంబా కన్నా విషపూరితమైనది మరేదీ లేదు.

నేను దానిని చూశాను. అది నా వైపు కోపముగా చూసి దాని నాలుకను బయటకు చాపుతూ వచ్చినది. కాని అది నాకు దగ్గరగా వచ్చినపుడు... అది వేగముగా పరిగెత్తి వచ్చినది. తరువాత నిదానముగా, నిదానముగా నిలబడిపోతున్నది. తరువాత ఏదో దానిని పట్టుకొని నిలిపివేసినట్లుగా ఉన్నది. అందువలన నన్ను కరచుటకు దానికి వీలుపడుట లేదు. అది వేరొక ప్రక్క నుండి తిరిగి వచ్చుటకు ప్రయత్నించుచున్నది. అది మరలా నా వద్దకు వచ్చుటకు ఆరంభించి, మరలా నిదానముగా నిలబడిపోవుచున్నది. తరువాత ఆ విధముగా కదులుచూ వెనుకకు వెళ్ళిపోయినది. దాని వలన నాపై దాడి చేయుటకు దానికి వీలు పడలేదు. తరువాత అది తిరిగి నా స్నేహితుడిని చూచి, నా స్నేహితుని వద్దకు వెళ్ళినది. నేను, నా స్నేహితుడు ఆకాశము లోనికి ఎగురుతూ దానిపై నుండి దాటుతూ ఉన్నాము. అది ఆయనపై దాడి చేయుటకు ప్రయత్నించినది. “ఓ! అది ఆయనను తాకితే, ఆయన వెంటనే మరణమగును. అందరూ భయపడుటయందు ఆశ్చర్యము లేదు. ఎందుకనగా, అది మిమ్ములను దాడి చేసినట్లయితే అది వెంటనే మరణమే.” అని ఆలోచిస్తున్నాను. అది ఆ విధముగా ఆయనపై దాడి చేస్తున్నది. నేను నా చేతులను పైకెత్తి “ఓ ప్రభువా! నా సహోదరునిపై కృప చూపు.” “అది ఆయన్ను చంపేస్తుంది” అన్నాను.

తరువాత నేను ఆ విధముగా చెప్పిన వెంటనే, ఆ సర్పము నా వైపుగా తిరిగి మరలా నన్ను చూచినది. మరియు ఆ సమయమునందు నాకు పై నుండి ఒక స్వరము వచ్చినది. – “ఆ యొక్క భయంకరమైన సర్పమును బంధించుటకు నీకుఅధికారము ఇవ్వబడినది.” అని ఆ స్వరము పలికినది.

అప్పుడు నేను “కృతజ్ఞతలు ప్రభువా! ఇప్పుడు నేను ఏమి చేయవలెను?”

అన్నాను.

"నీవు ఒక కార్యము చేసి తీరవలెను. నీవు ఎంతో యదార్ధముగా ఉండవలెను." అని ఆయన చెప్పెను.

"మంచిది, దేవా! నేను యదార్ధముగా లేకపోవుటను బట్టి నన్ను క్షమించండి. నన్ను యదార్ధతను పొందుకొననివ్వండి" అన్నాను. నేను నా యొక్క చేతులను పైకి ఎత్తాను. ఏదో ఒక మహత్తరమైనది నాకు పైగా వచ్చి, నన్ను పైకి లేపినదిగా ఉన్నది. అప్పుడు నా పూర్తి శరీరమంతా ఏదో ఒకదానితో నింపబడినట్లుగా కనిపించినది.

నేను ఆ యొక్క సర్పము రావడాన్ని చూశాను. తరువాత అది నా వైపుకు రావడానికి ప్రారంభించినది కాని, అది ఆ విధముగా రాలేకపోయినది. "ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నామములో సాతానా! నేను నిన్ను బంధించుచున్నాను." అని అన్నాను. నీలం రంగు పొగ దాని నుండి బయటకు వచ్చినది. తర్వాత అది చుట్టుకొని 'S' ఆకారములో అయిపోయి, తల క్రింద పెట్టి, తలక్రిందులుగా S ఆకారములో అయిపోయి, నీలం రంగు పొగ దానిలో నుండి బయటకు వచ్చి, పడిపోయినది. దాని యొక్క తోకతో దాని తలను చుట్టుకొని అది తనంతట తానే మరణించు విధముగా చేసి... ఆ సహోదరుడు విడిపించబడ్డారు.

నేను వెళ్ళి దానిని నలిపివేశాను... నేను దానిని తాకిన వెంటనే, అది ఆ విధముగా మారి, చేతి పిడి మాదిరిగా కనబడినది. కూజా యొక్క గాజు చేతి పిడి మాదిరిగా, అది గట్టిదైన గాజు మాదిరిగా అయినది... ఆ నీలపు రంగు పొగయే జీవము. అన్ని మూలకములను అది కోల్పోయి, అది గాజు పదార్ధము వలె మారినది. దాని తరువాత మరలా ఆ స్వరము వచ్చినది. "నీవు దానిని విడుదల చేయగలవు" అని చెప్పినది. కాబట్టి, "సాతానా! నేను నిన్ను విడిపించుచున్నాను" అని అన్నాను. ఆ విధముగా జరిగిన వెంటనే, దాని లోనికి మరలా జీవము వచ్చుట ఆరంభించినది. "ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నామములో నిన్ను మరలా కట్టుచున్నాను." అన్నాను. ఆ విధముగా జరిగినప్పుడు, అది మరలా కుచించుకుని

ఆ గాజు పదార్థము వలె అయిపోయినది.

– నమ్మలేని నిజము 9,10

(ఆంగ్లము – డిసెంబరు 10–1961)

క్రీస్తు బ్రెన్‌హాము యొక్క పునరుత్థాన సందేశమును వ్రాయవలెను. ఒక మనుష్యుడు ప్రభువైన యేసు క్రీస్తు వలె సమాధి చేయబడినటువంటి మూడవ దినమున పునరుత్తానుడయ్యి, పరలోకమునకు కొనిపోబడెను. అని క్రీస్తు బ్రెన్‌హామును గూర్చి ఈ లోకమునకు బహిరంగముగా తెలియచేయుట కొరకు నేను ఆలోచించుచూ ఉన్నాను.

ఇన్ని దినములుగా క్రీస్తు బ్రెన్‌హామును గురించి తెలియచేయుచూ వచ్చుచున్నాము. కాని ఈ యొక్క సందేశము ద్వారా క్రీస్తు బ్రెన్‌హాము మరణించలేదు, ఆయన సమాధి చేయబడిన మూడవ దినమున జీవముతో లేచియున్నారు. ఇప్పుడును, జీవముతో ఉన్నారు. అను దానిని ప్రకటించుటకు, సందేశమును వ్రాయుటకు నేను సిద్ధపడుతున్నాను. కాబట్టి, సాతాను అధికమైన ఆక్రోశముతో నా పై దాడి చేయుటను ఆరంభించినది. క్రీస్తు బ్రెన్‌హాము చూచినటువంటి మాంబా సర్పము యొక్క దర్శనము నాలో నెరవేరినది.

ఈ విధమైనటువంటి స్థితి లోనికి వచ్చినప్పుడు, సందేశము తిరస్కరించబడి, సందేశకుడు చేయి విడువబడి, ఓడింపబడినవానిగా కనబడిన పరిస్థితి రావలసినదిగా ఉన్నది. కాబట్టి ఈ కార్యములు నాకు జరుగునట్లుగా దేవుడు అనుమతించియున్నారు.

నేను నా యొక్క కాలు ఖండింపబడినప్పుడు, ఒక్క కన్నీటి బొట్టును కూడా విడువలేదు. కాని, ఇప్పుడు, ఈ పరిస్థితి యందు, క్రీస్తు బ్రెన్‌హాం చూచిన మాంబా సర్పము యొక్క దర్శనము నాలో నెరవేరబడుటను చూచి, నేను తరచుగా ఏడ్చుటకు ప్రారంభించియున్నాను. కాని, తట్టుకోలేనటువంటి పరిస్థితిలో ఉన్నాను. కాని, ప్రభువే తన యొక్క జీవము గల వాక్యము ద్వారా జీవము గల ప్రసన్నత ద్వారా నన్ను ఓదార్చి, బలపరచుచున్నారు.

మాకు వివాహము జరిగినది మొదలుకొని, నా భార్య నాతో ప్రభువు యొక్క సేవను చేయుచూ వచ్చుచున్నారు. ఆకలి లోను, పస్తు లోను, వ్యాధుల లోను, బలహీనతలోను, మరణ శయ్య లోను, ఇబ్బందుల లోను, డబ్బు లేని పరిస్థితి లోను, వేసుకొనుటకు సరైన దుస్తులు లేకపోయినందు వలన, నన్ను ఒక్క సారి కూడా "సేవను విడిచిపెట్టి ఉద్యోగమునకు వెళ్ళండి" అని చెప్పినదే లేదు. "ప్రభువు మన యొక్క అవసరతలను సంధిస్తారు" అని చెప్పి, నేను అలసిపోయినటువంటి సమయములలో ఓదార్చి, బలపరచియున్నారు. ప్రభువు ఇచ్చినటువంటి ఈ యొక్క సేవలో ఇప్పటి వరకు నాకు సహాయంగా ఉంటూ వస్తూ ఉన్నారు. విశ్వాసులు మా ఇంటికి సందేశాన్ని వినడానికి వచ్చినప్పుడల్లా రాత్రి, పగలు అని చూడకుండా వారికి ప్రేమతో ఉపచారం చేసి, అన్ని అవసరతలను విశ్వాసులకు చేసి ఇచ్చేవారు. మొదటిగా ప్రభువు యొక్క కృప ఐశ్వర్యము గల హస్తము, రెండవదిగా నా భార్య యొక్క త్యాగము, సహకారముతో ఇప్పటి వరకు ప్రభువు ఇచ్చినటువంటి సేవను నేను విజయకరముగా చేస్తూ వచ్చుచున్నాను.

"ఒక మనిషికి దేవుడు రక్షణ తరువాత ఇచ్చునటువంటి ప్రత్యేక బహుమానము ఆయన యొక్క భార్య" అని క్రీస్తు బ్రెన్‌హామ్ తన యొక్క సందేశములో చెప్పియున్నారు. ఆ యొక్క వాక్యము ప్రకారముగా దేవుడు నాకు అత్యుత్తమమైన భార్యను ఇచ్చియున్నారు. అందుకొరకు నేను ప్రభువును స్తుతించుచున్నాను. ఆమేన్!



సహోదరులు థామస్ గారు
జన్మించిన ఇల్లు, కె.జి.ఎఫ్



సహోదరులు థామస్ గారు
పెరిగిన ఇల్లు, సంగమంగళం



సహోదరులు థామస్ గారు
చదివిన పాఠశాల, సంగమంగళం



సహోదరులు థామస్ గారు
చదివిన కళాశాల, కె.జి.ఎఫ్



సహోదరులు థామస్ గారు
రక్షించబడిన స్థలము
జింకానా మైదానము, బెంగుళూరు



సహోదరులు థామస్ గారు
పరిచర్యకు వెళ్ళుటకు తన అవసరతల
కొరకు ప్రార్థించిన స్థలము, కె.జి.ఎఫ్



సహోదరులు థామస్ గారు
మూడు దినములు ఉపవాసము ఉన్న
కొండ, చిత్తూరు



సహోదరులు థామస్ గారికి
వివాహము జరిగిన సంఘము,
చిత్తూరు

# సహోదరులు థామస్ గారి యొక్క చిత్రములు










# సహోదరులు థామస్ గారి యొక్క చిత్రములు









సహోదరులు థామస్‌గారు మరియు
సహోదరి జయశీలి థామస్ గారు









సహోదరులు థామస్ గారు మరియు
సహోదరి జయశీలి థామస్ గారు



1966 వ సం॥ము తీసిన చిత్రము




2009 వ సం॥రము తీసిన చిత్రము

సహోదరులు థామస్ గారు మరియు
సహోదరి జయశీలి థామస్ గారు








# సహోదరులు థామస్ గారు మరియు
# సహోదరి జయశీలి థామస్ గారు











# సహోదరి జయశీలి థామస్ గారి చిత్రములు









## మా యొక్క జీవితము మరియు పరిచర్య యందు జరిగినటువంటి సంభవములు, సాక్ష్యములు:

– సహోదరి. జయశీలి థామస్

యెహోవాయందు భయభక్తులుగలవాడెవడో వాడు కోరుకొనవలసిన మార్గమును ఆయన వానికి బోధించును. – కీర్తనలు 25:12

యెహోవా మర్మము ఆయనయందు భయభక్తులు గల వారికి తెలిసియున్నది. ఆయన తన నిబంధనను వారికి తెలియచేసెను. – కీర్తనలు 25:14

ఎడారిలోను పుష్పముల సుగంధము వెదజల్లును
లోయలోను మంచి నీరు పారును
బ్రెన్‌హాం రాజు వెనుక వెళ్ళి మోక్షమును వెదకెదను
ఆకాశంలో ధరింపజేయు కిరీటం వైపు పరిగెట్టెదను
రోజంతా బ్రెన్‌హాం రాజు వెనుకనే వెళ్ళెదను
అడవి అయినాగానీ గుట్ట అయినాగానీ వెనుకనే వెళ్ళెదను
అడవి అయినాగానీ గుట్ట అయినాగానీ వెనుకనే వెళ్ళెదను
బ్రెన్‌హాం రాజు భయము లేకుండా కాపాడెదరు
ఆకాశంలో ధరింపచేయు కిరీటం వైపు పరిగెట్టెదను

**ప్రభువు యొక్క నామమునకు స్తోత్రము కలుగును గాక**

నా యొక్క ముత్తాతగారు పాల్ బెయిలీ, ఆయన ఆర్కట్ సంఘము నందు మొదటి రివరెండుగా ఉండేవారు. ఆయన యొక్క కుమారుడు మెల్కీసెదెకు పాల్, ఆయన యెక్క కుమారుడు తంబుసామి పాల్, ఆయన యొక్క కుమారుడు జార్జ్ పాల్, నా తండ్రి. నా తల్లి పేరు జెస్సీ, ఆమె యొక్క తాతగారు రెవరెండ్ సాయర్. ఈయన చెన్నై రెడ్డిల్స్ సంఘము నందు రెవరెండుగా ఉన్నారు. నా తండ్రి మిలటరీ నందు పని చేస్తూ ఉన్నారు. నా తల్లి మునిసిపల్ నర్సుగా పనిచేస్తూ ఉండేవారు. నేను 1944 వ సం॥ము ఫిబ్రవరి 11 వ తేదీ శుక్రవారం జన్మించారు. మా యొక్క తాత నన్ను వేలూరు సి.ఎస్.ఐ సెంట్రల్ చర్చ్ నందు జయశీలి అను

పేరును పెట్టి, ప్రభువుకు నన్ను ప్రతిష్ఠ చేసియున్నారు.



నాన్న గారు టి.ఎమ్ జార్జ్ మరియు తల్లి జి.జెస్సీ

నా యొక్క తల్లిదండ్రులకు నేను పెద్ద బిడ్డను. నాకు ఇద్దరు తమ్ముళ్లు. పెద్ద తమ్ముడు పేరు జాషువా. చిన్న తమ్ముడి పేరు శల్వదాసు. మా యొక్క తల్లిదండ్రులు మమ్ములను ప్రభువు యొక్క శిక్షణలోను బోధనలోను పెంచియున్నారు. నా యొక్క తండ్రి మమ్ములను క్రైస్తవ కూటములకు తీసుకుని వెళ్ళేవారు. ఉపవాసముతో కూటములకు వెళ్ళేవారము. సహోదరులు భగత్ సింగ్, సహోదరి శారా నెళరోజ్ మరియు సహో॥లహరి వీరి యొక్క కూటములకు వెళ్ళేవారము. ఒక కూటమి నందు సహోదరి శారా నెళరోజ్ “తెల్ల చీర, బ్లూ జాకెట్‌ను ధరించుకున్న సహోదరీ! నిన్ను ప్రభువు సేవకు పిలుస్తున్నారు.” అని చెప్పియున్నారు. నేను ఇంటికి వెళ్ళి, “నేను ప్రభువు యొక్క సేవకు వెళ్తాను” అని చెప్పియున్నాను. నేను ఒకే కుమార్తెను అయినందువలన, నా యొక్క తల్లిదండ్రులు సేవకు వెళ్ళుటకు అనుమతించలేదు.

1964 వ సం॥రము నందు నేను ఒక కలను కన్నాను. ఆ కలలో ఒక కొబ్బరి తోట ఉన్నది. అక్కడ వయస్సు మళ్ళిన ఒకాయన నన్ను పిలిచియున్నారు. అక్కడ అనేకమైన గుంటలు కొబ్బరి మొక్కలు నాటుటకు సిద్ధముగా ఉన్నవి. ఆయన నాతో మొదటి గుంటలో ఈ యొక్క కొబ్బరి మొక్కను నాటమని

చెప్పియున్నారు. నేను దానిని నాటియున్నాను. దానిలో ఆ యొక్క పెద్దాయన ఒక కొమ్మకు ఒక అట్టను అంటించి 20 అని వ్రాసియున్నారు. నా తల్లిదండ్రుల వద్ద ఈ కలను చెప్పియున్నాను. వారు సరే చూద్దాము అని అన్నారు. ఆ యొక్క సమయము నందు సహో॥ సమూయేలు అను ఆయన మా ఇంటికి వచ్చి, 20వ తేదీన సహో॥లహరి చిత్తూరు నందు బాప్తిస్మము ఇస్తున్నారు. మీరు వచ్చి, బాప్తిస్మము తీసుకోండి" అని చెప్పియున్నారు. కాబట్టి, నా కుటుంబములో అందరమూ ఆయన వద్ద బాప్తిస్మము తీసుకొనియున్నాము. తరువాత ఆయన వద్ద పరిశుద్ధాత్మను పొందుకొనియున్నాము.



వివాహమునకు ముందు

నాకు ప్రభువు యొక్క సేవ చేయవలెనని ఎంతో ఆశగా ఉండేది. 1965 వ సం॥ము డిసెంబరు నెల 6 వ తేదీన మాకు వివాహము జరిగినది. వివాహ సమయంలో నేను ధరించుకొనిన బంగారు నగలు తీసివేశాను.

మాకు వివాహము జరిగిన తరువాత చిత్తూరులో సేవ చేసియున్నాము. మా యొక్క సేవ ప్రభువు పై ఆధారపడిన సేవ; మా యొక్క జీవితము విశ్వాస జీవితము.

మేము గ్రామములకు వెళ్ళి సేవ చేసి వచ్చేవారము. మేము ఎల్లప్పుడూ బైబిల్ బాగ్, బ్యాండు సెట్, చేతి ప్రతులను వెంటే తీసుకొని వెళ్ళేవారము. ఒక దినమున గ్రామమునకు వెళ్ళినపుడు, ఎండ ఎక్కువగా ఉన్నందువలన, తినడానికి ఏమీ లేనందువలన నాకు మైకం వచ్చి రోడ్డు మీదనే క్రింద పడిపోయాను. తరువాత ఆయన మోటర్ బావి వద్దకు పరిగెట్టుకొని వెళ్ళి, నీళ్ళు తీసుకొని వచ్చి ఇచ్చారు. అప్పటి వరకూ నేను రోడ్డు మీద మైకంతో పడిఉన్నాను. అప్పుడు నా

మొదటి కుమారుడు గర్భములో ఉన్నాడు.

వివాహానికి ముందు ఆయన గోధుమ రవ్వను ఉంచియున్నారు. దానిలో పురుగులు ఉన్నవి. దానిని బాగుచేసి, నీళ్లు పోసి దానిని ఉడికించుకొని తినేదానిని. కాబట్టి నాకును, బిడ్డకును రక్తము లేకుండా పోయింది. హాస్పిటల్‌కు వెళ్ళి టెస్ట్ కూడా చేయించుకోలేదు.

మేము గ్రామాలకు కాలి నడకతో వెళ్ళి, ఎండలోను, చలిలోను, వర్షము లోను, భోజనము లేకుండా పరిచర్య చేసేవారము. పది దినములు వరుసగా గ్రామములలో నివసిస్తూ పరిచర్య చేసేవారము.

నేను ఎనిమిదవ నెల గర్భవతిగా ఉన్నప్పుడు ఉమ్మ నీరు పడిపోవుట వలన ఇంటిలో ఆరు దినములు ఉన్నాను. ఆయన పరిచర్యకు వెళ్ళేవారు. నాకు సహాయం చేయడానికి ఎవ్వరూ లేరు. తరువాత మా అమ్మ గారు వేలూరు నుండి చిత్తూరుకు వచ్చి, నన్ను సి.ఎమ్.సి హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళియున్నారు. "నువ్వు, నీ బిడ్డ మరణిస్తారు" అని డాక్టరు చెప్పి, సంతకము తీసుకొనియున్నారు.

ఒక దినమున ప్రభువు నాతో, "నీవు ఇంటికి వెళ్ళు నీకు సుఖ ప్రసవాన్ని దయచేస్తాను" అని చెప్పియున్నారు.

నేను డాక్టరుతో "నన్ను డిశార్జ్ చేసేయండి. నేను ఇంటికి వెళుతున్నాను." అని చెప్పాను. వారు సమ్మతించలేదు. "ఇంటికి వెళితే, తిరిగి రాకూడదు. మరలా చేర్చుకోము" అని అన్నారు. సరే అని నేను వ్రాసి ఇచ్చేసి ఇంటికి వచ్చేశాను. ఉదయం నాకు కడుపు నొప్పి వచ్చింది. కడుపులో ఉన్న బిడ్డను మూడు ప్రేగులు చుట్టుకుని ఉన్నవి టాక్సీ తీసుకొని వచ్చి, సి.ఎమ్.సి హాస్పిటల్‌కు వెళదామని అన్నారు.

నేను "ప్రభువు నాకు సుఖ ప్రసవాన్ని దయచేస్తానని చెప్పియున్నారు" అని చెప్పాను.

నా యొక్క భర్త కూడా ప్రక్క గదిలో ప్రార్థిస్తూ ఉన్నారు. "నాకు, బిడ్డకు ఏమీ జరుగదు" అన్నాను. తరువాత బిడ్డ ఇంటిలోనే జన్మించియున్నాడు. బిడ్డ

మరణించింది అనుకొని గుడ్డలో చుట్టివేసి పెట్టియున్నారు. నా భర్త వచ్చి బిడ్డకు ప్రార్థించియున్నారు. నా బిడ్డ బ్రతికినది. ప్రభువుకు స్తోత్రము!

తరువాత ప్రభువు మమ్ములను ఆంధ్ర రాష్ట్రము చిత్తూరు వద్ద ఉన్నటువంటి పాకాల అను స్థలములో పది దినములు పరిచర్య చేయమని చెప్పియున్నారు. మా వద్ద డబ్బులు లేనందువలన, నా భర్త వివాహ సమయములో నాకు ఒక వాచ్చీ కొని ఇచ్చారు. దానిని అమ్మి ఆ డబ్బుతో పాకాలలో పది దినముల కూటమిని నడిపించియున్నాము. ఆ యొక్క సమయములో సహో॥ షన్ముగం పది దినములు సెలవు తీసుకుని మాతో కలసి పరిచర్యకు వచ్చియున్నారు.

అక్కడ మేము ఉండుటకు ఎక్కడ ఉండవలెనో మాకు తెలియలేదు. అది డిసెంబరు నెలగా ఉన్నది. మేము బయట కూటమి నిర్వహిస్తూ ఉన్నాము. అప్పుడు నా కుమారుడు బ్రెన్‌హాం మోసెస్ అయిదవ నెల బిడ్డ. మేము బిడ్డతో మంచులో నిలబడి కూటమిని జరిపించుటను చూచి, ఒక ఆయన తన భార్యను పిలుచుకొని వచ్చి, "వీళ్ళు కూటమి ముగించిన వెంటనే ఇంటికి తీసుకొనివెళ్ళు" అని చెప్పి, రాత్రి పనికి వెళ్ళిపోయారు. పది రోజులు కూడా మమ్మల్ని వారి ఇంట్లో రాత్రి ఉండమని చెప్పియున్నారు. అప్పుడు ఒక్కొక్క దినమున ప్రజలు నూరుమందికి పైగా ఎడ్ల బండ్లలో వచ్చేవారు. తరువాత దినమున మరొక వంద మంది వచ్చేవారు. అందరూ ఈయన యొక్క ప్రార్థన వలన స్వస్థత పొందేవారు. స్వస్థత పొందినవారు అక్కడే సాక్ష్యము ఇచ్చేవారు.

అక్కడ ఆంగ్లో ఇండియన్‌లు అధికముగా ఉన్నారు. వారు "ఇది ఒక కనికట్టు విద్య" అన్నారు. ఎలాగైనా సరే కూటమిని నిలిపి వేయవలెనని ఒక త్రాగుబోతుకు సారా పోసి ఈయనను కొట్టి తరిమివేయునట్లు ఉసికొల్పారు. ఆ వ్యక్తి కొట్టుటకు గట్టిగా అరుస్తూ పరిగెడుతూ వచ్చాడు. అక్కడ ఉన్న ప్రతీఒక్కరు లేచి పరిగెత్తడానికి ప్రారంభించారు; అతను ఈయన యొక్క పాదాల ముందు క్రింద పడిపోయాడు.

తరువాత దినమున ఆ యొక్క త్రాగుబోతును ఒక పంది గుడిసెలో కలుసుకొని, ఆయనకు ప్రభువైన యేసు క్రీస్తును గురించి చెప్పియున్నాము. అతను "ఆంగ్లో

ఇండియన్లు మిమ్ములను కొట్టి తరిమివేయమని చెప్పారు, నన్ను మన్నించండి" అని చెప్పి, యేసు క్రీస్తును అంగీకరించియున్నాడు. ఈ విధముగా పరిచర్య అధిక సామర్థ్యముతో నడిచినది. సాతానులు పారిపోయేవి, గ్రుడ్డి వారు అప్పుడే చూపు పొందియున్నారు. చెవిటివారు విన్నారు, మూగవారు మాట్లాడారు. రక్త స్రావము నిలిచిపోయినది. ఈ విధముగా పరిచర్య సామర్థ్యంతో నడచినది.

తరువాత మరొక దినమున ఒక గ్రామంలో ఈయన సందేశము ఇచ్చుచుండగా, ఒక భయంకరమైన మాంత్రికుడు అక్కడకు వచ్చియున్నాడు. అతడిని చూడగానే అందరూ తారుమారుగా పరిగెట్టియున్నారు. కూటమి అధిక సామర్థ్యముతో నడుచుచున్నది. ఈయన సందేశమును ఇచ్చుచున్నప్పుడు కన్నులు మూసికొని సందేశం ఇస్తారు. అప్పుడు ఆ మంత్రవాది నాతో: "ఈయన పేరేమిటి?" అని అడిగాడు. నేను ఈయన యొక్క పేరును చెప్పియున్నాను. అతడు ఈయన కాలిక్రింద మట్టిని తీసికొని మంత్రము చేస్తాను అని చెప్పి మంత్రించాడు, అతడు చేయగలిగినంతటినీ ఏదేదో చేశాడు.

నేను భయముతో ఈయన దగ్గరకు వెళ్ళి, "మంత్రవాది మీకు మంత్రం చేస్తున్నాడు" అని చెప్పాను. అందుకు ఈయన "నేను నిన్ను కన్నులు మూసుకుని ప్రార్థించమనే చెప్పాను... నీవు ఎందుకు కనులు తెరిచావు, ఎవ్వరూ నన్ను ఏమీ చేయలేరు" అని చెప్పి సందేశమును కొనసాగించారు. ఈయన తమిళ సందేశమును ఇస్తే దానిని సహో॥షన్ముగం గారు తెలుగులో భాషాంతరము చేసియున్నారు. కూటమి జరిగి ముగిసిన వెంటనే ఆ మంత్రవాది ఈయనను ఏమీ చేయలేకపోవడం వల్ల, ఈయనకు నమస్కారం అని చెప్పి, తనకు ఒక చేతిపత్రిక కావాలని అడిగి తీసుకొని వెళ్ళియున్నాడు.

సాతాను మమ్ములను పరిచర్య నుండి మార్గము తప్పించుటకు ప్రయత్నించియున్నాడు. నాకు భయంకరమైనటువంటి టైఫాయిడ్ జ్వరము, డయేరియా వచ్చి బాగా కష్టపడియున్నాను. అయిదు దినములు గడిచిన తరువాత, ప్రభువు మమ్ములను ఆంబూరు నందు పది దినములు కూటమి జరిగించమని

చెప్పియున్నారు. డబ్బు కొరకు ఏమి చేయాలి అని తెలియనందు వలన ప్రభువు యొక్క చిత్తమునకు అప్పగించుకుని ప్రార్థించియున్నాము. ఒక దినమున మేము బయటకు వెళ్ళినప్పుడు మీనయ్య అను ఒక పోలీస్ ఇన్స్పెక్టరు మేము ప్రభువు యొక్క సేవ చేయుచున్నాము అని తెలుసుకొని, మమ్ములను ఆయన యొక్క ఇంటికి పిలుచుకొని వెళ్ళి, ఒక కవరులో వంద రూపాయలు పెట్టి, మా యొక్క పరిచర్యకు ఇచ్చియున్నారు. ఆ డబ్బును తీసికొని మేము ఆంబూరు వెళ్ళియున్నాము. మేము ఆంబూరు బస్ స్టేషనులో దిగినప్పుడు రాత్రి 10 గం॥లు అయినది.

మేము ఎక్కడికి వెళ్ళవలెను అని తెలియక ప్రభువుతో "ప్రభువా! మేము మీ యొక్క వాక్యమునకు లోబడి, ఇక్కడకు వచ్చియున్నాము. ఇప్పుడు ఎక్కడకు వెళ్ళవలెను అని మాకు తెలియడము లేదు. అని ప్రార్థించియున్నాము.

ప్రభువు "మీరు రైలు రోడ్డులో ఒక గుహ లాంటి కొంచెము దూరము వెళ్ళుము. అక్కడ అడవి దగ్గరలో స్మశానంలో ఒక చిన్న గోడ ఉంటుంది. అక్కడ నీ యొక్క భార్యను కూర్చొనబెట్టు" అన్నారు.

మేము ప్రభువు చెప్పిన స్థలమునకు వెళ్ళియున్నాము. అక్కడ నన్ను కూర్చొనబెట్టి, బిడ్డకు పాల డబ్బా, వేడి నీళ్ళు అన్నీ తీసుకొని వస్తాను అని చెప్పి నన్ను ఆ యొక్క చిన్న గోడ వద్ద విడిచిపెట్టి వెళ్ళియున్నారు. అక్కడ భయంకరమైన చీకటిగా ఉన్నది. నేను ఎక్కడ ఉన్నాను, బిడ్డ ఎక్కడ ఉన్నది అని తెలియనటువంటి అంత కటిక చీకటి చోటుగా ఉన్నది అది. తరువాత బిడ్డను నా ఒడిలో పెట్టుకొని బూడిద, మట్టిలో కూర్చొని ఉన్నాను. సుమారు రాత్రి 11 గం॥ల సమయములో ఆ యొక్క స్మశానం నుండి ముగ్గురు మంత్రవాదులు వచ్చి, ఎవరమ్మా అది! అని నన్ను కొట్టినట్టు అడిగియున్నారు. నేను ఎక్కడ ఉన్నాను అని నాకు తెలియలేదు.

నేను బదులు ఏదీ ఇవ్వకుండా మౌనముగానే ఉండి ప్రార్థించియున్నాను. వారు కొంచెము జరిగి పడుకొనియున్నారు. కొంచెము సమయములో నా యొక్క భర్త చీకటిలో దారి తెలియక చుట్టూ తిరిగి అక్కడికి వచ్చియున్నారు. ఆయన యొక్క కాలు ఆ మంత్రవాదులు మీద పడి, ఈయన ఎవరు అని నన్ను అడిగినారు.

నాకు ఏమీ చెప్పుటకు తెలియలేదు. వాళ్ళు మా యొక్క గ్లాసు, స్పూను, ప్లేటు మొదలయినటువంటి వాటిని తీసుకొనియున్నారు. ఆ సమయములో ఒక మనుష్యుడు లాంతర్లు అమ్మేసి తన మార్గానికి చేతితో ఒక లాంతరును తీసుకుని వెళుతున్నాడు. నేను నా భర్తతో మీరు ఆ మనిషి వద్దకు వెళ్ళి, "డబ్బులతో ఆ దీపమును కొని తీసుకొని రండి. అప్పుడే బిడ్డకు పాలు కలిపి ఇవ్వడానికి కుదురుతుంది" అని చెప్పాను.

ఈయన ఆ మనిషితో మాట్లాడి, ఆ దీపమును తీసుకొని వచ్చియున్నారు. ఉదయము పొద్దు పొడిచిన వెంటనే, అక్కడి నుండి నడుచుకుంటూ వెళ్ళియున్నాము. అప్పుడు రెండు ఫర్లాంగుల దూరములో, వయసయిన ఒక అమ్మ వీధిలో నిలబడియున్నారు. ఆ అమ్మకు ప్రభువు కలలో "ఒక సేవకుడు, ఆయన భార్య ఒక చిన్న బిడ్డను ఎత్తుకొని ఈ మార్గములో రేపు ఉదయమున వస్తారు. వారికి ఇడ్లీయు, వేరు శనగ చట్నీ చేసి ఇవ్వు." అని చెప్పియున్నారు.

మేము ఉదయాన్నే బిడ్డను ఎత్తుకొని ఆ మార్గములో వెళ్ళుచున్నప్పుడు, ఆ యొక్క వయసయిన అమ్మ మాతో "నేను మీ కొరకే వీధిలో ఎదురుచూచుచున్నాను. ప్రభువు నా యొక్క కలలో మీకు ఉదయము ఆహారము చేసి ఇవ్వమని చెప్పియున్నారు." అని మమ్ములను పిలుచుకొని వెళ్ళి వారి యొక్క గుడిసె ఇంటికి తీసుకెళ్ళి ఉదయము ఆహారాన్ని ఇచ్చియున్నారు.

తరువాత మాకు ఎక్కడికి వెళ్ళి కూటమిని నడిపించవలెను అని తెలియలేదు. ప్రభువు వద్ద ప్రార్థించి, బిడ్డను ఎత్తుకుని వెళ్ళుచున్నప్పుడు మాకు తెలిసిన వయసయిన సహోదరి ఒకామె మునిసిపల్ హాస్పిటల్ నందు పని చేస్తూ ఉన్నారు

ఆమె మమ్ములను చూచిన వెంటనే "మీరు ఎక్కడకు వెళ్ళుచున్నారు? నీ భార్యకు జ్వరము అధికముగా ఉన్నది. వారికి నడవడానికి కూడా వీలు లేదు" అని అడిగియున్నారు.

మేము "అంబూరులో పది దినములు పరిచర్య చేయుటకు వచ్చియున్నాము,"

అన్నాము.

"మీరు ఎక్కడ ఉండి కూటమి జరిగించబోతున్నారు?" అని అడిగారు.

మేము "తెలియదు" అని చెప్పాము.

వెంటనే ఆమె "మా ఆస్పత్రిలో ఒక గదిలో మంచము ఒకటి ఉన్నది. దానిలో మీరు మీ భార్యను ఉంచవచ్చు. మీరు ఆస్పత్రిలో ఉంటూ కూటమి జరిగించండి." అని చెప్పి, మమ్ములను పిలుచుకొని తీసుకొని వెళ్ళియున్నారు.

మేము అక్కడకు వెళ్ళి కూటమిని గురించి తెలియచేశాము. కూటమి ఆస్పత్రి కాంపౌండ్ ప్రక్కనే పది దినములు జరిగినది. ప్రభువు ఆశ్చర్యముగా అంబూరు నందు కూటమిని జరిగించుటకు సహాయం చేసియున్నారు. నాకు ఆరోగ్యము సరి అవ్వకపోవడము వలన నన్ను, బిడ్డను గదిలో మూసి ఉంచి ఈయన కూటమి ముగించిన వెంటనే, జట్కాలో అనేక స్థలములకు వెళ్ళి వ్యాధి గ్రస్థులకు ప్రార్థించి రాత్రి 12 గం॥లకు వచ్చేవారు. అంతవరకు నేను, నా కుమారుడు తినకుండా ఉండేవాళ్ళము. పాలు కలిపి బిడ్డకు పెట్టేసి వెళ్ళిపోయేవారు. ఆ యొక్క పాలు తీసుకుని బిడ్డకు ఇచ్చుటకు మంచము మీద నుండి లేవడానికి కూడా నా వల్ల కాలేకపోయేది. బిడ్డ ఏడ్చి, ఏడ్చి అలాగే నిద్ర పోయేవాడు.

రాత్రి 12 గం॥కు ఈయన వచ్చి, బిడ్డకు పాలు కలిపి ఇచ్చి, నాకు ఆహారము ఇచ్చేవారు. నా యొక్క బట్టలను ఆ రాత్రే ఉతికేవారు. విశ్రాంతి లేకపోవడం వలన ఈయన కూడా బలహీనముగా ఉన్నారు.

మా యొక్క తండ్రి నన్ను చూచుటకు అంబూరు వచ్చారు. నాకు మాత్రలను కొని ఇచ్చారు. నేను మాత్రలను తినను. ఒక రోజు ఆయన నా యొక్క పరిస్థితి సరిగా లేకపోవడాన్ని చూచి టాక్సీలో నన్ను వేలూరుకు తీసుకొని వెళ్ళియున్నారు. నా యొక్క తల్లి, తమ్ముళ్ళు నన్ను గుర్తు పట్టలేని పరిస్థితికి నా పరిస్థితి బాగోకుండా ఉన్నది. తరువాత నన్ను గవర్నమెంట్ ఆస్పత్రిలో చేర్చియున్నారు. నా ఆరోగ్య పరిస్థితి ఒంటి నిండా పుండ్లు వచ్చి, "మెదడులోను, జాయింట్లులోను వ్యాధి అధికముగా బాధించినది. కాబట్టి, 24 గం॥ల సమయములో నీవు చనిపోతావు"

అని డాక్టర్లు చెప్పియున్నారు.

నా బిడ్డ జ్ఞాపకము కూడా లేకుండా ఉన్నాను. మూడు నెలలు నేను ఆస్పత్రిలో ఉన్నాను. తరువాత డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చేటప్పుడు నా తండ్రి గారు, మిగతా వారును నన్ను ఎత్తుకొని వచ్చారు. ప్రభువు నాకు పూర్ణ స్వస్థతను ఇచ్చియున్నారు. ప్రభువుకు స్తోత్రము!

తరువాత మేము మరలా చిత్తూరుకు వెళ్ళియున్నాము. అక్కడ మేము ఉన్న ఇంటి యొక్క అద్దె 15 రూ॥లు. ఆ యొక్క ఇంటి వారు మమ్ములను ఖాళీ చేయమని చెప్పియున్నారు. బిడ్డను మేము ఎత్తుకొని చేతిలో పైసా లేకుండా భారీ వర్షములోనే ఇంటిని వెతికాము. మాకు ఇల్లు అద్దెకు ఎక్కడా దొరకలేదు. తరువాత ఒక చిన్న సందు చివర ఒక పశువుల పాక ఉన్నది. అదే మాకు 20 రూ॥లు అద్దెకు లభించినది. అక్కడే నివసించి పరిచర్య చేసియున్నాము.

ఒక సారి మేము గ్రామమునకు వెళ్ళే సమయము నందు పెద్ద వర్షము కురుస్తున్నది. సహో॥ షన్ముగం గారు మాతో పాటు వచ్చియున్నారు. ఆ స్థలములో వర్షమునకు తల దాచుకొనుటకు ఒక చెట్టు కూడా లేదు. మేము రోడ్డు మీద నడిచే గ్రామమునకు వెళ్ళియున్నాము. మేము అందరము వర్షములో తడిచిపోయాము. మేము వెళ్ళిన వెంటనే నేను పెట్రోమాక్స్ వెలిగించి, బాండు వాయించి పాట పాడాను. జనము అందరు వచ్చి కూడే వరకు పాట పాడుతూనే ఉన్నాను. అప్పటి వరకు ఈయన ప్రార్థిస్తూ ఉన్నారు. బిడ్డను రోడ్డులో ప్రక్కగా పడుకొనబెట్టాము. కూటమిని ముగించిన తరువాత వ్యాధిగ్రస్తులకు ప్రార్థించారు. వారు ఆ స్థలములోనే స్వస్థత పొంది సాక్ష్యము చెప్పారు. తరువాత అక్కడ, ఒక గుడిసెలో మమ్ములను ఉండమన్నారు. మధ్యరాత్రి సమయములో బిడ్డకు అధికముగా జ్వరము వచ్చినది. మేము ప్రభువు దగ్గర బిడ్డను అప్పగించి ప్రార్థించియున్నాము. పొద్దు పొడిచే లోపు బిడ్డకు పూర్ణ స్వస్థత లభించినది. ప్రభువుకు స్తోత్రము!

మేము చిత్తూరులో ఉన్న సమయములో పెద్ద కుమారునికి 11 వ నెల, అప్పుడు అతిసారము వలన వాంతులు, విరేచనాలు అధికముగా అయ్యి అతను

మరణించాడు. అప్పుడు, నా కుమార్తె ఏంజెల్ కడుపులో ఉండడం వలన నేను మరలా లేవలేకుండా మంచము మీదనే పడుకొని ఉన్నాను. తినుటకు ఏమియు లేనందు వలన ఆ విధముగా జరిగినది. అతను మరణించిన దానిని చూచి ఈయన గోడ మీద తలను గుద్ది కొట్టుకొన్నారు. ఆ గోడ మట్టి గోడగా ఉన్నది. దానిలో ఉన్న గాజు సీసా ముక్క ఈయన నుదిటి మీద గుచ్చుకొని రక్తము చిందినది. ఈయన ప్రభువు దగ్గర "నేను మీ కోసము నా పనిని విడిచి వచ్చాను. నా బిడ్డ ఈ విధముగా మరణించినదే" అని ఏడుస్తూ ప్రార్థించియున్నారు. తరువాత కొంచెం సమయం గడిచిన తరువాత బిడ్డకు ప్రాణం వచ్చినది. ప్రభువుకు స్తోత్రం!

నాకు రెండవ ప్రసవము సమీపించినది. నా యొక్క తల్లి నర్సుగా ఉండుట వలన ఆమె వాళ్ళ యొక్క డాక్టరు వద్దకు నన్ను తీసుకుని వెళ్ళి, చూపించారు. డాక్టర్లు నా పరిసర్థితి చూచి, "ఒంటిలో రక్తము లేదు. చాలా బలహీనముగా ఉన్నది" అన్నారు. ఆ యొక్క బలహీనతలోనూ నేను ఈయనతో గ్రామము, గ్రామముగా నడుచుకుంటూనే వెళ్ళి పరిచర్య చేసేదానను. ఇంత బలహీనత మధ్యలోనూ ప్రభువు సుఖముగా రెండవ ప్రసవములో బిడ్డ ఏంజల్ ను ఇచ్చియున్నారు. ప్రభువుకు స్తోత్రం!

ఒక దినమున మేము సేవకు వెళ్ళియున్నాము. రెండవ బిడ్డకు పాలు లేకపోవడము వలన ఏడుస్తూనే ఉన్నది. పాలు కొనుటకు చేతిలో డబ్బులు లేవు. పది కి॥మీ॥ కు పైగా మేము నడిచే వెళ్ళినాము. అప్పుడు వేలూరులో నుండి నా తమ్ముడు జాషువా మమ్ములను చూచుటకు చిత్తూరుకు వచ్చియున్నారు. ఇంటిలో మేము లేనందు వలన మా తమ్ముడు కిటికీ మార్గము గుండా ఇంటిలో చూచినప్పుడు, అన్ని పాత్రలలోను దుమ్ము పడియున్నది. పొయ్యిలో కుక్క, పిల్లి పడుకున్నవి. పొయ్యి వెలిగించి చాలా దినములు అయ్యి ఉన్నదానిని ఆయన చూచి ఏడుస్తూ ఉన్నారు. ఆ సమయములో మేము పిల్లల్ని ఎత్తుకొని ఇంటికి వచ్చియున్నాము. పిల్లలు ఏడవడాన్ని చూచి, నా తమ్ముడు కూడా ఏడ్చియున్నాడు.

తరువాత నా తమ్ముడు కొట్టు దగ్గరకు వెళ్ళి, పాలు మరియు కిరాణా సామాన్లు తీసుకొని వచ్చి, బిడ్డలకు పాలు, మాకు భోజనము చేసి పెట్టియున్నారు. ప్రభువు జీవించుచున్నారు.

మేము చిత్తూరులో ఉన్నప్పుడు నాకు కన్ను నెప్పి. కన్ను తెరచుటకు వీలు లేకుండా ఉన్నది. పెద్ద కుమారునికి డయేరియా. కుమార్తెకు ఎక్జిమా. ముగ్గురమూ కష్టపడుతూ ఉన్నాము. నా భర్త ప్రభువు యొక్క సేవ కొరకు వెళ్ళియున్నారు. నేను ఇద్దరు బిడ్డలను ఒడిలో పెట్టుకొని, “ఆహా! ఏమి ఆనందం!! పరలోకానందం!!” అను పాటను పాడుతూ ఉన్నాను. అప్పుడు విశ్వాసి అయిన తల్లి ఒకామె కిటికీ మార్గము గుండా నన్ను చూచి, పిలిచియున్నారు. లేచి వెళ్ళలేక అక్కడే ఉన్నాను. ఆ అమ్మ లోపలికి వచ్చి, “ఇంత ఉపద్రవములలో కూడా నీవు ఈ పాటను పాడుతూ ఇంత సంతోషముగా ఉన్నావే!” అని చెప్పి ఇంటికి వెళ్ళి తినుటకు ఆహారము తెచ్చి ఇచ్చారు. ప్రభువుకు స్తోత్రం!

మేము చిత్తూరులో పరిచర్య చేసేటప్పుడు మొదటి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ సమయము నందు మేము చెన్నై లో నుంగంబాక్కం అను స్థలము నందు పరిచర్య చేయడానికి వెళ్ళాము. నుంగంబాక్కం నుండి సైదాపేటకు వెళ్ళి, అక్కడ సహోదరి వేస్క్రిన్ ఇంటి యందు కూటములను ఒక్కొక్క వారము నడిపించేవారము. అక్కడ కానుక పెట్టి ఉండదు. ఎవ్వరూ దశమభాగము ఇచ్చేవారు కాదు. ఇబ్బందికరమైన పరిస్థితులలో మేము అక్కడకు వెళ్ళి కూటమి నడిపించి వచ్చేవారము. మేము తిన్నామో, లేదో అని అడిగేవారు ఎవ్వరూ లేరు. కొన్ని సార్లు ఎలక్ట్రిక్ రైలులో వెళ్ళుటకు డబ్బులు లేక నుంగంబాక్కం నుండి సైదాపేట వరకు నడిచే వెళ్ళి, కూటమిని జరిగించి వచ్చేవారము. రెండు చేతుల్లోనూ పిల్లలను ఎత్తుకొని, రాత్రులలో దండవాళం మార్గములో వర్షములోనే తడుచుకుంటూ వెళ్ళి కూటమి జరిగించి తరువాత అదే ముర్గములో నుంగంబాక్కానికి వచ్చేవారము.

ఆ సమయములో ఇంటిలో మా వద్ద కొంచెం పప్పు ఉన్నది. అది నేను తీసికొని వెళ్ళి ఒక కిరాణా కొట్టు దగ్గర కొంచెం బియ్యం అడిగియున్నాను. ఆ

కొట్టు ఆయన నాకు సంచి నిండా బియ్యము ఇచ్చియున్నారు. ఆ బియ్యము వండుటకు మా వద్ద స్టవ్‌లో కిరసనాయిలు లేదు. పాత చిరిగిపోయిన పేపరును మండించాము నీళ్ళు సరిగ్గా వేడి ఎక్కలేదు. దానిలోనే బియ్యం వేసి, సరిగ్గా ఉడకకుండా ఊరిన బియ్యమును పిల్లలు, మేము తినియున్నాము. ఉప్పు కూడా కొనడానికి వీలు లేని పరిస్థితులలో ఉప్పు లేకుండా కేవలము అన్నము మాత్రమే తినియున్నాము. అనేక సమయములలో భోజనము లేకుండా ప్రార్థించుకుంటూ పస్తులతో మేమును, పిల్లలును పడుకునేవారము.

సహో॥ రవి కుమార్ గారు నుంగబాక్కం లో ఉన్నారు. ఆయన యొక్క ఇంటిలో ఒక్కొక్క బుధవారము బైబిలు స్టడీ నడిపించేవారము. ఒక సారి సహో॥ రవి కుమార్ నా భర్తను ఒక బుధవారము గ్రంథ పాఠాన్ని నడిపించుటకు ఈయన్ను పిలుచుటకు మా ఇంటికి వచ్చియున్నారు.

అప్పుడు నేను ఆయనతో “మేము కొన్ని దినములుగా భోజనము చేయకుండా ఉంటున్నాము. నా భర్త కూడా బలహీనముగా పడుకునే ఉన్నారు. కాబట్టి ఆయన కూటమి నడిపించుటకు కష్టము” అని చెప్పియున్నాను.

అప్పుడు సహో॥ రవి కుమార్ మమ్ములను హోటలుకు తీసుకుని వెళ్ళి, దోశలు కొని ఇచ్చి తరువాత కూటమి నడిపించుటకు మమ్ములను ఆయన ఇంటికి తీసికొని వెళ్ళియున్నారు. తరువాత ఆయన ఇంటి వీధి చివర ఒక కిరాణా కొట్టు ఉన్నది. రాత్రి సమయములో అక్కడ పాలు అమ్ముతారు. అక్కడ నా భర్తను తీసుకుని వెళ్ళి షాపు ఆయన దగ్గర ఆయన్ను పరిచయము చేసి “ఈయన వచ్చి అడిగినప్పుడు ఈయనకు అవసరము అయిన దానిని ఇవ్వుము” అని అన్నారు.

తినడానికి ఇంటిలో ఏమీ లేదు. ఎప్పుడు, చీకటి పడుతుంది ఎప్పుడు దుకాణము తెరుస్తారని చూస్తూ ఉండేవారము. దుకాణం తెరిచిన తరువాత అక్కడకు వెళ్ళి వేరు శనగ మిఠాయి, రెండు కప్పుల పాలు తీసుకొని వచ్చి మేమును పిల్లలును తిని పడుకునే వారము. ఈ విధముగా అనేక రోజులను మేము గడిపియున్నాము.

ఈ విధముగా నుంగంబాక్కము నందు కొన్ని నెలలు పరిచర్య చేసి, తరువాత తిరునెల్వేలీ నందు ఉన్నటువంటి నజరేతు నందు పరిచర్య చేయుటకు వెళ్ళియున్నాము. అక్కడ మేము మూడు దినములు కూటమిని నడిపించియున్నాము. వేరే దేశములలో ఉండే వాళ్ళు ఏడు సంఘములలో ఉన్నవారును కూటమికి వచ్చియున్నారు. తరువాత మా కూటమి నందు కలుసుకున్న వారిని వారి యొక్క సంఘములో చేర్చుకొనలేదు. అందరూ మన్నించమని ఉత్తరము వ్రాసి ఇస్తేనే సంఘములోనికి రావలెను అని చెప్పినారు.

ఎనిమిది, తొమ్మిది నెలలుగా ఇంటి అద్దె కట్టుటకు కుదరక, ఇద్దరు పిల్లలూ భోజనం లేక అధికముగా కష్టపడియున్నారు. అక్కడ నీటి కరువు అధికముగా ఉన్నది. ఈయన కొలను, చెరువుల వద్దకు వెళ్ళి బట్టలను ఉతికి వచ్చేవారు. ఆ స్థలములలోనూ కొన్ని రోజులకు నీరు ఎండిపోయినది. త్రాగుటకునూ నూతిలో నీరు లేకుండా పోయినది. చాలా కష్టపడియున్నాము. మేము మా ఇంటి యందు కూటమి జరిగించియున్నాము.

మేము పాట పాడి ప్రార్థించుటను ఒకాయన చూస్తూ ఉన్నారు. ఆయన ఒక దినమున ఒక మూట బియ్యమును ఇచ్చియున్నారు. దానిని ఈయన వద్దు అని చెప్పినారు. కాని ఆయన దానిని ఇచ్చివేసి వెళ్ళిపోయారు. ఆ బియ్యమును వండుటకు నీళ్ళు లేవు. పుల్లలు లేవు. అక్కడ క్రింద ఉండేటటువంటి ఎండిపోయిన బోప్పాయి ఆకులతోను, మరియు రాలిన ఆకులను తీసికొని వచ్చి వాటిని మండించినా కాని బియ్యము ఉడకదు. నానిన బియ్యమును మాత్రమే మేము తినేవారము.

ఆ ఊరిలో అందరూ క్రైస్తవులే. అక్కడ ఏడు సంఘములు ఉన్నవి. 'బూర' అను సంఘము ప్రక్కన మేము ఉన్నాము. మేము క్రొత్తగా అక్కడకు వెళ్ళి, ప్రభువైన యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము ఇచ్చి, పరిచర్య చేయుట వలన అక్కడ ఉండేవారు మమ్ములను నరికివేయుటకు ఒక హంతకుని వద్ద చెప్పియున్నారు. ఒకటి చంపివేయాలి, లేదా కొట్టి ఊరు విడిచివేయుటకు తరిమివేయాలి అని ఆయన వద్ద చెప్పియున్నారు. దీని గురించి మాకు తెలియదు. మేము గ్రామములకు

వెళ్ళి, ప్రసంగించుచూ ప్రభువయిన యేసు క్రీస్తు యొక్క నామములో బాప్తిస్మము ఇచ్చి, రాత్రి ఇంటికి వచ్చియున్నాము.

అప్పుడు అంతా మమ్ములను కొట్టి చంపుటకు బ్రిడ్జి క్రింద దాగుకొనియున్నారు. మాకు ఇదంతా తెలియదు. తరువాతే తెలిసింది. ఆ హంతకుడే మాతో చెప్పి మన్నించమని అడిగియున్నారు.

ఎండా కాలములో ఒక రోజు రాత్రి ఇంటికి తాళం వేసి బయట పడుకునేవారము. ఆ పరిసరము బహిరంగముగా ఉండేది. ఈయన, పెద్ద కుమారుడు నిద్రపోయారు. కుమార్తె నిద్ర పోలేదు. కాబట్టి నేను, బిడ్డను ఒడిలో పడుకోబెట్టుకొని ఉన్నప్పుడు రాత్రి సుమారు తొమ్మిది గం॥లకు అయిదుగురు పెద్ద పట్టా కత్తిని తీసుకొని వచ్చి, పెద్ద టార్చ్ లైట్ వేసుకొని, ఎవరు పాస్టరు థామస్? ఆయన్ను, ఆయన యొక్క భార్య, బిడ్డలను ముక్కలు, ముక్కలుగా నరికేస్తాను అని రాత్రి తొమ్మిది నుండి పదకొండు గం॥ల వరకు మా ఇంటి వైపు అరుస్తూ ఉన్నారు. నేను ఈయనను లేపి, “మీ పేరు చెప్పి, అరుస్తూ ఉన్నారు. బయట పడుకుని ఉన్నవారు అందరూ లోపలికి వెళ్ళిపోయారు. మనము కూడా లోపలికి వెళ్ళిపోదాము” అని చెప్పాను.

ఈయన నిద్రలోనే “ఎవరూ మనల్ని ఆ విధముగా చేయలేరు నీవు భయపడవద్దు.” అని చెప్పివేసి నిద్ర పోయినారు.

వీధి అంతా నిశ్శబ్ధముగా ఉన్నది. ఒకాయన ఒక పెద్ద రాయిని ఆయన మీద వేయుటకు ఎత్తుకొని వచ్చియున్నాడు. ఆయన నడుముకు పట్టా కత్తి ఉన్నది. బయట ఎదురు కంచె ఉన్నది. ఆయన దానిని కాలితో త్రొక్కి క్రింద పడవేసి రాయిని తీసుకొని పరిగెత్తుకొని వచ్చియున్నాడు. ఆ ఇంటిలో ఒక నల్ల కుక్క ఉండేది. ఆ కుక్క ఆయన కాలును కరిచేసింది. ఆయన ఆ రాయిని క్రింద పడవేశాడు. మేము వెంటనే పిల్లలను ఎత్తుకొని లోపలికి వెళ్ళి తలుపుకు తాళము పెట్టాము. వారు మరలా వచ్చి, తలుపు బలముగా కొట్టి తెరుచునట్లు కేకలు పెట్టారు. మేము లైటును ఆర్పివేసియున్నాము. అప్పుడు కిటికీ గుండా మేము

ఎక్కడ ఉన్నామని టార్చ్ లైటు వేసి చూశారు.

నేను భయపడిపోయి పిల్లలను త్రొక్కివేశాను. ఆయనతో "నేను వెనుక వైపుగా పరిగెత్తుతాను" అన్నాను. ఈయన "పరిగెట్టవద్దు. అయిదుగురును ఇంటి చుట్టూ ఉన్నారు" అని చెప్పారు.

మేము కిచెన్ లో మోకాళ్ళు వేసి ప్రార్థించియున్నాము. అప్పుడు ప్రభువు "మిమ్ములను శత్రువుల యొక్క చేతుల నుండి విడిపిస్తాను" అని చెప్పియున్నారు. అప్పుడు కూడా నేను భయపడుతూ ఉన్నాను. ఉదయ కాలము మూడు గం॥ల సమయము వరకు పోరాటము చేసియున్నారు. మేము మౌనముగా ప్రార్థిస్తూనే ఉన్నాము.

మా ఇంటి హక్కుదారుడు ఆ యొక్క హంతకుడి మేనమామ. అతను అప్పటికే మూడు హత్యలు చేసియున్నాడు. మా యొక్క ఇంటి యజమాని ఇంటికి మా ఇంటికి మధ్య ఒక తలుపు ఉండేది. ఆ ద్వారము గుండా మేము వారి ఇంటికి వెళ్ళిపోయాము. మేము వారి మేనమామ ఇంటిలో ఉన్నదానిని ఆయన తెలుసుకొని అక్కడకు కూడా వచ్చి, గలాటా చేసి తలుపు తట్టి, "వాళ్ళను బయటకు పంపు వారిని మేము చంపివేస్తాము." అని గలాటా చేసియున్నారు.

మా ఇంటి ఓనరు బయటకు వెళ్ళి, వారితో "మీరు రేపొద్దున్న వచ్చి, వారిని ఏమి కావాలన్నా చేసుకొనండి. ఇప్పుడు ఏ సమస్య వద్దు'' అని వారిని సమాధానపరచి పంపివేసియున్నారు.

ప్రభువు ఆ క్రొత్త స్థలము నందు మూర్ఖులయినటువంటి ప్రజల నుండి మమ్ములను కాపాడియున్నారు. ప్రభువు నామమునకు స్తోత్రములు!

తరువాత దినము ఈయన రోడ్డు మీదకు వెళ్ళినప్పుడు, ఆ హంతకుడు పరిగెత్తుకుంటూ వచ్చి, ఈయన కాళ్ళ మీద పడి "నేనే మీ ఇంటిలో సమస్య చేసియున్నాను. నన్ను మన్నించండి. మరలా అలా చేయను" అని అన్నాడు. "అప్పటికే మూడు స్థలములలో రాత్రి పూట వచ్చేటప్పుడు మిమ్మల్ని నరికివేయాలని ఉన్నాను. దేవుడు నాకు ఆ విధముగా చేయుటకు అవకాశము ఇవ్వలేదు'' అన్నాడు.

కొన్ని దినములు అక్కడనే పరిచర్య చేసి, చెన్నైలో ఉన్నటువంటి కొడంబక్కానికి వచ్చియున్నాము.

మేము తిరునెల్వేలీ నందు పరిచర్య చేయుచున్నప్పుడు. మేము ఒక దినమున పరిచర్య చేయుటకు ఒక ఊరికి వెళ్ళవలసినదిగా ఉన్నది. ఆ దినమున బందు (strike) కారణంగా బస్సు, ఆటో ఏదీ వెళ్ళడము లేదు కాబట్టి, మేము మొదటి ఇద్దరు బిడ్డలను ఎత్తుకుని, బాండు సెట్టు మెదలైనవి అన్నీ మోసుకొని నడిచే వెళ్ళినాము అప్పుడు ఆ మార్గము గుండా అనేక క్రొత్త జీపులు వెళుతూ ఉన్నవి.

అప్పుడు ఈయన "ఈ జీపులు ఖాళీగా వెళ్ళుచున్నాయే, మనల్ని ఎక్కించుకుని వెళితే బాగుంటుందే" అని నాతో చెప్పియున్నారు. అన్ని జీపులు మమ్ములను దాటుకుని వెళ్ళిపోయి ఉన్నవి. హఠాత్తుగా ఒక జీపు మాకు ఎదురుగా వచ్చింది, ఈయన "ఈ జీపు మనలను ఎక్కించుకొని వెళ్ళుటకే వస్తున్నదా ఏమిటి!" అని నాతో చెప్పియున్నారు. అదే విధముగా ఆ యొక్క జీపు మా దగ్గరగా వచ్చి, నిలబడినది. ఆ జీపు డ్రైవరు మాతో "ఎక్కడికి వెళ్ళుచున్నారు" అని అడిగియున్నారు.

దానికి ఈయన "మేము పరిచర్య కొరకు వెళ్ళుచున్నాము; బస్సు, ఆటో లేనందు వలన నడుచుకుంటూ వెళ్ళుచున్నాము" అన్నారు.

వెంటనే ఆయన మమ్ములను "ఆ జీపులో ఎక్కండి" అని చెప్పియున్నారు. మార్గములో ఆ యొక్క డ్రైవరు మాతో "నేను మిమ్ములను దాటి పోయేటప్పుడే చూచాను. మీరు బాండు సెట్టు ఎత్తుకొని చేతిలో నోటీసు అన్నీ ఉన్నదానిని చూచి మీరు పరిచర్య కొరకు వెళ్ళుచున్నారు అనుకున్నాను. నేను ఇంచుమించుగా రెండు కి॥మీ దూరం మిమ్ములను దాటి వెళ్ళియున్నాను. కాని ఇంకా దూరము వెళ్ళడానికి నా వల్ల కాలేదు. నేను మిమ్ములను బండిలో ఎక్కించుకొని వెళ్ళవలెను అని నా హృదయములో ప్రేరేపణ వచ్చినది. కాబట్టి, బండిని తిప్పుకొని వచ్చియున్నాను." అని చెప్పియున్నారు.

ఆయన మమ్ములను "మీరు ఏ స్థలమునకు వెళ్ళుచున్నారు" అని అడిగి, మమ్ములను ఆ స్థలములో విడిచి వెళ్ళారు ఆయన. ఇంచుమించు ఇరవై కి॥మీ

కు పైన మమ్ములను తీసుకుని వెళ్ళి ఆ స్థలములో విడిచి వెళ్ళారు. మేము అక్కడ పరిచర్య చేసియున్నాము. ప్రభువు ఆశీర్వాదకరముగా మార్గదర్శకము చేసియున్నారు. ప్రభువుకు స్తోత్రము!

1969 వ సం॥ము చిత్తూరు నందు ఒక పాత ఇంటి నందు ఉన్నాము. అప్పుడు వర్షము వలన మా యొక్క బాత్ రూము, కిచెను బయట ప్రక్క పడిపోయినవి. పడుకొనే గది మాత్రము పడకుండా ఉన్నది; నా భర్త ఆ సమయము నందు పుదుకొట్టైకు పదిహేను దినములు పరిచర్య చేయుటకు వెళ్ళియున్నారు.

భారీ వర్షము, తుఫాను, గాలి కొడుతూ ఉన్నవి. పడుకునే గదిలో గోడ వర్షము వలన కరిగిపోయి కొంచెము కొంచెము  పడడము ఆరంభించినది. బలమైనటువంటి వర్షము వలన వరద ఎక్కువయ్యి మధ్య రాత్రిలో ఇల్లు పడిపోయేలా ఉన్నది. ఇంటిలో దీపము లోను నూనె లేదు. అగ్గిపెట్టె లేదు. మెరుపు వెలుగులోనే ఉన్నాము. మా పైన ఇల్లు పడిపోతుందేమోనని భయపడ్డాను. ఎవరూ సహాయముగా లేరే, విశ్వాసుల ఇంటికి అయినా ఉండడానికి వెళదాము అని అనుకొని రాత్రి 1.30 సమయములో ఇద్దరు పిల్లలను ఎత్తుకొని ఇంటికి తాళం వేసి వెళ్ళియున్నాము. అప్పుడు రోడ్డులో నడుము వరకు నీళ్ళు వరదగా వస్తూ ఉన్నవి. మా ఇల్లు కొండకు దగ్గరగా ఉండడం వలన నీళ్ళు అధికముగా ప్రవహిస్తూ ఉన్నది.

పిల్లలను  ఎత్తుకొని నీళ్ళలో నడవలేక కష్టపడుతూ వెళుతూ ఉన్నాను. అప్పుడు నా భర్త పరిచర్య ముగించుకొని బస్సు దొరకకపోవడం వలన లారీలో చిత్తూరుకు వచ్చియున్నారు. మెరుపు వెలుగులో నేను, పిల్లలు వెళ్ళడాన్ని చూచి మమ్మల్ని పిలిచారు. నేను ఎవరో పిలుస్తున్నారు అని భయపడి వేగముగా ఆ యొక్క వరదలో నడవడము కుదరక నడుచుకుంటూ వెళ్ళుచున్నాను. ఈయన నా దగ్గరకు వచ్చి, “ఇంత రాత్రి వేళ ఎక్కడికి వెళ్ళుచున్నారు” అన్నారు.

దానికి నేను “ఇల్లు వర్షములో పడిపోతూ ఉన్నది. విశ్వాసులు ఎవరైనా ఇంటిలో ఉందామని వెళుతూ ఉన్నాను” అన్నాను.

ఈయన “ఎక్కడికీ వెళ్ళవద్దు మన మీద గోడ పడదు” అని చెప్పి ఇంటికి తీసుకుని వెళ్ళియున్నారు. ఇంటి గోడ ప్రక్కన నేను ఒక బిడ్డను, ఆయన ఒక బిడ్డను పెట్టుకొని రాత్రి అంతా నిద్ర పోకుండా ప్రార్ధిస్తూనే కూర్చుని ఉన్నాము. ప్రభువు మమ్ములను కాచుకున్నారు.

మూడు నెలలూ కష్టాల మధ్యలో పరిచర్య చేసియున్నాము. అక్కడ ఉన్నప్పుడు ఒక చేతికి 27 కణితులు వచ్చి చాలా కష్టపడ్డాను. ఆస్పత్రికి వెళ్ళలేదు. మా కుమారుడు బ్రెన్‌హామ్ మోసెస్ కు మూడు సం॥ల వయసు, నా కుమార్తెకు ఒక సం॥ము మూడు నెలలు వయసు మాత్రమే. వీరు నాకు చిన్న, చిన్న సహాయము చేసేవారు. పిల్లలే చిన్న పాత్రలలో కొంచెము కొంచెముగా నీరు తీసుకుని వచ్చేవారు. బట్టలను ఉతికేవారు. పాత్రలను కడిగేవారు. నేను నొప్పి వలన కష్టపడుతూ ఉన్నప్పుడు నా కొరకు ప్రార్ధించారు. నీళ్ళు తోడుకొని వచ్చి ఇచ్చేవారు. మూడు నెలలు అధికముగా కష్టపడ్డాను. ప్రభువు స్వస్థత ఇచ్చియున్నారు. ఆమేన్!

తరువాత మేము తిరునెల్వేలీకు వెళ్ళియున్నాము. రెండవ కుమారుడు ఎల్సన్ కడుపులో ఉన్నాడు. అప్పుడు సరియైన ఆహారము లేకపోవడము వలన అల్సర్ వచ్చి, అధికముగా కష్టపడ్డాను. తరువాత రెండవ కుమారుడు ఎల్సన్ రెండవ నెల బిడ్డగా ఉన్నప్పుడు, నాకు సహాయము చేయుటకు ఒక చిన్న అమ్మాయి ఉండేది. ఆమె తల్లి నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకొన్నది. ఆ ఆత్మ ఆమెలో ఉన్నదని మాకు తెలియదు.

విశ్వాసులు అందరూ ఒక గదిలో ప్రార్ధిస్తూ ఉన్నాము. మరొక గదిలో బిడ్డను పడుకోబెట్టి, ఆ అమ్మాయిని చూచుకొనమని చెప్పాము. హఠాత్తుగా బిడ్డ గట్టిగా ఏడ్చియున్నాడు. నేను వెళ్ళి చూచినప్పుడు, బిడ్డ వాంతి చేసికొనియున్నది. నేను వేరే గుడ్డను బిడ్డకు మార్చి వెళ్ళియున్నాను. యాదృచ్ఛికముగా మా చిన్నాన్న ఫ్రెడ్రిక్ ఆ గది ప్రక్కగా వెళ్ళినప్పుడు, ఆ అమ్మాయి గోడను పట్టుకొని బిడ్డ యొక్క నుదురు మీద తన కాలు పెట్టి తొక్కుతూ దొర్లిస్తూ ఉన్నదానిని చూచి కేకలు పెట్టియున్నాడు. అప్పుడు బిడ్డ ఏడ్వలేదు. ఎక్కువ సమయము త్రొక్కడము వలన

బిడ్డ యొక్క పరిస్థితి ధారుణముగా మారిపోయింది. బిడ్డ యొక్క తల వాచిపోయినది; చేతులు, కాళ్ళు అంతా సడలిపోయినవి. కన్నులు మూసివేసియున్నాడు. నాడి కొట్టుకొనుట లేదు. నేను బిడ్డను టేబుల్ మీద పడుకొనబెట్టి అందరినీ ప్రార్థించుటకు పిలిచియున్నాను. అందరమూ చేతులను పట్టుకొని ప్రార్థించియున్నాము. బిడ్డ తన శరీరమును కదిలించియున్నాడు.

అప్పుడు సహోదరి. మాక్స్ గ్రీన్ (డాక్టరు) గారు కూడా అక్కడ ఉన్నారు. వారు "బిడ్డను బ్రతికించలేము. దేవుని యొక్క కృపే" అని చెప్పియున్నారు. బిడ్డ రాత్రి అంతా ఏడుస్తూనే ఉన్నాడు. తరువాత స్వస్థత పొందియున్నాడు. ప్రభువు నామమునకు స్తోత్రము.

తిరునెల్వేలీ నందు ఉన్న సమయములో, మేము సికిందరాబాదులో నా భర్త యొక్క పిన్ని ఇంటికి వెళ్ళి తిరిగి వచ్చుచున్నప్పుడు ట్రైన్ నందు బోర్ల పడిపోయాను. నా కడుపులో ఆఖరి కుమారుడు పదవ నెల గర్భిణిగా ఉన్నాను. నేను బోర్లపడినందున వలన కడుపు బాగా నెప్పి వచ్చి, బిడ్డ కదలనేలేదు. పొట్ట నల్లగా మారిపోయినది. ట్రైన్ లో ఉన్నవారు ఆస్పత్రికి వెళ్ళమని చెప్పియున్నారు. కాని మేము ప్రార్థన చేస్తూ ప్రభువుకు అప్పగించియున్నాము. ప్రభువు కాచుకున్నారు.

మేము తిరునెల్వేలీ నందు అడవిలో ఉండడము వలన ప్రసవమునకు నాలుగు రోజుల ముందే నన్ను ఆస్పత్రి నందు చేర్చియున్నారు. రెండు పాత చీరలు అవసరమయినందు వలన ఒక సహోదరి వద్ద అడిగియున్నాము. చీర లేదు అని చెప్పారు. అదే సమయము నందు నా తల్లి నాకు రెండు తెల్ల పువ్వుల చీరలను పంపియున్నారు. ప్రభువుకు స్తోత్రము.

ఆస్పత్రిలో మేము, పిల్లలు మూడు దినములు సరియైన భోజనము లేకుండా ఉన్నాము. నాలుగవ దినమున నాకు కడుపు నెప్పి వచ్చి, అధిక బలహీనముగా ఉండుట డాక్టరమ్మ చూచి, ఈ అమ్మాయికి ఎవరూ ప్రసవము చూడవద్దు అని చెప్పి, ఇంటికి వెళ్ళి నాకు హార్లిక్స్ కలుపుకొని వచ్చి, ఇచ్చియున్నారు. తరువాత ఆ డాక్టరమ్మే నాకు ప్రసవము చూసియున్నారు. తరువాత ఆమె "ప్రభువుకు స్తోత్రము

చేయి” అన్నారు. నాకు చేతిని ఎత్తలేనటువంటి పరిస్థితి యందు ఆమే నా చేతిని ఎత్తి ప్రభువుకు స్తోత్రము చేయుటకు సహాయము చేసియున్నారు. మధ్యాహ్నము ఒంటి గంటకు చివరి కుమారుడు పుట్టియున్నాడు. నా భర్త నాకు టీ, కాఫీ తీసుకురాలేని పరిస్థితిని చూచిన ఒక అమ్మ నాకు వారి యొక్క హార్లిక్స్ కలిపి ఇచ్చియున్నారు. రాత్రి 11 గం॥ల సమయములో నాకు మరణమగునంతగా చెమటలు పట్టినవి. కడుపుకు ఏమీ ఆహారము లేదు. ఆ గదిలో మూలలో ఒక కుండలో పాత నీళ్ళు ఉన్నవి. ఆ నీటిని నా భర్త నాకు, నా బిడ్డకు ఇచ్చియున్నారు.

అక్కడ ఒక అమ్మ ఉన్నారు. ఆమెను చేయి ఊపి పిలిచి అయిదు రూపాయలు ఇవ్వండి అని అడిగియున్నాను. ఆమె అయిదు రూపాయలు ఇచ్చియున్నారు. తరువాత నా భర్త కొట్టుకు వెళ్ళి, బన్ను, టీ తీసుకుని వచ్చి మాకు ఇచ్చియున్నారు. ప్రక్క గదిలో ఉన్నటువంటి ఒకాయన వచ్చి టేబుల్ ఫ్యాన్ పెట్టి దీనిని ఉపయోగించుకొనండి. వెళ్ళేటప్పుడు దానిని ఇచ్చేసి వెళ్ళండి అని అన్నారు. డాక్టరమ్మ అయిదు దినములు నాకు భోజనము, కూర, చేప అన్నీ ఇచ్చియున్నారు. ప్రభువు మంచివారు. ఆయన కృప నిరంతరముండును.

తరువాత మేము ఇంటికి వచ్చియున్నాము. బిడ్డకు పాలు లేనందున రాగులు కొని దానితో గంజిని చేసి ఇచ్చియున్నాము. అది అయిపోయిన తరువాత బిడ్డకు పాలు కొనుటకు కుదరడము లేదని మేము కన్నీటితో ప్రార్ధించియున్నాము. అదే సమయములో మాకు పార్సిల్ వచ్చింది అని పోస్టాఫీసుకు నా భర్తను తీసుకుని వెళ్ళియున్నారు. నా తల్లి రెండు పెద్ద అముల్ టిన్ లను పంపించియున్నారు. అడవిలో కూడా ప్రభువు అవసరతలను తీర్చియున్నారు.

చివరి కుమారుడు జార్జ్‌కు రెండు నెలలు ఉన్నప్పుడు, సవాయ్ అనేటటువంటి వ్యాధి వచ్చినది. కడుపులో అతను ఉన్నప్పుడు, భోజనము లేనందు వలన నేను తాటి పండు అధికముగా తినియున్నాను. చిన్న బిడ్డగా ఉన్నప్పుడే మరణించే పరిస్థితిలో ఉన్నాడు. ప్రభువు పూర్ణ స్వస్థతని ఇచ్చియున్నారు.

ఆ దినములలో నేను అధిక బలహీనముగా ఉండి, నడిచే శక్తి లేనందువలన

గవర్నమెంట్ ఆస్పత్రికి వెళ్ళాము. చివరి ఇద్దరు పిల్లలను మాత్రమే నాతో తీసుకువెళ్ళియున్నాను. మొదటి ఇద్దరు పిల్లలను ఇంటిలోనే వదిలేసి వెళ్ళాము. ఆస్పత్రిలో నాకు బి-1 బి-12 ఇంజక్షిన్లు ఇచ్చియున్నారు. పది నిమిషాలకు అంతా నాలుక ఊదాగాను, మోహమంతా తడిచిపోయినది. నా వల్ల నడవలేకుండా పోయినది. రెండు చేతులలో బిడ్డలను, ఆయన ఎత్తుకొని నన్ను తీసికొని నాకు చికిత్స చేసే డాక్టరు యొద్దకు వెళ్ళలేక ఉన్నాము. ఆ విధమైనటువంటి సమయములో చిత్తూరులో ఉండే సహో॥సమూయేలు ఆయన భార్యతో అనుకోకుండా ఆస్పత్రికి వచ్చియున్నారు. వారు మా బిడ్డలను వారి వద్ద పెట్టుకొనియున్నారు. తరువాత ఒక డాక్టరు నన్ను "వెంటనే ఎమర్జెన్సీ వార్డుకు వెళ్ళండి" అన్నారు. అక్కడ మరలా ఇంజక్షిన్ చేసియున్నారు. "మీకు గుండె నొప్పి ఉన్న విధముగా ఉంటే మిమ్మల్ని అడ్మిట్ చేస్తాము" అన్నారు.

కొంచెము సమయములో నాకు గుండె నొప్పి వచ్చినది. వెంటనే నన్ను అడ్మిట్ చేసియున్నారు. పెద్ద డాక్టరు నాకు "బి-1 ఇంజక్షిన్ ఎలర్జీ అయినది. నాలుగు దినములు ఆస్పత్రిలో ఉండవలెను" అని చెప్పియున్నారు.

నా వెనుక ప్రక్క సగము గోడ ఉన్నది. ఇద్దరు బిడ్డలను ఈయన పెట్టుకొని కష్టపడుతూ ఉన్నారు. పాలు లేకుండా ఇద్దరు బిడ్డలు ఏడుస్తూ ఉన్నారు. నాకు సాయంత్రము అయిదు గం॥కు మెలుకువ వచ్చినది. నేను ఎక్కడ ఉన్నాను అని తెలియలేదు. బిడ్డలు ఏడ్చిన శబ్ధమును విని లేచాను. కాని, మైకముగా ఉన్నది. నేను లేడీ డాక్టరు దగ్గరకు వెళ్ళి "ఇద్దరు బిడ్డల్ని ఇంటిలోనే ఒంటరిగా విడిచిపెట్టి వచ్చియున్నాము. ఇక్కడ రెండు చేతులలో బిడ్డలు ఆకలితో ఏడ్చుచున్నారు. మేము ఇంటికి వెళుతున్నాము" అని చెప్పియున్నాను.

దానికి ఆ డాక్టరు "మిమ్మల్ని పంపించడము కుదరదు" అని చెప్పేశారు. వేరే ఒక డాక్టరు దగ్గరకు నేను వెళ్ళి అంతా చెప్పి ఏడ్చియున్నాను. ఆ డాక్టరు "రాత్రి మరలా మీకు గుండె నెప్పి రియాక్షన్ వస్తే అప్పుడు ఎలాగయినా ఆస్పత్రికి వస్తారా" అని అడిగియున్నారు. నేను "వస్తాను" అని అన్నాను. ఆయన మమ్ములను

డిశ్చార్జ్ చేసి పంపించివేసియున్నారు.

మేము పిల్లలను ఎత్తుకొని బస్సు ఎక్కి, ఊరు వచ్చి అక్కడ నుండి నడుచుకుంటూనే ఇంటికి వెళ్ళియున్నాము.ఆ రోజు రాత్రి 12 గం॥లకు నాకు మరలా గుండె నెప్పి రియాక్షన్ వచ్చేసింది. మేము ఇద్దరము మోకరించి చేతులను పట్టుకొని మత్తయి 18:18 – "అంతే కాక మీలో ఇద్దరు తమకు కావలసినవాటిని తాము అడుగవలసిన కార్యములను గురించి భూమి మీద ఏక మనస్సుతో ఉంటే పరలోకములో ఉన్న తండ్రి వలన అది వారికి కలుగును. అని మీకు చెప్పుచున్నాను." అని గ్రంథము లోని వచనమును చెప్పి ఆత్మతో నింపబడి ప్రార్థించిన వెంటనే నాకున్న గుండె నెప్పి రియాక్షన్ అంతా పోయినది. ఒళ్ళంతా అధికముకగా చెమట పట్టియున్నది. అప్పుడు ప్రభువు దిగివచ్చి, స్వస్థత ఇచ్చియున్నారు.ఆయన యొక్క పరిశుద్ధ నామమునకు స్తోత్రములు.

మేము ఎత్తుకొనబడుట తిరునెల్వేలీ నందు ఆశ్రమములో జరుగుతుంది అని అనుకున్నాము. అప్పుడు ఒక సహోదరుడు "ఎత్తబడుట లోకము అంతా జరుగుతుంది" అని ప్రవక్త బ్రెన్‌హామ్ ప్రసంగించినటువంటి సందేశమును చూపించియున్నారు.వెంటనే మేము అక్కడి నుండి వచ్చేశాము. అప్పుడు నాకు ఒక చీర మాత్రమే ఉన్నది, కట్టుకోవడానికి లంగా లేదు. అక్కడ వచ్చిన సహోదరి. సుగంధి టీచర్ ఒక చీరను ఇచ్చియున్నారు. నా భర్త ఆయన యొక్క షర్టును కత్తిరించి నాకు జాకెట్‌ను కుట్టి ఇచ్చియున్నారు. తరువాత 1974 డిసెంబరు 31 వ తేదీ ట్రైన్ ద్వారా జనవరి 1 వ తేదీ 1975 వ సం॥రము వేలూరు వచ్చియున్నాము. వేలూరు నందు నలుగురు పిల్లలను పెట్టుకొని అధికముగా కష్టపడ్డాము. తరువాత రాణిపేటకు వెళ్ళియున్నాము. అక్కడ అరవై రూపాయలకు అద్దె ఇంటిలో ఉన్నాము. వేలూరు లో ఒక ప్రార్థన ఇల్లు 60 రూపాయలు అద్దెకు తీసుకొని ఉన్నాము. నా భర్త ప్రతి ఆదివారము వేలూరు నుండి సైకిలు మీద వెళ్ళి సంఘమును నడిపించుటకు వచ్చేవారు. సంఘమునకు ఒక్కరు కూడా రాలేదు. నా భర్త మాత్రమే ప్రార్థించి తిరిగి వచ్చేవారు.

కొన్ని నెలల తరువాత ప్రార్ధన ఇంటిని ఖాళీ చేయవలెను అని వెళ్ళారు. దానిని ఖాళీ చేయకూడదు అని ప్రభువు హఠాత్తుగా వర్షాన్ని పంపారు. భయంకరమైనటువంటి వరద వచ్చింది. దానిని పట్టించుకోకుండా ప్రార్ధనా ఇంటిని ఖాళీ చేసి వచ్చియున్నారు. ఆ రోజు నుండి నా భర్తకు, బిడ్డ బ్రెన్‌హోముకు టైఫాయిడ్ జ్వరము వచ్చినది. బిడ్డకు టైఫాయిడ్ జ్వరము రెండవ సారి వచ్చినది. కళ్ళు మూసియున్నాడు. తల వ్రేలాడదీసియున్నాడు. ఎత్తిన చేయి, కాలు కదుల్చుట లేదు. మా వద్ద డబ్బులు లేవు. రాణిపేట నుండి ఆర్కాడ్ వరకు నేను నడచి వచ్చి, జట్కా తీసుకువచ్చి బిడ్డను జట్కా లో పడుకొనబెట్టి, ఎస్.ఎమ్.హెచ్ ఆస్పత్రికి తీసుకు వెళ్ళాను. డాక్టరు “ఆస్పత్రిలో అడ్మిట్ చేయవలెను. పరిస్థితి బాగాలేదు.” అని చెప్పారు. నేను ఇంటి యొక్క పరిస్థితి చెప్పి మందులు మాత్రము తీసుకొని ఇంటికి వచ్చేశాను.అదే సమయములో పిల్లలు ఎల్సన్, జార్జ్ ఇద్దరూ అధిక బలహీనముగా అయిపోయారు. మేము ప్రభువు దగ్గర అప్పగించుకున్న తరువాత ప్రభువు అందరికీ స్వస్థత ఇచ్చియున్నారు.

మేము రాణిపేటలో ఉన్నప్పుడు నా భర్త కుటుంబము యొక్క కష్టములను చూచి బెంగుళూరుకు పని వెతుకుట కొరకు వెళ్ళియున్నారు. మూడు నెలలు పిల్లలను పెట్టుకొని చాలా కష్టపడ్డాను. అప్పుడు మా దగ్గర అగ్గిపెట్టె తీసుకొనుటకు, ఈయనకు లెటరు వ్రాయుటకు కూడా పైసా లేకుండా ఉన్నది. ఆ సమయములో తుఫాను, గాలి, వర్షము వచ్చినది. వరద ఇంటి లోపలికి వచ్చేసినది. లైటు కూడా లేదు. మెరుపు మెరిసినప్పుడే పిల్లలు ఎక్కడ ఉన్నది తెలుస్తున్నది. వరద ఇంటి లోపలికి వస్తూనే ఉన్నది. అర్ధ రాత్రిలో బయటకు వెళ్ళి, పారతో మట్టి తవ్వాను.

కొన్ని రోజులు లైటు లేకుండా ఉన్నాము. ప్రక్క ఇంటిలో వేప చెట్టు నరికియున్నారు. దానిలో నుండి, శుమారు ఆరు అడుగుల పొడవు ఉన్నటువంటి గోధుమ త్రాచు పాము మా ఇంటి లోనికి వచ్చియున్నది. మేము పాత ఇంటిలో ఉండుట వలన ఆ పాము మా ఇంటిలోనికి వచ్చి, ఉండిపోయినది.

రాత్రి సమయమునందు ఇంటి లోపలి ప్రక్క సూరిలో ఉన్నటువంటి ఎలుకలను కరచి తినేది. ఆ ఎలుక యొక్క రక్తము క్రింద చిందేది. ఆ పాము మా ఇంటి లోనే నివసించేది. ఒక రోజున బిడ్డ బ్రెన్‌హామ్‌కు జ్వరము వచ్చి పండుకొనియున్నాడు. అప్పుడు ఆ పాము పైన రిఫర్ (దూలం) లో తోక చుట్టుకొని క్రిందకు వ్రేలుడుతూ నాలుకను చాపి పడగ విప్పి ఆడుతూ ఉన్నది.

చుట్టు ప్రక్కల ఉన్నవారు ఆ పామును కొట్టుటకు వచ్చియున్నారు. ఆ పామును చూచి "ఇది మా యొక్క కుల దైవము" అని చెప్పి, వెళ్ళిపోయారు. అప్పుడు అనేకులు నాతో "పాము ఉన్నటువంటి ఇంటిలో పిల్లలను పెట్టుకొని ఎలా ఉంటావు? ఇల్లు ఖాళీ చేసేయ్" అని చెప్పియున్నారు. నేను "ప్రభువు మాతో ఉన్నారు" అని చెప్పి అదే ఇంటిలో సంవత్సరానికి పైగా ఉన్నాము. ప్రభువు మమ్ములను కాచుకున్నారు. ఈయనకు సి.యం.సి హాస్పిటల్‌లో పని దొరికినందువలన ఇంటిని ఖాళీ చేసి వేలూరుకు వచ్చిన తరువాత, ఆ ఇల్లు పడిపోయినది. పాము చనిపోయినది.

మేము వేలూరు ఓల్డ్ టౌనులో 59/1 అను ఇంటిలో ఉన్నాము. అప్పుడు నా భర్త సి.యం.సి హాస్పటల్ నందు లాండ్రీ మేనేజరుగా పనికి చేరియున్నారు. ఈయన పనికి చేరిన రోజు మొదలుకొని ఒక్క దినము కూడా ఇంటిలో ఎవరమూ ఆరోగ్యముగా ఉన్నది లేదు. మేము పూర్తి సమయము పరిచర్య చేయవలెనని ప్రభువు మమ్ములను పిలిచినందువలన ఈయన పనికి వెళ్ళినాగాని ప్రభువు విడువలేదు. పిల్లలు ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురవుతూ ఉన్నారు. తరువాత ప్రభువు వద్ద మన్నింపు అడిగి 24 గం॥ల్లో, పని నుండి రాజీనామా చేస్తాను అని వ్రాసి ఇచ్చియున్నారు.

జనరల్ ఆపరెంటెంట్ ఈయనతో "మీ బిడ్డకు పదమూడు సం॥ల వయస్సే బాగా ఆలోచించండి" అన్నారు. ఈయన పనికి రాజీనామా చేసియున్నారు. ఆ దినము నుండి పిల్లలు స్వస్థతను పొందుకొనియున్నారు. ప్రభువు యొక్క చిత్తమును విడిచి తొలగిపోయే సమయములో ప్రభువు మమ్ములను సరిదిద్దియున్నారు. మేము

పరిచర్య కొనసాగిస్తామని ప్రభువు వద్ద వాగ్ధానము చేసి ఎంత కష్టమయినా కాని పరిచర్యను కొనసాగిస్తూ వచ్చియున్నాము.

అక్కడ ఆ దినము నుండి అధిక కష్టములు పిల్లలకు తినడానికి భోజనము లేకుండానే పాఠశాలకు వెళ్ళేవారు. సరియైన బట్టలు లేవు. పడుకోవడానికి చాప లేదు. వండడానికి పాత్రలు లేవు. సిమెంటు తొట్టిలో త్రాగే నీరు పెట్టుకొని ఉన్నాము. పిల్లలకు బిస్కెట్టు కొని ఇచ్చుటకు వీలు పడని ఒక పరిస్థితి. బిస్కెట్టు కొరకు అనేక సార్లు ప్రభువు దగ్గర మేము, పిల్లలును ప్రార్ధన చేస్తూ ఉండేవారము. 25 పైసలు ఇచ్చి, ఒక సింగిల్ టీ తీసుకుని మేము ఆరుగురము త్రాగేవారము. ఆ టీ కొనుటకు కూడా అనేక సార్లు డబ్బులు లేవు. సరయిన భోజనము లేనందువలన అనేక సార్లు పిల్లలను పాఠశాలకు పంపించకుండా ఉండేవాళ్ళము. భయంకరమైనటువంటి కష్టములు అనుభవించియున్నాము.

నా వివాహ సమయములో నా తల్లి ఇంటిలో అనేకమైన వస్తువులను ఇచ్చియున్నారు. వాటన్నింటినీ అమ్మివేశాము, మరొకరికి ఇచ్చేశాము. ఈ విధముగా మేము ప్రభువు కొరకు మేము సాధారణముగా, దీనులుగా ఉ ండడాన్ని చూచి మమ్ములను ప్రజలు అల్పముగా ఎంచేవారు. ప్రభవుకు స్తోత్రము.

మేము పాత ఇంటిలో ఉన్నాము. పైన ఉన్నటువంటి పెద్ద దూలము చెదలు పట్టి ఉన్నది. ఆ దూలము విరిగిపోయి ఉన్నది. ఆ విషయము మాకు తెలియదు. ఒక దినమున ఆ దూలమునకు తిన్నగా నా భర్త క్రింద పడుకొని ఉన్నప్పుడు, ఆ దూలము విరిగిపోయినటువంటి శబ్ధము వినబడినది. ఈయన ఎలుకలు ఆ విధముగా కరుచుకుంటున్నాయని భావించి, వాటిని తోలివేసి పడుకొనియున్నారు. దూలము కొంచెము కొంచెముగా క్రిందకు దిగుతూ వచ్చేసినది. అప్పుడు ఈయన తమ్ముడు కుమార్ ఈయనను లేచి దూరముగా రమ్మని చెప్పియున్నారు. వెంటనే ఈయన లేచి దూరముగా వచ్చియున్నారు. కొంచెము ఆలస్యము చేసినట్లయితే ఆ

యొక్క ఇంటి కప్పు విరిగి ఈయన తల మీద పడిపోయి ఉండేది. ఈయన కూడా నలిగిపోయి ఉండేవారు. ప్రభువు కృపతో కాచుకొనియున్నారు. ప్రభువుకు స్తోత్రము!

ఓల్డ్‌టౌనులో ఉండేటప్పుడు ఒక దినమున మధ్యాహ్నము అన్నము ఉడుకుతున్నప్పుడు, ఒక పెద్ద బల్లి దానిలో పడి చనిపోయినది. ఆ సమయములో వండుటకు వేరే బియ్యము లేనందువలన దానిలోనే చనిపోయినటువంటి బల్లిని నా భర్త తీసి పడవేసి, ప్రార్ధన చేసి మాకు ఇచ్చియున్నారు. దానిని మేము, మా పిల్లలు, తినియున్నాము. ఎవరికీ ఏమీ కాలేదు. ప్రభువే మమ్ములను కాచుకొనియున్నారు.

రాణి పేట మరియు వేలూరులో ఉన్న సమయములలో మేము జ్యూస్ బారు, లాంటి షాపులలో ఉండే సోఫా, కుర్చీలను అద్దె సైకిలు మీద ఇంటికి తీసుకుని వచ్చి దానిలో ఉన్నటువంటి ప్లాస్టిక్ వైరులను తీసివేసి క్రొత్త వైరును అల్లి ఇచ్చేవారము. ఆ ప్లాస్టిక్ వైర్లను అల్లడం మాకు తెలీదు. పాత తెగిపోయిన ప్లాస్టిక్ అల్లికను చూసి అల్లి తీసుకు వెళ్ళి ఇచ్చేవారము. దానిలో వచ్చునుటవంటి 20 లేదా 30 రూపాయలను పరిచర్య కొరకునూ మా కొరకునూ ఉపయోగించేవారము.

తరువాత చెన్నైలో జనరల్ సర్జికల్ కార్పోరేషన్ అనేటటువంటి కంపెనీలో సహో॥రవి కుమార్ గారు ఉన్నారు. ఆ కంపెనీకి చెవులు వినబడని వారికి ఆపరేషన్ ద్వారా అమర్చే అతి సూక్ష్మమైన ప్లాస్టిక్ పిస్టన్‌లను చేసి ఇచ్చే విధముగా అడిగియున్నారు. అంత సూక్ష్మమైనటువంటి టెఫ్లన్ పిస్టన్‌లను ఇంటిలోనుండే ఈయన చేసి ఇచ్చేవారు. దాని ద్వారా వచ్చేటటువంటి చిన్న రాబడి ద్వారా పరిచర్య చేస్తూ కుటుంబము నడిపించేవారము. ఈ విధముగా ఆ కంపెనీకి టెఫ్లన్ పిస్టన్‌లను చేసి ఇచ్చేదాని వలన పరిచర్యను పూర్తి సమయము చేయుటకు కూడా ఆటంకముగా ఉండేది. కాబట్టి, టెఫ్లన్ పిస్టన్లు చేయుటను నిలిపివేసియున్నారు.

1981 వ సం॥ము ప్రభువు నా భర్తకు ఉరుముల రహస్యమును బయలుపరచి, యేసు క్రీస్తు యొక్క క్రొత్త నామమును బయలుపరచినారు. ఆ సమయములో నాకు బాగా ఛాతీ నెప్పి వచ్చి మూడు నెలల సమయము భయంకరముగా కష్టపడ్డాను. నా దేవుడు నాతో ఉండి నన్ను కాపాడియున్నారు. అప్పుడు ప్రభువు ఈయనతో మాట్లాడి, అనేక ప్రవచనములు పలికియున్నారు. ఈయన మోకరిల్లి ప్రార్ధన చేయునప్పుడు పరిశుద్ధాత్మ అభిషేకము ఈయన పై దిగేది. అప్పుడు ఈయన నేల మీద నుండి ఒక అడుగు పైగా.. ఆ అభిషేకము పైకి, క్రిందకు పూర్తి శరీరమంతటినీ ఎత్తి ఎత్తి వేసేది.

ప్రభువు ఉరుముల రహస్యమును నా భర్తకు బయలుపరచినప్పుడు, అనేక స్థలముల నుండి సేవకులు, విశ్వాసులు వచ్చి రాత్రి, పగలు సందేశమును వినేవారు.

ప్రభువు సేవ యొక్క అవసరతలను ఆశ్చర్యముగా సంధించారు. ప్రభువుకు స్తోత్రము!

**సహో॥ఎస్. థామస్ గారి పరిచర్యలో జరిగినటువంటి కొన్ని ముఖ్యమయిన సంభవములు :**

1984 వ సం॥ము మేము వేలూరు ఓల్డ్ టౌను నుండి సతువాచారి సి.యం.సి కాలనీకు ఇల్లు మారాము. ఇంటి పైన గుడారము వేసి ఆదివారములలో సంఘ కూడికను జరిపించేవారము. 1985 నుండి 1990 వ సం॥ము వరకు ప్రతి దినము సాయంత్రము విశ్వాసుల యొక్క ఇళ్ళలో సంఘకూడికను రాత్రి భోజన విధులను అక్కడ జరిగించేవారము. ఆదివారము మరియు బుధవారములో మా ఇంటిలోను, మిగతా అయిదు దినములు విశ్వాసుల ఇళ్ళలోను కూటములు జరిగించబడేవి. విశ్వాసుల ఇంటిలో జరుగు కూటములకు కొంచెము సమయము బస్సులో వెళ్ళుటకు డబ్బులు లేక నడిచే వెళ్ళి కూటమి జరిగించి తిరిగి నడిచే ఇంటికి వచ్చేవారము; వర్షాకాలము లోను; చలి కాలము లోను కూటములు వరుసగా అయిదు సం॥ములు జరిగించబడినవి. అనేక విశ్వాసులు ఈ కూటములకు వచ్చేవారు. ఆ కూటములలో విశ్వాసులతో దేవుడు ఆయనకు

బయలుపరచినటువంటి కార్యములను సందేశము ద్వారా పంచుకునేవారు. కొన్ని కార్యములను నల్ల బోర్డు పై రాసి వివరముగా చూపించేవారు. అనేక సార్లు కూటములను జరిగించినపుడు, బలమైనటువంటి వర్షము వచ్చేది. అప్పుడు క్రొత్త నామమయినటువంటి క్రీస్తు బ్రెన్‌హామ్ నామమున ఆయన ఆజ్ఞ ఇచ్చిన వెంటనే వర్షము అదే సమయములో నిలిచేది. దీనికి విశ్వాసులు సాక్ష్యులుగా ఉన్నారు.

1984 వ సం॥రము సెప్టెంబరు నెల మూడు రోజుల కూటములు చెన్నై కె.కె నగర్ నందు ఒక పాఠశాల నందు జరిగించబడినవి. చెన్నై విశ్వాసులు ఆ కూటమిని ఏర్పాటు చేసియున్నారు. ఆ కూటమి నందు "ఏడు ముద్రలు" మరియు "మూడవ ఈడ్పు" గురించి వేద పాఠ్యాంశముగా ఆయన తీసుకునియున్నారు.

1985 వ సం॥రము మూడు రోజుల కూటములు వేలూరు సతువాచారి సి.ఎమ్.సి కాలనీ నందు ఉన్నత సంఘము నందు జరిగించబడినవి. అనేక మంది విశ్వాసులు అనేక స్థలముల నుండి వచ్చి, ఆయన ప్రసంగించినటువంటి ఉరుముల సందేశమును విని ఆశీర్వాదముతో వెళ్ళియున్నారు.

తరువాత 17-6-1985 మొదలుకొని 23-6-1985 వరకు చెన్నై కొరట్టూరులో చెన్నై విశ్వాసులు ఏడు రోజులు కూటమి జరిగించు ఏర్పాటు చేసియున్నారు. అప్పుడు "ప్రభువు యొక్క క్రొత్త నామము," "మూడవ ఈడ్పు", "గుడార దర్శనము" వంటి ఉరుముల రహస్య సందేశమును ఆయన ఇచ్చియున్నారు.

1985 వ సం॥రము చెన్నై నందు సేవకులు మరియు విశ్వాసులు ఆయనను అడాప్షన్ చేసి; యెహోషువ మొదటి అధ్యాయమును చదివి, "మిమ్ములను మేము నిజమయిన యెహోషువ అని అంగీకరించి, మీరు నడిపించునట్లుగా నడుస్తాము" అని వాగ్ధానము చేసియున్నారు. తరువాత "క్రీస్తు బ్రెన్‌హామ్ యొక్క ఖడ్గమే ఏడవ దూత థామస్ యొక్క ఖడ్గము" అని నినాదం చేశారు. క్రీస్తు బ్రెన్‌హామ్ రాజు యొక్క ఖడ్గమును పొందినటువంటి సాబినోకాన్యన్ అనేటటువంటి ఆ పర్వతము యొక్క రాయిని ఆ దినమున ఆయనకు ఒక సహోదరుడు

ఇచ్చియున్నారు.

చెన్నై, నీలగిరి, తిరుచ్చీ, బెంగుళూరు, ఆంధ్రా, ఒరిస్సా మొదలైనటువంటి స్థలములలోను ఉరుముల రహస్య సందేశమును ఇచ్చియున్నారు.

ఒరిస్సా లోని బార్బిల్ అనేటటువంటి స్థలములో 1992 వ సం॥ము కొన్ని దినములు కూటములు జరిగించబడినవి. బార్బిల్ విశ్వాసులు కూటమి కొరకు ఏర్పాటు చేసియున్నారు. ఉరుముల రహస్య సందేశమును ఆ కూటమిలలో ఆయన ప్రసంగించియున్నారు. తమిళనాడు లోనుండి అనేక మంది విశ్వాసులు ఆ కూటములకు వచ్చియున్నారు. అక్కడ జరిగించబడినటువంటి కూటములు విశ్వాసులకు ఆశీర్వాదకరముగా ఉన్నవి.

ప్రభువు తన యొక్క అగ్ని స్తంభము వలన అనేక సార్లు ఈయన యొక్క పరిచర్యను రుజువు పరచియున్నారు. మొదటిగా సి.యం.సి కాలనీలో 1984 వ సం॥ము మూడు దినముల కూటమిలో అగ్ని స్తంభము ఆయన మీదకు వచ్చినది.

ఒక్కొక్క ఆదివారము వేలూరు సతువాచారి సి.యం.సి కాలనీ నందు సంఘము కూడి వచ్చేది. విశ్వాసులు సంఘమునకు రావడానికి కొంచెము దూరముగా ఉండుట వలన, వేలూరు బస్టాండు వద్ద శ్రీనివాస నగర్ నందు సంఘ కూడిక జరిగించబడినది.

1986 మొదలుకొని 1997 వరకు ఒక్కొక్క సం॥ము జనవరి నెలలో మూడు లేదా నాలుగు దినములు విశేషమైనటువంటి కూటములను వేలూరు కాంతినగర్ నందు ఉన్నటువంటి తుళువవేళాళర్ కళ్యాణ మండపము నందు జరిగించబడినది.

1985 వ సం॥ము వేలూరు సతువాచారి సి.యం.సి కాలనీ నుండి ఉన్నత సంఘము నందు కాపరులు, పలు విశ్వాసులు ఊరేగింపుగా వేలూరు కాంతి నగర్ నందు ఉన్నటువంటి కళ్యాణ మండపము వద్దకు వెళ్ళి అక్కడ కూటములు జరిగించబడినవి. అనేక స్థలముల నుండి విశ్వాసులు వచ్చియున్నారు.

తరువాత 1992 వ సం॥ము మరలా వేలూరు సి.యం.సి నగర్ నందు సంఘము కూడేటటువంటి స్థలములో నుండి కాపరులు, విశ్వాసులు అనేకులుగా

వేలూరు కాంతి నగర్ నందున్నటువంటి కళ్యాణ మండపమునకు ఊరేగింపుగా వెళ్ళి కూటమిని జరిగించియున్నారు.

ఈ విధముగా కళ్యాణ మండపములలో జరిగినటువంటి విశేషమైన కూటములలో పరిశుద్ధాత్మ సహకారముతో పరిశుద్ధ గ్రంథములోనుండి ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథము వరకు మరుగుగా దాచబడినటువంటి దేవుని అనేక రహస్యములను మరియు క్రీస్తు బ్రెన్‌హామ యొక్క సందేశములో ఉన్నటువంటి రహస్యములను కలిపి ఈయన సందేశమును ఇచ్చియున్నారు.

కొన్ని సం॥ములుగా డిసెంబరు 31 వ తేదీ రాత్రి సంఘముగా బస్సులో వేలూరులో అనేక క్రైస్తవ సంఘములు ఉన్నటువంటి స్థలములకు వెళ్ళి ఈ చివరి కాల సత్యమును చేతి పత్రికల ద్వారా తెలియచేయబడినది.

వేలూరు జిల్లాలో అనేక ఊర్లకు సంఘముగా వెళ్ళి క్రీస్తు బ్రెన్‌హామ గురించినటువంటి చేతి పత్రికలును, మరియు పలుకబడిన వాక్య పుస్తకములును క్రైస్తవులకు ఇవ్వబడినవి. అదే విధముగా ఆయన, ఆయన భార్యయు కొంత సమయము కుటుంబముగా క్రీస్తు బ్రెన్‌హామను గురించినటువంటి చేతి పత్రికలును మరియు పలుకబడిన వాక్య పుస్తకములును కొన్ని గ్రామములకు వెళ్ళి ఇవ్వబడినవి.

**మా తల్లి దండ్రుల యొక్క చివరి దినమలలో జరిగినటువంటి సంభవములు:**

2006 వ సం॥ము ఆగష్టు నెల మా తండ్రిగారికి ఒంటిలో నుండి నీరు (యూరిన్) బయటకు రాకపోవడము వలన ఒళ్ళు, చేతులు, కాళ్ళు అన్నీ వాచినవి. ఆయనకు శ్వాస తీసుకొనుట బాగా కష్టముగా ఉన్నది. ఆయనను ఆగష్టు 25 వ తేదీ సి.యం.సి ఆస్పత్రిలో అడ్మిట్ చేసియున్నాము. చికిత్స చేసినటువంటి డాక్టర్లు "ఆయనకు షుగరు వ్యాధి వలన కిడ్నీ పనిచేయుట తగ్గిపోయినది. వెంటనే డయాలసిస్ చేయవలెను" అన్నారు. 25 దినములు ఆస్పత్రిలోనే ఉండి చికిత్స పొందియున్నారు. "కిడ్నీ అధికముగా ఇబ్బంది పెట్టుట వలన డయాలసిస్ కొనసాగించవలసియున్నది" అని డాక్టర్లు చెప్పియున్నారు.

కాబట్టి దాదాపు మూడు సం॥రాలుగా వారానికి మూడు సార్లు సి.యం.సి

హాస్పిటల్ నందు ఆయనకు డయాలసిస్ కొనసాగించబడినది. డయాలసిస్ చేయుచున్నప్పుడు, అనేక సార్లు ఆయనకు రక్త పోటు (బి.పి) తగ్గిపోయి కనుగ్రుడ్లు పైకి వెళ్ళిపోయేవి. నాడి కొట్టుకొనుట అంతా తగ్గిపోయేది. శ్వాస ఇబ్బంది ఏర్పడి ఆక్సిజన్ పెట్టియున్నారు. వాంతులు చేసుకున్నారు. వెంటనే విశ్వాసులు మరియు పిల్లలు ఆయన కొరకు ఆజ్ఞాపించి ప్రార్థించియున్నారు. తరువాత సరియైనది. అనేక సార్లు డయాలసిస్ చేయునప్పుడు, ఆయన ఒంటికి జోడించినటువంటి ట్యూబు లో నుండి రక్తము అధికముగా బయటకు వచ్చి ఆయన బన్యన్, షర్టు, శాలువా, బెడ్‌షీటు అంతా రక్తము వలన తడిచిపోయేది. ఈ విధమైనటువంటి సమయములోనూ ప్రభువు ఆయనను కాచుకున్నారు. డయాలసిస్ చేసినప్పుడు మూడు లేదా నాలుగు గంటల సమయము ఒకే ప్రక్కకు పడుకుని ఉండుట వలన ఒంటి నొప్పులతో అధికముగా కష్టపడ్డారు.

ఈ విధమైనటువంటి పరిస్థితులలో ఆయనకు సహాయము చేసే, వైద్య సేవకులతో ప్రేమతో విచారించియున్నారు. ఇంటిలో ప్రతి దినము రాత్రి అనేక గం॥ల సమయములో  సరిగ్గా పడుకొనుట కుదరక కూర్చునే నిద్రపోతూఉండేవారు. కూర్చుని నిద్ర పోతూ ఉండే సమయములో అనేక సార్లు తల గోడకు, మంచానికి ఆయనకు తెలియకుండానే కొట్టుకునేవారు. దాని వలన ఏర్పడినటువంటి బాధతో ఏడ్చేవారు. రాత్రులు  నిద్ర రాని సమయములలో వాగ్దానములు చెప్పి ఆజ్ఞాపించి ప్రార్థిస్తూ ఉండేవారు.

ఆయనకు డయాలసిస్ కొనసాగిస్తూ ఉన్నందువలన ఒంటిలో అధిక శాతముగా శక్తి తగ్గిపోయింది. ఆయనకు కాలు తీసివేయుట వలన ఆయన శరీరములో సరయిన రక్త   ప్రసరణ లేదు. కాబట్టి ఆయనకు రెండు కాళ్ళు వాచి చాలా కష్టపడియున్నారు. మూడు సం॥ములకు పైగా శరీరములో దురద అధికమయ్యి చాలా కష్టపడియున్నారు.

రాత్రి, పగలు శరీరములో దురద అధికమయ్యి నిద్ర పోవుటకు వీలు పడక కూర్చుని తన కొరకు ప్రార్థించమని చెప్పేవారు. గుండె బలహీనముగా ఉండుట

వలన ఆయనకు వైద్యులు వెంటనే చికిత్స చేయుటకు వీలు పడలేదు.

మధుమేహ వ్యాధి వలన ఆయన యొక్క రెండు కన్నులలో అధికముగా బాధ ఏర్పడినది. చెన్నైలో ఉన్నటువంటి అగర్వాల్ కంటి ఆస్పత్రిలో కంటిలో ఉన్నటువంటి రెటీనాలో లేజర్ ద్వారా చికిత్స చేయబడినది. కంటి వెనుక రక్తము కారేదానిని అదుపుచేయడానికి కట్లు కట్టినటువంటి రెండు కన్నులు తెల్ల గ్రుడ్డు నుండి సూది పెట్టి చికిత్స చేసియున్నారు. పన్ను యొక్క బాధ వలన, మల బద్ధకము వలన అధికముగా కష్టపడియున్నారు.

ఈ విధమైనటువంటి కష్టమైన పరిస్థితులలో కూడా ఆయనను చూచుటకు వచ్చిన విశ్వాసుల దగ్గర, బంధువుల దగ్గర మరియు టెలిఫోను ద్వారా కలుస్తూ విశ్వాసులతో ప్రేమగా మాట్లాడి వారికి వాక్య ప్రకారముగా ఆలోచనలు ఇస్తూ వారికి ప్రార్ధన చేసేవారు.

తన శరీరములో ఉపద్రవము అధికమవడము వలన అనేక సార్లు ప్రభువుతో "నా యొక్క యవ్వన దినములు మొదలుకొని మీ కొరకు అంతటినీ త్యాగము చేసి కష్టపడి పరిచర్య చేసియున్నాను. ఇప్పుడును నా శరీరములో ఈ విధమైనటువంటి ఉపద్రవములను తట్టుకొనుటకు వీలు పడుట లేదు చెరుకు ఏ విధముగా పిప్పిగా పిండబడుతుందో, ఆ పిప్పి మరలా, మరలా పిండినటువంటి విధముగా నన్ను ఎందుకు ప్రభువా ఇలా నలిపి పిండి చేయుచున్నారు" అని ఏడుస్తూనే ప్రభువు వద్ద "నా దేవుడా! ఎందుకు నన్ను చేయి విడిచియున్నారు?" "ప్రభువా! నేను మిమ్ములను నమ్మి మీ యొక్క సేవకు వచ్చియున్నానే. ఇప్పుడు నా వలన ఈ యొక్క శరీరము యొక్క బాధను తట్టుకొనలేకపోవుచున్నానే.." అని ఏడుస్తూ ప్రభువు వద్ద ప్రార్ధన చేసేవారు.

ఈ విధమైనటువంటి కష్టమైనటువంటి పరిస్థితి లోను పరిశుద్ధ గ్రంథములో చెప్పబడినటువంటి వాగ్ధానములను పలుకబడిన వాక్యములో ఇవ్వబడినటువంటి వాగ్ధానములను అప్పుడప్పుడు ఆజ్ఞాపిస్తూ, ప్రార్ధన చేస్తూ ఉన్నత గ్రహింపు శక్తి ద్వారా ఆ వాగ్ధానములను స్వతంత్రించుకుని ముందుకు వెళ్ళేవారు. ఆయన శరీర

బలహీనతలోను, ఆయన యొక్క సహాయకురాలు, ఆ సమయములో తన జీవిత భాగ స్వామి మంచములో ఉన్నారు. ఆ సమయములో ఆమె కొరకు ప్రార్ధిస్తూ ఆమెను బలపరచేవారు.

వేరే దేశ విశ్వాసులకు ఇంటర్నెట్ వీడియో కాన్ఫరెన్స్ మరియు ఈమెయిల్ ద్వారా వారికి సందేశము ఇస్తూ వారి యొక్క ప్రశ్నలకు పరిశుద్ధ గ్రంధము నుండి పలుకబడిన వాక్యము నుండి సమాధానములు ఇచ్చేవారు. ఒకే దేవుడైన ప్రభువు ఇద్దరు మెస్సీయాలు అనేటటువంటి ఇంగ్లీషు సందేశము తన జీవిత చరిత్ర కూడా వ్రాసి సంకలనం చేసి ఇచ్చియున్నారు.

2009 వ సం॥ము మే నెల 20 వ తేదీ బుధవారము డయాలసిస్ ముగించుకొని ఇంటికి వచ్చియున్నారు. కొంచెము సమయములో విపరీతమయిన చలి జ్వరము వచ్చి వచ్చాము. రాత్రి పది గం॥లు సమయములో ఆయనను ఆస్పత్రికి తీసుకువెళ్ళియున్నాము. ఇన్ఫెక్షన్ అధికమైనందున సి.యం.సి ఆస్పత్రిలో చేర్పించియున్నాము. డయాలసిస్ రెండు దినములు చేసియున్నారు. చివరిగా శుక్రవారము సాయంత్రము తన కుమారునితో 1 కొరింధీ మొదటి అధ్యాయము చదవమని చెప్పియున్నారు. పరిశుద్ధ గ్రంధమును తీసి చదివే లోపల మరలా డయాలసిస్ చేయుటకు పిలుచుకెళ్ళారు.

ఆ దినము రాత్రి డయాలసిస్ చేసే సమయము నందు బ్లడ్ ప్రెజర్(బి.పి) తగ్గిపోయినందు వలన ఆయనకు డయాలసిస్ చేయుటకు కఠినముగా ఉన్నది. సరిగా శ్వాసించుటకు కుదరనందు వలన ఆక్సిజన్ పెట్టియున్నారు. శరీరము పరిస్థితి బాగోలేదు. డయాలసిస్ కొనసాగించడము కుదరకపోవడము వలన ఆయనను వార్డుకు స్ట్రెచ్చరులో పంపివేసియున్నారు. అప్పుడు, శనివారము వేకువ జాము 1:45 నిమిషములు వార్డుకు వెళ్ళిన వెంటనే డాక్టర్లు ఆయనకు వెంటనే శ్వాసించుటకు కృత్రిమ శ్వాస పరికరమును (వెంటిలేటరు) పెట్టవలెనని ప్రయత్నం చేయుచున్నప్పుడు స్ట్రెచ్చరులోనే సరిగ్గా వేకువ జాము 2 గం॥ల సమయములో దృశ్యములో నుండి తొలగించబడియున్నారు.

తరువాత ఉదయము 6 గం॥ల సమయములో ఆస్పత్రి నుండి ఆయనను ఇంటికి తీసుకుని వచ్చియున్నాము. విశ్వాసులు, బంధువులు, మరియు స్నేహితులుఅనేక ప్రదేశములు నుండి వచ్చియున్నారు. ఆ దినమున రాత్రి పూర్తిగా విశ్వాసులు పాటలు పాడి పరిశుద్ధ గ్రంథమును, క్రీస్తు బ్రెన్‌హామ సందేశమును చదివి ప్రార్థిస్తూ ఉన్నారు. తరువాత దినము ఆదివారము సాయంకాలము 5 గం॥ల సమయములో వేలూరు క్రైస్తవ సమాధుల తోటలో అంత్యక్రియలు చేసియున్నాము.

క్రీస్తు బ్రెన్‌హామ పలుకబడిన వాక్యము యొక్క నెరవేర్పుగా నిజమైన తొలకరి వర్షము (బోధనా వర్షము) పరిచర్యను తూర్పులో ఉన్నటువంటి ఇండియాలో ఉన్న తమిళనాడులో వేలూరులో నెరవేర్చబడినది. మరలా నిజమైన కడవరి వర్షము (సామర్థ్యం) పరిచర్యను చేయుటకు ఆయన దృశ్యము లోనికి వస్తారని విశ్వసిస్తూ మేము వేచియున్నాము.

మా తల్లి గారు మా నాన్న గారితో కలిసి పరిచర్యను విజయవంతముగా చేసియున్నారు. 1965 వ సం॥ము వివాహము చేసిన దినము మొదలుకొని చివరి వరకు అన్ని విధములైనటువంటి కష్టములలోను, పోరాటముల లోను, ఇబ్బందుల లోను, వ్యాధుల లోను, అవమానములలోను వారు ప్రభువు కొరకు అంతటినీ ఓర్పుతో సహించి ఆయన కొరకు ఎంతో వైరాగ్యముతో జీవించియున్నారు.

పరిచర్య చేయు దినములలో అధికముగా కష్టపడినందు వలన ఆమెకు అప్పుడప్పుడు తరచుగా గుండె దడ, ఛాతీ నొప్పి వచ్చేవి. అనేక సం॥ములుగా హై బి.పి మరియు షుగర్ వ్యాధి ఉన్నవి. దాని వలన ఆమెకు 2006 వ సం॥ము జూలై నెల స్ట్రోకు వచ్చి ఆమె ఎడమ కాలు, ఎడమ చేయి పడిపోయినవి. ఆమెను సి.యం.సి ఆస్పత్రిలో అడ్మిట్ చేసి చికిత్స ఇవ్వబడినది. ఒకటిన్నర నెల కాలము ఆస్పత్రిలోనే ఉన్నారు. ఇంటికి వచ్చి నాలుగు నెలలు గడచిన తరువాత ఆమెకు బి.పి ఎక్కువయ్యి మరలా స్ట్రోక్ వచ్చినందు వలన సి.యం.సి ఆస్పత్రిలో చేర్చియున్నాము. అప్పుడు ఆమెకు ఎడమ చేయి, కాలు మరలా

పడిపోయినవి. మాట నిలిచిపోయింది ఆ విధమైనటువంటి పరిస్థితులలో నోటి ద్వారా తినలేకపోయినందు వలన ఆమెకు ముక్కులో ట్యూబు ద్వారా ఆహారము మరియు మందులు ఇవ్వబడినవి అనేక దినములు ముక్కు ద్వారా ఆహారము ఇచ్చినందు వలన ఇన్ఫెక్షన్ అయినది. కాబట్టి కడుపుకు రంధ్రము చేసి దాని ద్వారా ఆహారము మరియు మందులు ఇవ్వవలెను అని డాక్టర్లు చెప్పియున్నారు.

ప్రభువు కృప వలన కొంచెము కొంచెముగా మరలా నోటి ద్వారా తినుటకు, నీరు త్రాగుటకు ప్రభువు కృపను అనుగ్రహించియున్నారు. అమ్మ పరిస్థితి బాగా లేకుండుటవలన డాక్టర్లు "ఏమీ చేయుట వీలు పడదు ఇంటికి తీసుకుని వెళ్ళండి అని చెప్పియున్నారు. తరువాత ఇంటికి వచ్చి నాలుగు సం॥లుగా ఒకే స్థలములో మంచముపై పడుకునే ఉన్నారు. ఈ విధముగా నడవలేనటువంటి పరిస్థితులలో ప్రతి దినము ఆమె పాట పాడి పరిశుద్ధ గ్రంథమును ఆమె ముందు పెట్టి, ఆమె చెప్పునటువంటి భాగములను తెరచి ఇవ్వమని అడిగి తరువాత ఆమె మౌనంగా చదివి ప్రార్ధన చేసుకునేవారు. ఆమె చాలా కష్టపడేటటువంటి సమయములోనూ ప్రభువుపై ఉంచినటువంటి విశ్వాసము కొంచెము కూడా తగ్గలేదు. ప్రభువు నిశ్చయముగా స్వస్థతను ఇస్తారు అని విశ్వసించారు. ఎప్పుడునూ ముఖము వికసించి ఉండేది.

అమ్మకు అధికముగా జ్వరము, జలుబు ఉండడము వలన, ఆమెను 2010 వ సం॥ము జూలై 11 వ తేదీ రాత్రి సి.యం.సి ఆస్పత్రిలో అడ్మిట్ చేసియున్నాము. మరునాడు 12 వ తేదీ సాయంత్రము పది గం॥ ల సమయములో ప్రభువు నందు నిద్రించియున్నారు. జూలై 13 వ తేదీ సాయంత్రము ఆమెను ఇంటికి తీసుకుని వచ్చియున్నాము. విశ్వాసులు, బంధువులు అనేక స్థలముల నుండి వచ్చియున్నారు. ఆ దినమున రాత్రి పూర్తిగా విశ్వాసులు పాటలు పాడి పరిశుద్ధ గ్రంథమును, క్రీస్తు బ్రెన్‌హాము యొక్క సందేశమును చదివి ప్రార్థిస్తూనే ఉన్నారు. మరునాడు 14 వ తేదీ బుధవారము సాయంత్రము 5 గం॥ల సమయములో వేలూరు క్రైస్తవ సమాధుల తోటలో తండ్రిగారి యొక్క సమాధికి ప్రక్కనే అంత్యక్రియలు




వేలూరు సతువాచారి సి.ఎం.సి కాలనీ నందు ఉన్నత సంఘములో
మొదటి సారిగా ఆయన తల మీద కనబడిన అగ్ని స్తంభము



సహోదరులు థామస్ గారు చెన్నై కొరట్టూరులో ఏడు దినముల
కూటమిలో సందేశము ఇచ్చుచున్నప్పుడు



సహోదరులు థామస్ గారు వేలూరు శ్రీనివాసనగర్
ఉన్నత సంఘములో సందేశము ఇచ్చుచున్నప్పుడు

## సహోదరులు థామస్ గారి చిత్రములు









## సహోదరుడు థామస్ గారు మరియు
## సహోదరి జయశీలి థామస్ గారు












సహోదరులు థామస్ గారు 1989 వ
సం॥రం పెన్సిలు మాత్రము ఉపయోగించి
గీసిన క్రీస్తు బ్రెన్‌హాము యొక్క చిత్రము




నిజమైన బాప్తిస్మమిచ్చు యోహాను



సహోదరులు థామస్ గారు మరియు సహోదరి జయశీలి థామస్ గారు
ఖననం చేయబడిన సమాధి

చేసియున్నాము.

ఆమె కొరకును ఆమె యొక్క జీవిత భాగస్వామి కొరకును విశ్వాసులు, కుటుంబస్తులు మరియు బంధువులు తమ వ్యక్తిగత ప్రార్ధనలోను, కుటుంబ ప్రార్ధనలోను, ఆదివారము జరిగేటటువంటి ఆరాధనలోను ప్రభువు వద్ద ప్రార్ధించియున్నారు.

ఈ విధముగా నాన్నగారు, తల్లిగారు వారు ఇద్దరూ ఒకే కాల ఘట్టములో 2006 నుండి 2010 వ సం॥ము వరకు ఇద్దరి శరీరముల లోను అధికమైనటువంటి ఇబ్బందుల వలన ఇబ్బంది పడియున్నారు.

ఆస్పత్రిలో ఉన్నప్పుడును, ఇంటిలో ఉన్నప్పుడును కుటుంబస్తులు, విశ్వాసులు, మరియు ఇంటిలో పని చేసేవారు వారికి సహాయము చేసియున్నారు.

తల్లి గారు కుటుంబ కష్టములలోను పేద వారికి తన వలన వీలైనంత వరకు సహాయము చేసియున్నారు. 1982 వ సం॥ము నుండి అనేక సం॥ములుగా నాన్న గారు సంఘములో ఇచ్చేటటువంటి ఉరుముల రహస్య సందేశమును, (అప్పుడు సందేశమును టేపు రికార్డరులో టేపు చేయుటకు వసతి లేనందు వలన) తల్లి గారు ఆమె యొక్క నోటు పుస్తకములో రాసి దానిని నాన్నగారు చదివి చూచిన తరువాత, ఆ యొక్క నోటు పుస్తకమును మిగిలిన ఉన్నత సంఘములకు పంపించేవారు. ఈ విధముగా వారు సందేశమును పుస్తకములో వ్రాసి అనేక సంఘములకు ఇచ్చియున్నారు. పరిశుద్ధ గ్రంధమును తమతో ఎప్పుడూ పెట్టుకునేవారు.

తల్లి గారు అనేక అర్ధవంతమైన పాటలను ఉన్నత సంఘమునకు స్వర కల్పన చేసి ఇచ్చియున్నారు. ఒకసారి అధిక అస్వస్థతగా ఉన్నారు. అప్పుడు ప్రభువు ఆమె యొక్క ప్రార్ధనను విని పరిపూర్ణ స్వస్థతను ఇచ్చియున్నారు. అప్పుడు అద్భుతమైన పాటను స్వర పరచియున్నారు.

వేల నాలుకలు ఉన్నా మనకు

ప్రభువును స్తుతించుటకు చాలవే

ఆయన మనకు చేసిన మేలులు
లెక్కించలేనివి.

1. తినడానికి ఆహారము, ధరించుటకు వస్త్రములు
ఉండడానికి నివాసము ఇచ్చియున్నారు. - 2
ఆయనను ఘనపరచి ఎన్నటెన్నటికీ కొనియాడి
మనమందరమూ ఆర్భటించుదాము - వేల నాలుకలు

2. మనము వెళ్ళునప్పుడు, వచ్చునప్పుడు
ప్రభువు మనతోనే ఉన్నారే -2
ప్రపంచమునకు న్యాయ తీర్పు మనకయితే కృప
నిత్యమూ మనము ఆనందిస్తున్నాము - వేల నాలుకలు

3. నీతిమంతుల నడవడికలన్నీ
ప్రభువు వలన స్థిరపరచబడును -2
అనునటువంటి వాగ్ధానములను అన్నీ
పెండ్లి కుమార్తెకు సంబంధించినవి - వేల నాలుకలు

4. ప్రభువు చిత్తమును మనము చేద్దాము
మన చిత్తము ఏదీ వద్దు -2
ఆయన చెప్పునటువంటి మాటకు మనము లోబడదాము.
దేవుని యొక్క చిత్తమును నెరవేర్చుదాము. - వేల నాలుకలు

5. నిర్మూలమవ్వకుండా మనలను నిలబెట్టునది
ప్రభువు యొక్క కృపయే. -2
ఆయన కృపలో మనము స్థిరముగా నిలబడతాము.

మనలను ఆయన చేయి విడువరు. -వేల నాలుకలు

విశ్వాసుల వద్ద, బంధువులు మరియు పొరుగువారి వద్ద, అందరి వద్ద తల్లి గారు ప్రేమగా ఉండేవారు.

**మా తండ్రి గారి సాక్ష్యావంతమైన జీవితము:**

మా తండ్రి గారు పరిచర్య చేయు దినములలో అధికముగా ప్రార్ధనలోను, ప్రభువు యొక్క సముఖములోను, వేచియుండుటలో స్థిరముగా ఉండేవారు. పరిశుద్ధ గ్రంధము, క్రీస్తు బ్రెన్‌హాము యొక్క పలుకబడిన వాక్యమును చదువుతూ ఉండేవారు. పరిశుద్ధ గ్రంధములో నుండి ప్రభువు ఆయనకు బయలుపరచినటువంటి సందేశములను వ్రాస్తూ ఉండేవారు. రాత్రి సమయములలో కూడా అధిక సమయములలోను పరిశుద్ధాత్మ ఇచ్చేటటువంటి సందేశములను వ్రాస్తూ ఉండేవారు.

ప్రభువు యొక్క పరిచర్యకు ఆయన తనను అప్పగించుకొనిన దినము మొదలుకొని పరిశుద్ధ గ్రంధమును తమ తోనే ఎక్కడికి వెళ్ళినా కాని వెంటనే తీసుకుని వెళ్ళేవారు. వారమునకు ఒక సారి ఉపవాసముతో ప్రార్ధించేవారు. తమ అనారోగ్యములోను, శరీర బలహీనతలోను కూడా ఉపవాసము ఉండేవారు. ఆదివారము సంఘకూడికకు శనివారము నుండే సిద్ధపడేవారు. ఆదివారము నాడు సంఘములో సందేశము ఇచ్చుటకు ముందుగానే ఒక వారముగా సందేశమును పరిశుద్ధాత్మ సహాయముతో సిద్ధపరచేవారు. సంఘ కూడికకు వెళ్ళుటకు ముందు ప్రభువు యొక్క సముఖములో వేచి యుండి, పరిశుద్ధాత్మ యొక్క అభిషేకమును పొందుకొని వెళ్ళేవారు.

ఆయన ఉపయోగించినటువంటి బట్టలు, షూ, వాచ్చీ, మంచము, టేబులు, కుర్చీ, ఏ.సి, టూ వీలరు అన్నీ కూడా విశ్వాసులు మరియు ఆయన పిల్లలు కొనిఇచ్చినవి.

“ఒక నిజమయిన విశ్వాసి మొదటి స్థానము దేవునికి, రెండవదిగా దేవుని యొక్క జనులకు, మూడవదిగా తన కుటుంబమునకు, నాల్గవదిగా తనను ఉంచుతాడు” అని క్రీస్తు బ్రెన్‌హాము తన సందేశములో చెప్పియున్నారు. ఆ

వాక్య ప్రకారము ఈయన తన జీవితములో జీవించియున్నారు. విశ్వాసులు, బంధువులు మరియు అన్యులు తన యొక్క ఇంటికి వస్తే వారి యెడల ప్రేమను, మర్యాదను చూపేవారు.

విశ్వాసులు ఆయనకు ఇచ్చినటువంటి దశమ భాగము, కానుకల నుండి మొదటిగా ప్రభువు కొరకు పదిలో ఒక భాగమును ప్రత్యేకముగా తీసి పెట్టేవారు. కష్టములలో ఉన్నటువంటి విశ్వాసులకు, పేదవారికి తన వలన వీలయినంత వరకు సహాయము చేసేవారు.

ఆయన చివరి వరకు అద్దె ఇంటిలో ఉండి పరిచర్య చేస్తూ వచ్చియున్నారు. ఆయన పేరులోను ఆయన కుటుంబస్తుల యొక్క పేరులోనూ ఒక్క అంగుళము స్థలము, ఇల్లు, కారు మొదలయినటువంటివి వేటినీ కొనలేదు. తన పేరుతో తమ కుటుంబస్థుల యొక్క పేరుతోను డబ్బును బాంకులో వేసి పెట్టినది లేదు. ప్రతి దినము ప్రభువు ఆయన యొక్క పరిచర్య యొక్క అవసరతలను, మరియు కుటుంబము యొక్క అవసరతలను సంధించి ప్రభువు నిన్న, నేడు ఎప్పటకీ మారనివారు అనుదానిని నిజము చేసియున్నారు.

1981 వ సం॥ము నుండి ఉరుముల రహస్య సందేశమును ఇబ్బందికరమయిన పరిస్థితులలో ఎంతో ప్రయాస పడుతూ రాత్రి పగలు చేతితో వ్రాసి అనేక ప్రతులుగా చేసి ప్రవక్త బ్రెన్‌హామును ఇండియా మరియు బయట దేశములలో విశ్వసించు విశ్వాసులకు పంపియున్నారు.

ఆయన వందల కొలది సందేశములను ప్రసంగించియున్నారు. ఆయన సందేశములు దాదాపుగా 500 ల వరకు టేపు ద్వారా రికార్డు చేయబడియున్నవి. వందకు పైగా సందేశములను పుస్తకములు గాను, చేతి ప్రతులు గాను విడుదల చేసియున్నారు. విశ్వాసులు ఆయన యొక్క సందేశములను టేపు రికార్డరులో రికార్డు చేసి, ఆయన ప్రసంగము చేయుచున్నప్పుడు కొన్ని భాషలలో భాషాంతరము చేసి ఆయనకు సహాయముగా ఉన్నారు.

ది వాయిస్ ఆఫ్ హెవెన్ పబ్లికేషన్స్ (The Voice of Heaven Publications)

ద్వారా అనేక ఉరుముల సందేశములను చేతి ప్రతులను పుస్తకములుగాను అచ్చు వేసి ఇండియా మరియు బయటి దేశములకు పంపుటకు మరియు www.christbranham.com అనేటటువంటి వెబ్ సైటులో ఆయన యొక్క సందేశమును ప్రచురించడానికి విశ్వాసులు ఆయనకు సహాయము చేసియున్నారు.

ఉరుముల రహస్యము యొక్క సందేశమును ఆసియా, ఆఫ్రికా, ఐరోపా, అమెరికా, అర్జెంటీనా మొదలయినటువంటి దేశములలో ఉన్నవారు అంగీకరించి ఈ యొక్క సందేశములు సత్యము అని విశ్వసిస్తున్నారు.

**సహో॥ యస్. థామస్ గారి పరిచర్య నందు జరిగినటువంటి అద్భుతములలో కొన్ని:**

- వేలూరు సి.యం.సి ఆస్పత్రిలో ఒక అమ్మాయి టి.బి. వ్యాధి అధికమయ్యి మరణించేటటువంటి పరిస్థితిలో ఉన్నారు. డాక్టర్లు "ఆ అమ్మాయి బ్రతుకుట కష్టము" అని చెప్పియున్నారు. ఆ అమ్మాయి యొక్క తల్లి దండ్రులు సహో॥ థామస్ గారిని ప్రార్ధించమని పిలిచారు. ఆయన ప్రార్ధించిన వెంటనే ఆ అమ్మాయి లేచి తినుటకు, నడుచుటకు ప్రారంభించియున్నది. తరువాత రెండు, మూడు దినములలో డిశ్చార్జ్ చేసి, ఇంటికి పంపివేశారు.
- చెన్నై లో సహో॥ ధరణిపతి దానియేలు గారి తల్లిగారు క్రింద పడి నడుము ఎముక విరిగిపోయినది. ఆ అమ్మకు అధికముగా వయసయిపోయినందు వలన డాక్టర్లు "ఎముకలు కలుసుకొనుట కష్టము" అని చెప్పియున్నారు. ఆ అమ్మకు సహో॥ థామస్ గారు ఆజ్ఞతో ప్రార్ధించిన వెంటనే విరిగిపోయినటువంటి ఎముక కలుసుకొనియున్నది. ప్రభువుకు స్తోత్రం.
- ఒరిస్సా, రూర్కెలా సంఘములో ఉన్నటువంటి సహో॥ బినితా గురుడియా గారి కడుపులో కణితి ఉన్నది. వేలూరు సి.యం.సి ఆస్పత్రిలో డాక్టర్లు ఆపరేషన్ చేయాలి అని చెప్పి వారికి ఆపరేషన్ చేయవలెనని ఏర్పాటు చేశారు. ఆ సహోదరి కొరకు సహో॥ థామస్ గారు ఆజ్ఞాపించి ప్రార్ధించిన తరువాత కణితి అదృశ్యమయి పోయినది. చివరిగా డాక్టర్లు కూడా టెస్టు

చేసినప్పుడు, కణితి లేదని ఆపరేషన్ చేసే అవసరము లేదని చెప్పియున్నారు. ప్రభువుకు స్తోత్రము!

- చెన్నైలో ఉన్నటువంటి సహో॥క్రిస్టినా దాస్ గారు కాన్సర్ వ్యాధి వలన కష్టపడియున్నారు. ఆ సహోదరికి సహో॥ థామస్ గారు ఆజ్ఞాపించి ప్రార్థించిన వెంటనే కాన్సర్ వ్యాధి లేకుండా పోయినది. ప్రభువుకు స్తోత్రం!
- చెన్నై లో సహో॥ సునమైట్ భర్త సహో॥ శ్యామ్ కారు ప్రమాదములో కోమా స్థితిలో ఉన్నారు. డాక్టర్లు "ఏమీ చేయలేము" అని చెప్పియున్నారు. ఆ సహోదరి తన భర్త కొరకు సహో॥ థామస్ గారి వద్ద ఫోన్ ద్వారా సంప్రదించి ప్రార్థన చేయమని అడిగియున్నారు. ఆయన ఆజ్ఞతో ప్రార్థించిన వెంటనే ఆ సహోదరుని జ్ఞాపకము తిరిగి వచ్చినది. స్వస్థత పొందియున్నారు. ప్రభువుకు స్తోత్రము!
- ముంబయ్ లో ఉన్నటువంటి సహో॥ రవి రైలులో నుండి క్రింద పడినందు వలన తల యొక్క వెనుక ప్రక్క బలముగా దెబ్బ తగిలినది. దాని వలన కోమా స్థితిలో ఉన్నారు. సహో॥ థామస్ గారు ఆజ్ఞాపించి ప్రార్థించిన వెంటనే స్వస్థత లభించినది. ప్రభువుకు స్తోత్రము!
- ఒరిస్సా బార్బిలు అనేటటువంటి స్థలములో ఉన్నటువంటి సహో॥ రాహేలుకు విష పాము కరిచింది. నోటిలో నురగ వచ్చినది. వారి కుటుంబము సహో॥ థామస్ గారికి ఫోన్ చేసి ప్రార్థించమని చెప్పియున్నారు. ఆయన ఆజ్ఞతో ప్రార్థించిన వెంటనే ఆ సహోదరికి ఒంటిలో ఉన్నటువంటి విషము దిగిపోయినది. ప్రభువుకు స్తోత్రము!
- సహో॥ థామస్ గారు ప్రార్థించిన ప్రార్థన ద్వారా పిల్లలు లేనటువంటి అనేక దంపతులు పిల్లలను పొందుకున్నారు.
- ఒరిస్సాలో ఉన్నటువంటి సహో॥ రత్నం సహో॥థామస్ గారిని ఫోన్ ద్వారా సంప్రదించి, సహో॥సురేష్ బాబు గారి యొక్క భార్య రక్త స్రావము కారణముగా ఎంతో కష్టపడుతున్నారు. ఆమె కొరకు ప్రార్థించమని చెప్పియున్నారు. క్రీస్తు

బ్రెన్‌హామ నామములో ఆ యొక్క సహోదరికి వెంటనే విడుదల వచ్చునట్లు ఆజ్ఞాపించియున్నారు. తరువాత దినము సహో॥రత్నము సహో॥థామస్ గారిని ఫోన్ ద్వారా సంప్రదించి మీరు ఆజ్ఞాపించినటువంటి ప్రార్ధన చేత ఆ సహోదరికి పరిపూర్ణమయినటువంటి స్వస్థత లభించినది అని చెప్పియున్నారు. ప్రభువుకు స్తోత్రం.

- చెన్నైలో ఉన్నటువంటి సహో॥ తిమోతి యొక్క కుమారునికి కొన్ని దినములుగా జ్వరము ఉన్నది. డాక్టరు ఆయనకు టెస్టులు చేసి గుండె పెద్దదిగా పెరిగినది, గుండెలో ఒక రంధ్రము ఉన్నది. కాబట్టి, జ్వరము తగ్గకుండా వచ్చుచున్నది. కాబట్టి అతన్ని ఎగ్మోరు పిల్లల ఆస్పత్రికి తీసుకొని వెళ్ళమని చెప్పియున్నారు.
- ఆ దినము రాత్రి సహో॥ తిమోతి ఫోను ద్వారా సహో॥థామస్ గారితో మాట్లాడియున్నారు. సహో॥థామస్ గారు క్రీస్తు బ్రెన్‌హామ యొక్క నామములో ఆజ్ఞాపించి, అంతా సరి అవుతుంది అని చెప్పియున్నారు. తరువాత డాక్టర్లు ఆయనకు టెస్టులు చేసినప్పుడు అంతా సరి అయిపోయింది అని చెప్పియున్నారు. ప్రభువుకు స్తోత్రం!
- చెన్నైలో సహో॥ దాసు గారి స్నేహితుడు కాజా ఆయన యొక్క మామ రాధా కృష్ణన్ ఆయన కాన్సరు వ్యాధి వలన తినుటకు వీలు లేనటువంటి పరిస్థితులలో ఒంటిలో నుండి చాలా దినములుగా చెమట రాకపోవడము వలన కష్టపడుతున్నారు. సహో॥థామస్ గారు చెన్నైకు వెళ్ళినప్పుడు ఆయన కొరకు ఆజ్ఞ పూర్వకముగా ప్రార్ధించియున్నారు. వెంటనే ఆయనకు ఆకలి కలిగి హోటలుకు వెళ్ళి భోజనము చేసియున్నారు. చాలా దినములుగా చెమట పట్టకుండా ఉన్న ఆ పరిస్థితి కూడా సరి అయిపోయినది. చెమట పట్టడము ఆరంభించియున్నది. స్వస్థతను పొందుకొనియున్నారు. ఈ విధముగా ఆయన యొక్క పరిచర్యలో ప్రభువు అనేక అద్భుతములను చేసియున్నారు.

**క్రీస్తు బ్రెన్‌హామ యొక్క సందేశములో నుండి ఒక భాగము:**

ఈ నాటి బోధకులను తీసుకొనండి. అతను పరిశుద్ధాత్మ యొక్క అభిషేకమును

పొందుకొని ఆ వాక్యమును అతను ప్రసంగించినట్లయితే అతని యొక్క ప్రతిష్ఠ తగ్గిపోతుంది అని అతను తెలుసుకొనియుండుట వలన అది అతనిని కాల్చేటటువంటి పరిస్థితిలో పెడుతుంది. లేదా అతను బయట వీధులలో ఉండవలసిన విధముగా ఉంటుంది. కాని, అతను హృదయములో ఏదో కార్యము గూర్చి దహించబడుతున్నదానిని ఆయన తెలుసుకొనును. ఆయన ప్రభువు యొక్క రాకడను చూచుచున్నాడు. అతనికి చిన్న సంఘము ఉన్నదా! లేదా పెద్ద సంఘము ఉన్నదా! అని బాధ పడదు. అతనికి ఆహారము ఉన్నదా లేదా అనుదానిని గూర్చి బాధపడడు అతనికి వస్త్రములు ఉన్నవా లేవా అనుదానిని గూర్చి బాధ పడడు. అతను ఒకే ఒక కార్యమును గూర్చి మాత్రమే అవసరత కలిగి ఉంటాడు. అది అతని లోపల నుండి కేకలు పెడుతున్నటువంటి ఆ యొక్క జీవమును గూర్చినదే. దేవుని యొక్క మిగిలిన కార్యములను తెలుసుకొనునట్లు అతను ప్రయాస పడతాడు. ఆ యొక్క మనిషి ఆ విధముగానే చేసినప్పుడు, తనలో ఉన్నటువంటి అదే ఆత్మను బట్టి నడిచేవానిగా ఉంటాడు. నేను చెప్పినది మీరు గ్రహించారా? అతను ఆ విధముగానే దానిని చేసి చూపించేవానిగా ఉంటాడు.

– ఆత్మను వివేచించుట (15,16 పేజీలు)